విశాఖ విద్యార్థులు


రచయితలకు సవాల్

విప్లవంలో ప్రాణాలు పోగొట్టుకున్న ... 'క్రిస్టఫర్ కాడ్‌వెల్'లాగా, ... కోటి ... శ్రీకాకుళ ... పోరాటంలో వీరమరణం చెందిన ... ని మా కోసం ... మీరెందుకు చెప్పలేరు?

,గారు. శ్రీ శ్రీ అని ... అదృష్టవశాత్తూ దేశంలో ఉప్ప... విప్లవపంథాలో జనం వెల్లువలా ... "గోతర్ని పగలగొడుతున్నారు ... వాస్తవంచేసే ఈ ప్రయత్నం ... ఉండబోయింది?

సృజన

ఆధునిక సాహిత్యవేదిక మాసపత్రిక



108

అక్టోబరు 1980

నిర్వహణ

'సాహితీమిత్రులు'

సంవత్సర చందా రు 20

ఈ సంచిక రు. 2

విరసం దశాబ్ది మహాసభలు

అక్టోబరు - 17, 18, 19

విరసం దశాబ్ది ఉత్సవాలు అక్టోబర్ 17, 18, 19 తేదీలలో సికిందరాబాదు లాల్‌బజారు ప్రాంతం లోని 'కుటుంబరావు నగర్' లో జరుగుతాయి. ప్రతి రోజూ సాయంకాలం ప్రస్తుత సమస్యలపై బహిరంగ సభ, సాంస్కృతిక కార్యక్రమం వుంటాయి. చివరి రోజున ఊరేగింపు సికిందరాబాదు లాల్‌బజార్ నుంచి హుసేన్‌సాగర్ రోడ్ మీదుగా హైదరాబాదుకు వచ్చి అక్కడ బహిరంగ సభా స్థలం వద్దకు చేరుతుంది.

సభ్యులకూ, ప్రతినిధులకూ కుటుంబరావు నగర్ లోనే సౌకర్యాలుంటాయి. ప్రతినిధి రుసుం రు. 15.

సికిందరాబాదు స్టేషన్ నుంచి బొల్లారం వైపుకు వెళ్ళే ఏ బస్సులో నైనా లాల్‌బజారుకు చేరవచ్చు.

—ఆహ్వాన సంఘం
విరసం దశాబ్ది ఉత్సవాలు
హైదరాబాదు.

SRJANA is commended for use in Public Libraries in the State by the Director of Public Libraries, Andhra Pradesh, Hyd. Vide Ref. No. 182/A4/67, dated 22-9.1967.

Edited Printed & Published by P. Hemalatha for 'Sahithee Mithrulu.' Printed at Esvee Printers, Eluru Road, Vijayawada for Venkataramana Mudranalayam, warangal.

working Editor : Varavararao

సృజన

ఆధునిక సాహిత్య వేదిక

108 మాసపత్రిక అక్టోబర్ 1980

సంవత్సర చందా రు. 20

ఈ సంచిక రు. 2-00

దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న
విప్లవ రచయితల సంఘానికి
విప్లవాభినందనలు

నక్సల్బరీ ఒక నిప్పురవ్వే కావచ్చుగాని ఆ వేడీ వెలుగూ భారతదేశం ఈ మూల కాకపోతే ఆ మూల, నక్సల్బరిలో కాకపోతే నార్త్ ఆర్కాట్‌లో మన అనుభవంలోకి రాకుండా ఇంక ఏ శత్రువూ అడ్డలేడు.

నక్సల్బరీ ఒక వసంత మేఘమే కావచ్చు. గర్జించి కురిసి ఆకాశం ఆదమరిచినట్లు అనిపించవచ్చు. కాని ఆకులందున అణగి మణగి శ్రీకాకుళ కోకిల ఖమ్మంలో, కొచ్చిన్‌లో, కలకత్తాలో ప్రజల జీవన ప్రధాన ప్రవాహంలో పోరాటం ఒక కూజితంలా మృతువీరుల త్యాగాలు వసంతంలా కలిసిపోయాయని 'గర్జిస్తూనే' వుంటుంది

దిక్కులు వెతుకుతున్న తెలుగు యువ సాహిత్య ఉద్వేగానికి తూర్పు వేగాన్ని, ఉద్రేకానికి మార్పు రాగాన్నీ నేర్పింది నక్సల్బరీ. తూర్పు తీరం వెంబడి నక్సల్బరీ శ్రీకాకుళంలోకి శ్రీశ్రీ షష్టిపూర్తి సభల్లోకి విశాఖ విద్యార్థుల సవాల్‌గా ప్రవేశించింది. గోదావరి తీరం వెంబడి ప్రజాపోరాటాలు, కృష్ణాతీరంవెంబడి పౌరహక్కుల సభలు షష్టిపూర్తి ఉత్సవంకాదు. ఉద్యమ పుష్టిని కూర్చుకోవడానికి పడిన పురిటినొప్పులు.

ఢిల్లీలో ఇందిరాగాంధి ఆధ్వర్యంలో మార్క్స్ జయంతి; కలకత్తాలో గవర్నర్ గారు లెనిన్ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తారు. గడ్డాలు, మీసాలు, పెట్టి, అంగారఖావేసి, పాంకోళ్ళు తొడిగి దేశమంతా "మహర్షి లెనిన్"కు ఇందిరా-ఇస్కస్ ల సామరస్యంతో శతజయంతి

'ఎన్‌కౌంటర్ల'లో చిందిన మార్క్సిస్టు-లెనినిస్టు యువయోధుల రక్తంతో మహేంద్రనది, గోదావరి తూర్పు తీరంలో సముద్రమై అలలు రేపాయి. ఆ అలల చిరుగాలి సితారాయే ప్రజలని చైతన్యసాయుధుల్ని చేసిన విప్లవ రచయితల సంఘం.

నక్సల్బరీ ఒక మలుపుతిరిగి ఆదిలాబాదు, కరీంనగర్‌లలో నేల మీద కాలు దృఢంగా నిలిపి సాము చేయడం నేరుస్తున్న తరుణంలో విరసం దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నది. నక్సల్బరి గర్వించదగిన చరిత్ర సాంస్కృతిక వారసత్వం విరసంకుంది. నక్సల్బరీ నడకల్లో దొర్లిన తప్పటడుగుల చప్పుళ్ళు విరసంలో వినకుండా ఎలావుంటాం ?

విప్లవోద్యమ ఆటుపోటులను ఆవేశ సంయమనాలను విరసం ప్రతిఫలించింది. త్యాగాలను గానంచేసింది. పోరాటాలను ప్రోత్సహించింది. రాజకీయాలను ప్రచారం

చేసింది. ప్రజలపాటను బతికించి ప్రజాకవులకు గాయకులకు అందించింది. భూస్వాముల పాదాలకింది మట్టినుంచి పెకలించిన పోరాటంలో ప్రజల భాషలోని ప్రకాశాన్ని కడిగి అద్దం పట్టింది.

విరసం రచించడంలో సాధించిన నేర్పు వి[illegible]పింపడంలో, వినిపించడంలో సాధించిన విజయం చూపించడంలో ఇంకా సాధించ లేదు. నూటికి డెబ్బైమంది నిరక్షరాస్యులుగా వున్న తెలుగు దేశంలో విరసం గళంతో వెళ్ళగలిగినంత దూరం కలంతో వెళ్ళజాలదు. అంతేకాదు పోరాటాన్ని కళ్ళకు కట్టించడంలో వున్న ప్రభావం చెవులకి ఎక్కించడంలో వుండదు. దేని ప్రయోజనమైనా మనసుమీద ముద్రవేసి దానిమీద పొరలుగిప్పిన బానిస భయాలను భ్రమలను తొలగించి చైతన్యం కలిగించడమే అయినా ఆ చైతన్యం, నాటకం, నాటిక వంటి దృశ్య కళారూపాల ద్వారా సాధ్యమైనంతగా శ్రవ్య కళా రూపాల ద్వారా కాదు. ఆ ప్రయత్నంలో విరసం ఇంకా ఆరంభంలోనే వుంది.

ఈశాన్యం జాతుల సమస్యను మనముందుకు తెచ్చింది. భాషా జాతుల చరిత, వికాసం అధ్యయనం చేసి మార్క్సిస్టు అవగాహనతో విశ్లేషించి విప్లవోద్యమం ముందు వుంచవలసిన బాధ్యతను విరసం పంచుకోవాల్సి వున్నది.

భూస్వామ్య సాంస్కృతిక దోపిడీ గురించి చిత్రించినంతగా సామ్రాజ్యవాద సంస్కృతి గురించిగానీ, మరీ మొనగాడుగా ముందుకు వస్తున్న సోషల్ సామ్రాజ్యవాద సాంస్కృతిక దురాక్రమణ గురించిగానీ విరసం తన కళా రూపాల ద్వారా వివరించాల్సి వున్నది.

విరసం ప్రణాళికలో తన కార్యరంగాన్ని నిర్వచించుకున్నది. ఈ కార్యరంగంలో ఇపుడు తన తక్షణ కర్తవ్యాలను, దీర్ఘ కాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవడమే కాదు నిర్వహించడానికి కూడ ఈ దశాబ్ది ఉత్సవాలు ఉత్సాహాన్నీ, ఉత్తేజాన్నీ ఇస్తాయని ఆశిద్దాం.

'సృజన' సృజనకు విప్లవోద్యమాన్ని లింక్ చేసింది విరసం. సృజన వికాసానికి, వ్యక్తిత్వానికి విప్లవోద్యమమూ, విప్లవ రచయితల సంఘమూ ఊపిరి పోసాయి.

విరసంతో తన పదేళ్ళ అనుబంధాన్ని సృజన సగర్వంగానూ, సవినయంగానూ తలచుకుంటూ పులకరిస్తున్నది.

విప్లవరచయితల సంఘం వర్ధిల్లాలి !

విప్లవం వర్ధిల్లాలి ! !

1 అక్టోబర్, 1980

—సంపాదకుడు

ప ది వ సం తా లు

శివసాగర్

ఆకాశం అరటావు మీద
భూదేవంత భావాన్ని
వచనకవితలో బంధించి
బట్వాడా చేయమనిరాశావు
ఏం రాయను ?

పొద్దస్తమానం
పనిపాటల్లోపడి
కన్నెత్తయినా చూడటంలేదని
అలిగి
కవిత కన్నవారింటికి
వెళ్ళిపోయింది
ఎలా రాయను ?

జబ్బుపడ్డ ఏడుగురు
అక్కచెల్లెళ్ళనూ
చూద్దామని
ఈశాన్యపురం వెళ్ళి
నిన్ననే తిరిగివచ్చాను.

వాళ్ళు జబ్బుపడ్డ
అక్కచెల్లెళ్ళు కాదు
జబ్బచరుస్తున్న
అక్క చెల్లెళ్ళు!

ప్రయాణ బడలిక
సుస్తీగా వుంది
కవిత్వంతో
కుస్తీ పట్టలేను.

పెరిగి పెద్దవాడై
విల్లు సారిస్తున్న
ఉద్యమం నెలబాలునితో
ఇక్కడ సగర్వంగా
కరచాలనం చేస్తున్నాను.

అతడు చిక్కోలు కొండల్నుండి
సుదీర్ఘ ప్రయాణంచేసి
గోదారి గట్టుమీద
గుడారం వేశాడు.

అతడు సూర్యుడ్ని
ఆవాహన చేస్తున్నాడు
ఆకాశం మీద నక్షత్రాలను
వేళ్లమీద లెక్కిస్తున్నాడు.
సముద్రపు లోతుపాతుల్ని
కనురెప్పలతో కొలుస్తున్నాడు

గోల్‌కొండ కొండల్నుండి
కొచ్చిన్ దూరతీరాలవరకు
వీస్తున్న విప్లవ సౌరభాల్ని
అతడు ఆఘ్రాణిస్తున్నాడు
నిన్నూ నన్నూ రమ్మని
ఆహ్వానిస్తున్నాడు

ఇంకేం రాయను
తీరికలేదు; మనసుపోదు.

అంపశయ్యపై మేనువాల్చి
తన కపాలంలోని రక్తంలో
కంకాళాన్ని ముంచి
జన హృదయంపై
చెరపడ్డరాజు రాస్తున్న
చరమగీత సౌందర్యాన్ని
నా మునివేళ్లతో తాకాలని
వృథా ప్రయత్నం చేస్తున్నాను

ఈ దేశాన్ని
కష్టజీవులకు అంకితం చేస్తూ
ఆనందం తొణికిసలాడే నేత్రాలతో
అతడు రాసిన విలువైన వీలునామాను
శత్రుబారి పడకుండా
భద్రపరుస్తున్నాను

ఐదు అరణ్యాలను దాటి
ఐదు శత్రుశిబిరాలను దాటి
రేచుకుక్కల్లాంటి అవరోధాలనుదాటి
తాచుపాముల్లాంటి అగడ్తలనుదాటి
విషపూరిత విద్రోహ పద్మవ్యూహాన్నిదాటి
పది వసంతాల కోసం పది శిశిరాలను దాటి
సడలని దీక్షతో విజయోత్సాహంతో
పర్వతారోహణం చేస్తున్న
చిరుగాలి సితారా సంగీత ప్రభంజనానికి
పిడికిలెత్తి సగర్వంగా
రెడ్‌శాల్యూట్ చేస్తున్నాను

అది నా ఆరిన పెదాలపై
రాలిన జ్ఞాపకాలను గుర్తుచేస్తూ
చిరుకోపంతో పెట్టుకొన్న ముద్దును
చిరకాలం గుర్తుంచుకుంటాను.

నక్సల్బరీ

ఎ. ఆర్.

తిరిగితిరిగొస్తోంది - నక్సల్బరీ
తనకు మరణమే లేదంది - నక్సల్బరీ
    కలకత్త వీధులను
    కల్లోల పరచింది
    ద్రాబాలొసంతాలు
    హృదయాలనిండింది
తిరిగింది తిరిగింది-నక్సల్బరి
తాను చావనని చాటింది నక్సల్బరీ
    శ్రీకాకుళంలోన
    ఉగ్రస్వరూపియై
    జనహృదయ సంద్రమై
    ఉప్పొంగిపోయింది.
అంతటా తిరిగింది-నక్సల్బరీ
తాను అమృతం తాగింది-నక్సల్బరీ
    వీర్భూమి ప్రాంతాన
    జనసేన నడిపించి
    కూలిరాజ్యపు కొత్త
    రుచులు చవిచూపించి
శిరమెత్తి నిలచింది - నక్సల్బరీ
తాను గళమెత్తి పాడింది-నక్సల్బరీ
    గోదావరీలోయ
    గిరిజనుని మేల్కొల్పి
    సిరిసిల్ల జగితాల
    కూలి రైతుల కొలువ
పరవళ్ళుతొక్కింది - నక్సల్బరీ తాను
ఉరకల్లు వేసింది-నక్సల్బరీ
    యేలగిరీ కొండలను
    స్థావరం చేసికొని
    తమిళ ప్రజలకునేడు
    దర్శనం ఇస్తోంది
చావనని చాటింది - నక్సల్బరీ
తాను జయమందుతానంది - నక్సల్బరీ

మనిద్దరి కలలు, అలలు ఎప్పుడైక్యం చేదాం ?

మానుకోట మంగన్న

అలలు అలలు అలలు
నాలో, నీలో కలలు, అలలు.
మనిద్దరి అలల కలలు ఎప్పుడైక్యం చేదాం ?
అలలలో, అలలుకనే కలలలో -
అలలపై అనురాగం చూపే
చిరుగాలి సితార సంగీతంలో -

× × ×

నువ్వు, నేను వొంటరిగా లేమీనాడు

కానీ......,
నీకు, నాకు మధ్యన ఓ మంచుగడ్డ ఉంది.
ఆ మంచును అలలకొరకు
మన కలలు కరిగించగలవు
అప్పుడు
కలల అలలు నిజమై తీరును

×

[ప్రియమిత్రుడు శివసాగర్ గారి "చిరుగాలి సితార సంగీతం" చదివిన తర్వాత...]

ఎండా వానలలోన

చెరబండ రాజు

ఎండావానలలోన
కొండాకోనలలోన
కూడూగుడ్డాకొరకు
పడరానీ పాట్లూపడు
కూలీబిడ్డలారా
కూడీవుండాలిరా
కోటాగోడలు అన్ని
కూలాదొయ్యాలిరా ॥ఎం॥
పెకిలించక పెల్లేదీ
నీచేతికి అందదురా
విసరకుండ ఏరాయీ
చూరానాపడదురా ॥ఎం॥
నేలాతల్లినిదొరలు
చెరబట్టీ ఉన్నారు
పాడీపంటలుమెక్కి
కొవ్వెక్కీఉన్నారు
చేతనైనపోరాటం
చేస్తూచావాలిగాని
అణగి మణగి వుండొద్దూ
ఆకలితోచావొద్దూ
అటోయిటోతేలుదాక
పోరుబాటయిడువొద్దు ॥చేత॥ఎం॥
మన అమ్మల మన అయ్యల
కలుపుకునే పోదాము
ఊరువాడ ఒకటిజేసి
ఏరోలే ఉరుకుదాము
ఎదురొచ్చిన దుష్టులపై
పదునుకత్తులెత్తుదాము ॥ఎం॥

బెంగాలీ కవిత

సూర్యుణ్ణి పైకెత్తుతాను

ఎంతకాలమీ చీకటిరాత్రి ?
ఇంట్లోబియ్యం లేవు,
కళ్ళనిండానీళ్ళు.
మాతల్లి గౌరవాన్ని కాపాడలేక
నా గుండెలు మండుతున్నవి.
సహనం చచ్చిపోతున్నది.
చిత్రహింసలు గూడా
భయపెట్టడంలేదు.
ప్రజాసైన్యం పదఘట్టనలకింద
పర్వతాలొణుకుతున్నాయి.
భూస్వాముల ఇళ్ళల్లో
భయం రగులుకుంటున్నది.
ఒక్కసారి
నా మనస్సు అటు పరుగెత్తుతుంది.
ఒద్దు -
నన్ను గొలుసులతో బంధించవద్దు.
అమ్మా!
నన్ను సూర్యుణ్ని పైకెత్తడానికి వెళ్ళనీ !

(పశ్చిమ బెంగాల్ మిడ్నపూర్ జైల్లో సి. పి. ఐ. (ఎం. ఎల్.) ఖైదీ రాసినగీతం)

మలయాళీ కవిత

కబానీ[1]

సివిక్ చంద్రన్

కొండమీద ఆఫీసులో గుమస్తా పని చేస్తున్న నా స్నేహితుడు రఘురామన్ చెప్పాడు. అతని వంటవాడు యజమాని పడుకొన్న తరువాత రాత్రిళ్ళు చరిత్రా తత్వశాస్త్రమూ చదువుతున్నాడని; వంటవాళ్ళూ రైతులూ కట్టెలుకొట్టేవాళ్ళూ తిరగబడి తమ చేతుల్లోని పనిముట్లనే ఆయుధాలుగా వాడిన ఉత్తేజకరమైన కథల్ని వెతకడానికి.

తన వంటవాడు వెళ్ళిపోయి తాను ఆకలితో మాడాల్సి వస్తుందని నా స్నేహితుడు గట్టిగా నమ్ముతున్నాడు.

తన వంటవాడు పాండురంగన్ చెప్పిన ఉదంతం ఆధారంగా కబానీ నది మళ్ళీ ఎర్రనవుతుందని రఘురామన్ నిశ్చయంగా చెప్పాడు.

× × ×

ఇప్పుడు కాలేజిలో చదువుతున్న నా స్కూల్‌మేట్ విజయలక్ష్మి నదీ తీరం గ్రామం నుంచి వస్తుంది.

సైన్యంలో పెన్షన్ తీసుకుని పొలం కొనుక్కున్న ఒక బానిస కూతురు[2] పొలాల్లో పనిచేస్తూ మృతవీరుల గీతాలు పాడుతున్నదని ఆమె చెప్పింది. ఆ పాటలు విని భూస్వామికీ వడ్డీవ్యాపారికీ గుండెలు జారిపోయినవి. బానిసలు ఆ పాటల్లో స్వాతంత్ర్య ఉత్సవాలు చేసుకుంటున్నారు. పట్నంలోవున్న సిప్పులు చిమ్మే ఫ్యాక్టరీల రిపోర్టులు ఆ నల్లపిల్లను వివశం చేస్తున్నట్టున్నాయి.

ఆ బానిసపిల్ల "తిమా" చెప్పిందాన్నిబట్టి నా స్కూల్‌మేట్ విజయలక్ష్మి కబానీ నది మళ్ళీ ఎర్రనవుతుందని నిశ్చయంగా చెప్పింది.

× × ×

బ్రహ్మగిరి, నర్ణిరంగి[3] పర్వతప్రాంతాలు తిరిగి వచ్చిన పత్రికా రచయిత రాధాకృష్ణన్ తన గిరిజనగైడ్ యోధుడైన పెరుమాన్[4] జ్ఞాపకాలను నులివెచ్చగా గుర్తు చేసుకుంటాడని చెప్పాడు.

వైనాడు వేసవి అడవులు తమను అగ్గిరవ్వ రగిలించడానికెదురు చూస్తున్నాయి.

కుంభరక్కని 5 శిఖరం ఇంకా రక్తాశ్రువులను ప్రవహిస్తున్నది.

కనుచిప్పల్లోంచి కత్తితో ఊడబెరికిన రెండు కనుగుడ్లు ప్రెస్క్లబ్‌లోని కారిడార్‌లను ఇంకా వెన్నాడుతున్నాయి.

తన గిరిజనగైడ్ మరాచతన్ చెప్పిందాన్ని బట్టి కబానీ నది మళ్ళీ ఎర్రనవుతుందని పత్రికా రచయిత రాధాకృష్ణన్ నిశ్చయంగా చెప్పాడు.

× × ×

మా గౌరవనీయ ఎం. ఎల్. ఎ. మాధవ ఉన్నితన్‌గారు ఇటీవల ఆకలిచావుల వైపు మా దృష్టిని మళ్ళిస్తూ ఇలా అన్నారు "పోతు మూల గ్రామానికి చెందిన పెంబి ఆకలిచావుల్లో మరణించింది. తన శిశువు చిన్న కళ్ళల్లోని అగ్నిని మరిచిపోలేనని ఇంకా ఆ పాప కళ్ళల్లోంచి మాట్లాడుతున్నది."

అసెంబ్లీలో వున్న అయన విశిష్టమైన స్నేహితులకు ఆకలి తిరుగుబాటుకు సూటియైన రాజమార్గమని ఆయన గుర్తు చేస్తున్నాడు. రానున్న తుపానును తప్పించడానికి ఏదైనా హంబగ్ చేయాలని నొక్కి చెపుతున్నాడు.

పెంబి శిశువు కళ్ళు ఇచ్చిన సాక్ష్యాన్ని బట్టి కబానీ నది మళ్ళీ ఎర్రనవుతుందని ఎం ఎల్. ఎ మాధవ ఉన్నితన్‌గారు నిశ్చయంగా చెప్పారు.

× × ×

రెండూ రెండు నాలుగన్నట్టుగా వాళ్ళనుకుంటున్నది తప్పు కాదనిపిస్తున్నది.

కబానీ శాశ్వతంగా మౌనంలో వేదన పొందదు.

సామాజిక శాస్త్రం గురించి నాకున్న పరిమిత జ్ఞానం నాకీ మాట చెప్పడానికి చాలు.

నా స్నేహితుడు, నా స్కూల్‌మేట్, పత్రికా రచయితా, ఎం. ఎల్. ఏ. చెప్పింది నమ్మకపోవడానికి నాకేం కారణం కనిపించడం లేదు.

వాళ్ళ సాక్షులు వాళ్ళనుకున్నది చేసే హక్కు ఉన్నవాళ్ళేననుకుంటాను.
తన యజమానిని వదిలి వెళ్ళడానికి పాండురంగన్‌కూ,
భూస్వామి శిరస్సు ఛేడించడానికి తిమాకూ.
తన 'పెరుమాన్' ఆదర్శాన్ని అనుసరించడానికి మరాచతన్‌కూ,
తన గొంతు విచ్చి బిగ్గరగా నినదించడానికి పెంబీకీ
హక్కు ఉన్నదనే అనుకుంటాను.

సాహిత్యంలో విరసం తెచ్చిన మార్పు

చేకూరి రామారావు

విరసం ఏర్పడిన పరిస్థితులు :

తెలుగుసాహిత్యంలో విప్లవ రచయితల సంఘం (విరసం) తెచ్చిన మార్పును గురించి పరిశీలించేముందు, అసలు విరసం ఎప్పుడు ఎట్లా ఆవిర్భవించిందో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ నాటి రాజకీయ, సాహిత్య పరిస్థితుల్ని గురించి సరైన అవగాహన ఉంటే తప్ప, విరసం పుట్టుకని సరిగ్గా అర్థంచేసుకోలేం.

స్వాతంత్ర్యం వచ్చిందనుకున్న తర్వాత రెండు దశాబ్దాలు దాటినా సామాజిక వ్యవస్థలోనూ, సామాన్యుల జీవితంలోనూ ఏ మార్పులూ లేకపోగా, పాలకవర్గాలే "దోచుకునే" వాళ్లుగా, ప్రజాపీడకులుగా తయారైనప్పుడు, వర్గరహిత సమసమాజం

---

1. కేరళలోని వైనాడ్ అడవుల్లో ఒక నది.
2. వైనాడు గిరిజనుల్లో ఇంకా బానిసలున్నారు.
3. వైనాడులోని పర్వతాలు. నర్రిరంగి అంటే పులులతో వెంటాడబడునది అని అర్థం.
4. కామ్రేడ్ వర్గీస్‌ను గిరిజనులు ప్రేమతో 'పెరుమాన్' (మహాపురుషుడు) అని పిలుచుకుంటారు.
5. కామ్రేడ్ వర్గీస్‌ను అతని కళ్ళు ఊడబెరికిన తర్వాత కాల్చివేసిన పర్వత శిఖర ప్రాంతం.

ఇంగ్లీషులోకి : సచ్చిదానందన్

1979 మేడే న కేరళలోని త్రిచూర్‌లో ఏర్పడిన 'ప్రజా సాంస్కృతికవేది'లో సివిక్ చంద్రన్, సదాశివన్ ప్రముఖులు. '79 మే 1,2,3, తేదీల్లో జరిగిన 'ప్రజా సాంస్కృతిక వేది' మొదటి మహాసభలకు విరసం తరపున సౌహార్ద ప్రతినిధులుగా కె. వి. రమణారెడ్డి, వరవరరావు వెళ్ళారు. విరసం తిరుపతి మహాసభలకు 'ప్రజా సాంస్కృతిక వేది' తరపున సివిక్ చంద్రన్, రామచంద్రన్ వచ్చారు 'ప్రజా సాంస్కృతిక వేది' రెండో మహాసభలు ఆగస్ట్‌లో త్రిచూర్ దగ్గర ఒక గ్రామంలో జరిగాయి. ఈ సభల్లో 'ఇంటర్నేషనల్' పాడినందుకు, వీధి కళారూపాలు ప్రదర్శించినందుకు కేరళ వామపక్ష ప్రభుత్వం సివిక్ చంద్రన్, సచ్చిదానందన్‌లతో పాటు, మలయాళీ సాహిత్య మాసపత్రిక 'ప్రేరణ' సంచాలకుల్లో ఒకడైన సదాశివన్‌ను, చాలామంది రచయితలనూ, కళాకారులనూ నిర్బంధించింది.

కోసం రాజకీయవ్యవస్థమీద ప్రజలు, యువకులు తిరగబడుతున్న కాలమది. దానితో ఆకర్షితులైన యువకులెందరో శ్రీకాకుళ పోరాటంలో భాగస్వాములయ్యారు. దాన్ని సపోర్టుచేస్తూ 1969-70 ప్రాంతాల్లో "మార్చ్" "తిరుగుబడు" కవితాసంపుటాలు వచ్చినై. అంతకు పూర్వం ప్రజా పోరాటాల్లో ప్రధా పాత్ర వహించిన వాళ్ళు ప్రతి పక్ష పార్టీలగా మారి, రాజకీయవ్యవస్థను పార్లమెంటరీ పద్ధతిలో మార్చవచ్చునని మరోపక్క ప్రజాపోరాటాల మీద నీళ్ళుచల్లుతున్నారు.

అట్లాంటి రాజకీయ పరిస్థితుల్లో, తెలుగు సాహిత్యం ఎక్కువగా ప్రజల్ని తప్పు దారి పట్టించె పత్రికా సాహిత్యంగా మారింది. అభ్యుదయ కవిత్వం సినిమాలకు వలస పోయిన తరువాత వచ్చిన తెలుగు కవిత్వంలో వచన కవిత్వం, మిస్టిసిజం ఎక్కువగా కనపడుతుంది. సాంఘిక ప్రయోజనం (Social Purpose) కవిత్వంలో కానీ సాహి త్యంలో కానీ కనపడని ఆ పరిస్థితుల్లో 'దిగంబర' కవిత్వం వచ్చి, ఆ విలువల మీద పెద్ద దెబ్బ కొట్టింది. దిగంబర కవులు చేసిన ముఖ్యమైన పనుల్లో, కవిత్వానికున్న సాంఘిక ప్రయోజనాన్ని గుర్తు చెయ్యటం, ఉన్న వ్యవస్థని బలంగా వ్యతిరేకించటం, కవిత్వంలో సూటిదనాన్ని ప్రవేశపెట్టటం, భాష విషయంలో లైసెన్సు ప్రవేశపెట్టటం, మోటుగానైనా చెప్పదలుచుకున్న దానిని ధైర్యంగా చెప్పటం-కొన్ని. అయితే సాంఘిక అన్యాయాల (Social evils) మూలం ఆలోచించటం మొదలు పెట్టేసరికి క్రమ పరిణామంలో "దిగంబర కవులు" దిగంబరకవులుగా మిగలలేదు. రష్యన్ విప్లవానికి నిహిలిస్టుల్లాగా, వీళ్ళు విరసం ఆవిర్భావానికి నేపథ్యం తయారుచేసి పెట్టారు.

అట్లాంటి సందర్భంలో, శ్రీకాకుళ పోరాటంతో ఉత్తేజితులై, అవే అభిప్రాయా లున్న కొందరు దిగంబరకవులు, వరంగల్లు కవులు కలిసి ఒక సంఘంగా తర్వాత ఏర్పడ్డారు. ఈ ఏర్పాటానికి మళ్ళీ రెండు సంఘటనలు దోహదం చేసినై, ఒకటి 1970 ఫిబ్రవరిలో జరిగిన శ్రీశ్రీ సన్మానం. రెండు అదే సంవత్సరం జూలైలో జరిగిన సెవెన్‌స్టార్ సిండికేట్ వాళ్ళ అభ్యుదయ సదస్సు.

"రచయితలకు సవాల్" అన్న పేరుతో శ్రీశ్రీ సన్మాన సభలో, అక్కడ విద్యార్థులు చదివిన కరపత్రం విరసం ఏర్పాటుకు పునాది అయింది. 1970 జూలైలో అభ్యుదయ సదస్సుకు వచ్చిన శ్రీశ్రీ, రమణారెడ్డి మొదలైనవాళ్ళు దాన్ని బహిష్క రించి, మిగతా కొందరు దిగంబర కవులు, వరంగలు కవులతో కలిసి "విరసం" ఏర్పాటుచేశారు. స్థూలంగాఈ పై పరిస్థితుల చిత్రణవల్ల విరసం ఏర్పాటం యాదృచ్ఛికం అందుకు తగిన రాజకీయ, సాంఘిక సాహిత్య వాతావరణం సిద్ధంగా వుందనీ తెలుస్తోంది.

విరసం ఏర్పడ్డతర్వాత :

విరసం మొదటి ప్రచురణ 'ఝంచు' దీన్లో శివుడు రాసిన 'నరుడో బాస్కరుడా!?' తప్ప వి గతావన్నీ వచన కవిత్వాలే. ఇదొక్కటే జానపద బాణీలో రాసిన పాట. ఇది విరసం కవుల్ని ఒకసారి ఆలోచించేట్టు చేసింది కవిత్వం ద్వారా ప్రజల్లో చైతన్యం కల్గించటం లక్ష్యం అయినట్లయితే, కవిత్వం ప్రజల్లోకి వెళ్ళే మార్గమే ఎన్నుకోవాలి అన్న కనువిప్పు ఈ పాట కల్గించింది. ఈయన పాటలతో ప్రభావితమైన చెరబండరాజు తర్వాత వచన కవిత్వం మానేసి పాటలే రాసాడు.

పాటల్లోకి మారలేని కవులు గొప్పగా చెప్పుకోదగిన కవిత్వం రాయలేదు. అంతకు ముందటిలాగా వచనకవిత్వ మార్గం జనంలో అందుకోలేకపోయింది. సుమారుగా అదేసమయంలో విరసం సోదర సంస్థ అయిన 'జననాట్యమండలి' గద్దర్ పాటల్ని ప్రజల్లోకి తీసుకెళ్ళింది శివసాగర్ (శివుడు) గద్దర్ పాటల ప్రభావంతో తర్వాత చాలామంది కవులు-వంగపండు ప్రసాదరావు, భూపాల్, అంజయ్య మొదలైనవాళ్ళు మంచి పాటలకవిత్వాన్ని సృష్టించారు ఇవి ప్రజల్లోకి విపరీతంగా వెళ్ళి ప్రచారం అయినై. కొత్తగారాసే యువకుల్లో పాటరాయకపోతే కవిత్వం కాదేమో అన్న భయంకూడా ఏర్పడింది.

వచన కవిత్వం ఆధునిక కవితారూపం దీనికి ప్రయోజనం. లేదనుకోవటం ఒంటెత్తుతనం అవుతుంది సమర్థుడైనవాడు జాగ్రత్తగా ఉపయోగిస్తే, ఏ మార్గమైనా ఉపయోగించుకోవచ్చు. సుంకర, వాసిరెడ్డి నాటకాల్లో పద్యాలూ, పాటలూ ఉన్నై, అరుణోదయ రామారావు 'హరికథల' రూపంలో చెప్తున్నట్లు వింటున్నాం. అందువల్ల ఆయా ప్రయోజనాలనీ, శ్రోతలనీ దృష్టిలో పెట్టుకుని అందుబాటులో ఉన్న అన్ని రచనా ప్రక్రియల్నీ ఉపయోగించుకోవటం తెలివైన పని. వచన కవితామార్గం కూడా వదిలెయ్యదగింది కాదు. అయితే ఈ మార్గంలో వచనకవితా పీఠాధిపతుల, ప్రత్యేక సంచికల, కవిసమ్మేళనాల పేలవ కవితా మార్గాలను దాటి, వస్తువుని బలంగా ప్రతిపాదించి, వివిధభావాలని వ్యక్తం చేసే శైలీవైవిధ్యాన్ని పాటిస్తూ రాసే మంచి వచన కవిత్వానికి ఇంకాస్థానం ఉంది. ఇట్లా స్థానం ఉందని కొంతవరకు వరవరరావు 'స్వేచ్ఛ' మరికొంత నగ్నముని 1977లో రాసిన 'కొయ్యగుర్రం' నిరూపిస్తున్నాయి. అయితే పాటల పోటీకి తట్టుకోవాలంటే వచన కవిత్వంలో ఇంకాఎక్కువ ప్రయోగాలు చేసి, ఎప్పటికప్పుడు కొత్త రూపాలను, కొత్త పద్ధతులను సృష్టించుకోవాలి. వచనకవిత్వంలోనూ స్పష్టంగా, సూటిగా పాటల్లో వలెనే చెప్పొచ్చు. సంగీత సహాయం లేదు కాబట్టి, ఇంకా బలంగా చెప్పాలి. ఒకే శైలితో విసుగు పుట్టించకుండా వైవిధ్యం చూపించాలి. పాటలమధ్య, వచన కవిత్వం మధ్య ఒకదాన్ని ఇంకొకటి తినేసే పోటీ కాకుండా, ఒకదాన్నుంచి ఇంకోటి లాభంపొందే పోటీ ఉండాలి. అట్లాంటి పోటీ ఇప్పుడిప్పుడే ఏర్పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.

దిగంబర కవులు సాహిత్యంలో బూతులు ప్రవేశపెట్టినమాట నిజమే అయినా, ఒక మొరటు దనాన్ని (Bluntness) కూడా ప్రవేశ పెట్టారు విరసం వచ్చిం తర్వాత పల్లీయ భాషలో, భావాల్లో ఉండే మొరటు దనాన్ని సాహిత్యంలో శక్తి వంతంగా వాడుకోవటం ప్రారంభమైంది. బూతులు కూడా పదాలకు మాత్రమే పరి మితం చేస్తూ వ్యక్తీకరణలో శక్తికోసం. మొరటుదనం ఈ దశాబ్దంలో కవులు వాడుకున్నారు. ఇది కూడా విరసం సాధించిన గుణాల్లో ఒకటి.

విరసం తెచ్చిన ఇంకో గొప్ప మార్పు మాండలిక భాషకి గౌరవ ప్రతి పత్తులు కల్పించటం. అంతేకాకుండా వివిధ ప్రాంతాల. మాండలికాల మధ్య సమానమైన హోదాని కల్పించటం తెలంగాణ మాండలికంలో గద్దర్ పాటలురాస్తే, శ్రీకాకుళ మాండలికంలో వంగపండు రాశాడు వాళ్ళిద్దరూ ఒకళ్ళ పాటల్ని ఇంకొ కళ్లు పాడటం గమనార్హం. దీనివల్ల మాండలికాల మధ్యన సోదర భావం పెరుగు తుంది. పూర్వం మా గోఖలే, బల్లకట్టు పాపయ్య మొదలైన రచయిత కృష్ణా జిల్లా పామర భాషలో రాసారు. రాచకొండ విశ్వనాథశాస్త్రి విరసంకంటే ముందే విశాఖపట్నం"తక్కువ"తరగతిభాషలో రాశాడు.అయితే విరసం వచ్చినతర్వాత సాహి త్యంలో మాండలికానికి గౌరవం పెరిగింది. వచనంలో కథలు. నవలలు వస్తున్నాయి. అల్లం రాజయ్య కథల్లో, నవలల్లో వాడిన భాష మీద సృజన. నూతన పత్రికల్లో జరిగిన భాషా చర్చలు రచయితల్లోనూ, పాఠకుల్లోనూ ఉన్న భాషా చైతన్యాన్ని చూపిస్తున్నై. మండలికాల్ని నిర్భయంగా వాడి ఉత్తమ సాహిత్యాన్ని సృష్టించవచ్చు అన్న ధైర్యం విరసం వల్లనే కలిగింగానొచ్చు.

పూర్వ అభ్యుదయ రచయితల సంఘం, ప్రజానాట్య మండలి కలిసి పని చేసే రోజుల్లో ఆ రెంటి మధ్యన సంఖ్యతోపాటు కొన్ని వైరుధ్యాలుండేవి. అభ్యు దయ కవిత్వంవేరు. ప్రజా కవిత్వం వేరు అనే వివాదాలు బయల్దేరి. సుంకర సత్య నారాయణ వంటి ప్రజా కవులు సాహిత్య చరిత్ర కెక్కని జానపద కవులు గానే మిగిలిపోయారు. పాటలు పాటలే కాని "ఉత్తమ కవిత్వం" కాదన్న అభిప్రాయం ఆనాటి అభ్యుదయ కవుల్లో ఉండేవి. అభ్యుదయ కవులంటే. శ్రీశ్రీ, అనిసెట్టి, సోమసుందర్, రమణారెడ్డి, రెంటాల, కారుమంచి. గంగినేని అనే పేర్ల లిస్టు దొరుకు తుంది కానీ వాళ్ళల్లో సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు, నాజర్ మొదలైన వాళ్ళ పేర్లు రావు.

ఈనాటి విరసం, జననాట్యమండలి మధ్యన ఇట్లాంటి వైరుధ్యం లేదు. వాళ్ళూ, వీళ్లూ కూడా పాటలు రాస్తున్నారు. విరసం కవులు రాసిన పాటల్ని జననాట్యమండలి కూడా ప్రచారం చేస్తుంది. శివసాగర్, గద్దర్, వంగపండు ప్రసాదరావుల పాటల ప్రభావంతో పాటలు రాస్తేనే కవిత్వమౌతుంది. అనే ఆలోచనా పద్ధతి ఇప్పుడు

సత్యం

అల్లం రాజయ్య

"నా కెందుకనో బుగులుగున్నది... ఎనుకటి నుంచి బతుకుతలేమా? ఏడి నుంచి ఏడికత్తదో? ఇసప్పురుగుతోని సెలగాట్కమాడుతండ్లు— ఎవల సిరసు మీన గొడ్డదో గదా!" పున్నమ్మ గడుప మీన కూర్చుండి మొగన్ని చూస్తూ ఇలాగా చాల సేపటినుండి సణుగుతోంది....

మొగుడు నారాయణ, భార్య పున్నమ్మ ముఖంలోకి తలెత్తి ఒక నిముషం చూశాడు... తల దించుకొని గ్యాసునూనెలో గుడ్డముక్క ముంచి చేతులున్న తుపాకిని తుడుస్తున్నాడు.

"నా మాటకు సిన్నమెత్తు ఇలువ లేకుంటయిపోయింది. అప్పటినుంచి లడలడ నేనే అదురుతన్న— మాట్లాడ్తె నోటి ముత్యాలు రాలిపోతయా? సంఘాలు గింగాలని నువ్వు దిరిగి మా నోట్లె మన్ను బోత్తవుగని బ్రతిమీన గురిసిన అన... ఉలకవు పలుకవు..."

ప్రబలంగా ఉంది. దీనివల్ల ఇంకో చెప్పుకోదగ్గ మార్పు జరిగింది. పూర్వం వచన కవిత్వం రాసే కవుల్లో అల్ప చమత్కారాలకీ, వైచిత్రికీ, కొద్దిపాటి సెటైర్‌కీ లొంగిపోయిన లక్షణం కన్పించేది. అంతేకాని, పాటల్లో కన్పించేంత "సీరియస్ నెస్" కన్పించేది కాదు.

ఇదే సందర్భంలో విరసం నుంచి చీలిన కొందరు, ఇతరులు మరికొందరు కలిసి ఏర్పడిన "జనసాహితీ సాంస్కృతిక సమాఖ్య" గురించి కూడా చెప్పుకోవాలి. ఈ సమాఖ్యవారు "జనం పాటలు" అనే పాటల పుస్తకం వేసారు. "వర్గశత్రు నిర్మూలన" అనే అంశాన్ని వదిలేస్తే వీళ్ళ రచనలకీ, విరసం వాళ్ళ రచనలకీ మధ్య చెప్పుకోదగిన వైరుధ్యం లేదు. విరసం కవుల్లో కూడా కొందరు వర్గశత్రునిర్మూలన సిద్ధాంతాన్ని ఆమోదించరు కాబట్టి, వాటి మధ్య భేదం మరింత పల్చబడింది. సాహిత్య మార్గాల్లో, విశిష్టమైన జనసాహితీ సమాఖ్య మార్గం అంటూ ఏర్పడలేదు. సాహిత్య రంగాన్ని అత్యంత ప్రభావితం చెయ్యగలిగిన శక్తిని ఈ సమాఖ్య ఇంకా కూర్చుకున్నట్టు లేదు.

అందువల్ల 1970– 80 మధ్య దశాబ్దంలో సాహిత్యాన్ని నిజంగా ప్రభావితం చేసింది, విరసం, దాని సోదర సంస్థ జననాట్యమండలి. ఈ సాహిత్యాన్ని ప్రదర్శనల ద్వారా జననాట్యమండలి ప్రచారం చేస్తే, అచ్చులో "సృజన" ప్రచారం చేసింది. అందుచేత ఈ పదేళ్ళ కాలాన్ని తెలుగు సాహిత్య చరిత్రలో విరసం, జననాట్యమండలి సృజన అనే మూడు ఉమ్మడిశక్తుల యుగంగా గుర్తించవచ్చు.

"అయ్యిందా ? ఇంకేమన్నా ఉందా ?" అప్పుడు నారాయణ నోరు విప్పాడు.

తల్లిని, తండ్రిని చూస్తూ కూర్చున్న కృష్ణకు వాళ్ళ మాటలు అర్థం కాలేదు. కుంపటి తిత్తి ఒదిలిపెట్టి తండ్రి దగ్గ-కి జరిగాడు... గుడిసె బయట కూర్చున్న క్రిష్ణ తమ్ముడు సత్యం గూటికి చేరుతున్న కోడిపిల్లలతో ఆడుతున్నాడు.

"నాయిన్నా గిదీన్నే మంటరే..." క్రిష్ణ తుపాకి చివరి బొడిపె చూయిస్తూ అడిగాడు.

"నిశానంట్రా-"

"గిదేం పని జేత్తది-"

"ఇగో గీడున్న రింగుల నుంచి నిశానును, మనం కొట్టేదాన్ని మూడిటిని ఒక్క లైనుకుబెట్టి సూసి దెబ్బగొడితే తప్పిపోదు."

క్రిష్ణ తనో గుడ్డముక్క తీసుకొని తుపాకిని తుడువసాగిండు...

"నేనే మడుగుతన్న- నువ్వేం మాట్లాడ్తన్నవ్- ఆఖరుకు" పున్నమ్మ కోపంగా లేచి నిలబడ్డది ఆమె ముఖంలోకి రక్తం చిమ్ముకొచ్చింది. ఎర్రరాయి ముక్కుపుడక మరింత ఎర్రగా మెరిసింది...

"మీ నోట్లె ఇషం బోత్తనంటవ్... అంతేగదా" నారాయణ తుపాకి పూర్తిగా క్రిష్ణ కిచ్చేసి చేతులు గుడ్డతో తుడుచుకుంటూ అన్నాడు.

బజారులో ఇండ్లకు చేరుతున్న పశువులు అరుస్తున్నాయి- దుమ్ము వాసన వేస్తోంది

నారాయణ లేచి నిలబడి గుడిశె ముందటి కొచ్చాడు... పశువుల వెనుక ఈడ్చుకపోయిన మొఖాలతో, దుమ్ము నిండిన ఒళ్ళుతో చింపిరి గుడ్డల పశువుల కాపర్లు పశువుల నదిలిస్తూ నడుస్తున్నారు ఆవులు లేగల కోసం ఒర్లుతున్నాయి- ఎక్కడి నుండో లేగ గొంతు ఆకలితో చాలా హృదయవిదారకంగా అరుస్తోంది. తూరుపు ఆకాశం మీద చుక్కొకటి మినుకు మినుకు మంటోంది.

పున్నమ్మ దీపం ముట్టించి అడ్డగోడ మీద పెట్టింది. దీపం వెలుగులో పున్నమ్మ ముక్కుపుడక ఎర్రరాయి కాంతివంతంగా మెరుస్తోంది.

నారాయణ చూరుకింది నులకమంచం వాల్చుకొని చేతులు తలకింద బెట్టుకొని వెల్లికిలా పండుకొని చింతల మీద నిలిచిపోయిన మబ్బు తునకల వేపు చూసిండు.

పున్నమ్మ గుడిశె బయటకొచ్చింది- గొంతు తగ్గించి-

"ఎవలెక్కడ బోతె మనకేంది? బలిరె మన్నెపోడా! అంటె బండిగిరె మీనేసుకొని సచ్చిండట నీ అసొంటోడు, మనకండ్ల ముంగట సింతకింది పోశన్న కొడుకు లచ్చిమల్లు సంఘంల జేరిండని- దొరేం జేసిండు? నోట్లెకచ్చిన జొన్న సేను గొడ్ల మేపిచ్చిండు. పోశన్నను జేలుకు పట్టిచ్చిండు. సిన్నగాక మొన్న పసులు బందుబెట్టిన పాలేరొల్లను పోలీసుల బిలిపిచ్చి తన్నిచ్చిండు. నామాటిను. దొర నిన్నింకా తన మనిషే అనుకుంటండు. నువ్వు గిట్లని తెలిసిందా? మామ కాలం లిచ్చిన ఇనాం భూమి గుంజుకుంటడు. మనకు గీఊశ్చేమున్నది. సేసుకుంటె తిన్నట్టు లాపోతే పన్నట్టు- నీ నగలు న్యటా ఎవలు సేయించుకుంటరు. దొరను కాదని మనం బతుకలేం."

"ఎప్పటికి నీ ముచ్చట నీదేగని—కూసంత ఇసారం జేసేవా? దొర భూమి మనకు పుక్యాని కియ్యలే-ముప్పయేండ్లనుంచి నగలు జేసిచ్చినం-సిన్నపనికి పెద్దపనికి కుక్కతీర్గ ఎంట తిర్గిన- అయినా గభూమి ముప్పయేండ్లనుంచి మనమే కాస్తుజేస్తన్నం ఆదెవ్వడు మజ్జెన గుంజుకోను. దొరలు పుట్టినప్పుడే బూములు భుజానేసుకొని పుట్టలే ఊరు ఊరంతా కాష్నాల గడ్డయిపోతుంటే నీ ఏడుపు నీదే—రేప్పొద్దుగాల నువ్వు సెప్పులు నాకినా ఇడిసి పెట్టడు-రూడిచ్చి ముడ్డిమీన తంతడు. పిస్సదానా గాలత్తె అన్నిసెట్లను, ఆకులను ఊపుతది. నేనూగనని ఏ ఆకు మూలకూకున్నా అది ఇడిసి పెట్టది."

"ఓ నారన్న. అతారే రడీ జేసినావే. ఇయ్యాల్ల దొరా, అమీన్‌సాబ్ మాలె గట్టుకు సికారు బోతరట. నన్ను పట్టుకరమ్మన్నాడు." తెనుగుగట్టయ్య వచ్చి వాకిట్లో నిలుచున్నాడు.

ఏదో చెప్పాలని నోరుతెరిచిన పున్నమ్మ నోరు మూసుకొని కూర్చున్నది.

"ఇగో ఇప్పుడే సాపుజేసి గిట్ల నడుంవాల్సిన- నువ్వు రానేవత్తివి. నేనే తెత్తా మనుకుంటున్న...ఏదీ...ఈమజ్జెన కస్పత్తలేనే లేవ్- ఎటన్నబోయివవా? కూకో... పున్నీగట్టన్నకు జెరన్ని మంచి నీల్లు దెచ్చియ్యి.." నారాయణ మంచంలో లేచి కూర్చున్నాడు.

గట్టయ్య వాకిట్లో నేలమీద కూర్చుండి షికారు సంగతులు చెప్పుకొస్తున్నాడు. తను ఎన్నెన్ని జింకల, అడివి పందుల, మెకాల ఎట్లెట్ల గురి చూసి కొట్టింది చెప్పు కొస్తున్నాడు. జంతువుల స్వభావం గురించి, కదలికల గురించి చెప్పుకొస్తున్నాడు.

"అయితే.. దొరగారు నీకెప్పుడన్న ఏటమాంసంల కూసంతన్న ఇచ్చిండా" నారాయణ..

గట్టయ్య "ఓసి నీకు గింత తెల్వదా?" అన్నట్టునవ్విండు..నవ్వి

"దొర కూర నాకెందు కిత్తడు ?"

"నువ్వు కొట్టినవ్ గన్క"

"తుపాకి దొరదేగద.."

నారాయణ మాట్లాడలేదు...

"కూరగాదు-కూట్లెమన్ను బొయ్యకుంటె అంతే సాలు.. ఇన్నొద్దులు సెరువు ఏలం నన్నూరుండేది. ఇయ్యేడు ఎయ్యిన్నూర జేసిండు. జిమ్మలు బట్టి అమ్ముక బతికే టోల్లం గన్ని పైసలెక్కన్నుంచి తెత్తమ్..కాదు కక్కుసమంటె పొరుగూరోల్లను దీసు కొత్తడట-ఆడికి ఏటా మేం గోసుకుని గుడెసెలు గప్పుకునే తుంగకోపిచ్చి అమ్ము కున్నడు..దొరలు గిట్ల కోతుకం జేత్తే ఏడ బతుకుతం..మాట్లాడ్తె ఖస్సుబుస్సు మం టండ్లు. దొరా! ఎవలిని నమ్ముతలేడు. మనం మొదటి నుంచి మొదటి దనుక దొరను నమ్ముక బతికినోల్లం! గిప్పుడు దొరను కాదని సంఘంగింగమని బతుకుతాం ! దొరే జర ఇసారం జేయాలెగని.."

నారాయణ గట్టయ్యను చూసిండు. దీపం వెలుగు చారలా అతని మీద పడు తోంది. కండలు దిగిగిన శరీరం బానకడుపు-బుగ్గమీసాలు-"మనిషి సెత్త దున్నపోతు సెత్తె-మెదడు గంతే ఏంభాగ్గెం" మనసులో అనుకొని పైకి మాత్రం.. "బానిచ్చుమే.. దేనికైనా దమ్ముండాలె గట్టన్నా.." అన్నాడు.

"ఇగనేం బోత. ఆలిశ్యమైతే దొర పంచాంగ మిప్పతడు." గట్టయ్య లేచి నిలుచున్నడు.

"కిట్టన్నా గతుపాకిదెచ్చి మామ కియ్యి." నారాయణ.

లోపలి నుండి జవాబు లేదు.

"కిట్టా."

పున్నమ్మ గుడిశె లోపల తిడుతోంది.

"నెగులబుట్టసిపోడా ! తుపాకంత ఇచ్చి కుప్పబెట్టినావ్." ఆ తరువాత వీపు మీద దెబ్బవేసినట్టున్నది. కొంచెం సేపటికి క్రిష్ణ తుపాకి గుండులా గుడిశెల నుండి దూసుకవచ్చి బజారు వెంట పరుగెత్తసాగిండు. అన్న వెంటపడి సత్యం పరుగందు కున్నడు.

నారాయణ గొనుగుతూ లోపలికి నడిచిండు. లోపల తుపాకి ఏ కీలు కా కీలు విప్పదీసి ఉన్నది.

"చూడవోతే వీడు తుపాకీ తయారు చేసేట్టుగున్నడి " నారాయణ.

"అయ్యో తాళ్లతొవ్వబడితె - కొడుకు తీరుల తొవ్వన్న బట్టడా ?" పున్నమ్మ మరో పది నిమిషాల్లో నారాయణ తుపాకి సరిచేసి గట్టయ్య చేతికిచ్చాడు.
ఆ రాత్రి పిల్లలిద్దరు ఇంటికి రాలేదు.

× × ×

చాకల్ది ఊరు తిరిగిపోయింది. ఆకాశంలో చుక్కలను కప్పేస్తూ కర్రావు పొదు గోలె మబ్బులు- చిమ్మంజీకటి- చాలా గుడిశల్లో దీపాలు వెలగడం లేదు. ఊరి చివరి నున్న మాదిగగూడెంలో కుక్కొకటి ఉండి ఉండి నీర్సంగా మొరుగుతోంది. ఎవడో భూలక్ష్మి పందిరి కింద దుమ్ములో కూలబడిపోయి జీరగొంతుతో "లెల్లే లెల్లే లెల్లాయిలో దంగులు గొట్టి బంగులలు గట్టినమని" పాట పాడుతున్నాడు. ఊరి మధ్యలో ఒక స్త్రీ ఎప్పుడూ తెగిపోని గొంతుతో ఏడుస్తోంది. ఆ ఏడుపులో రాగం తప్ప మాటలు లేవు- తెనుగు గట్టయ్య బాగా తాగి తూలుతూ ఊరు పేరు లేకుండ తిట్టుకుంటూ ఎటో పోతున్నాడు.

"బతుకవ్వను కుక్కల్, ఏం బతుకు. గరీబోడు బతుకద్దు... అని గొంతికె లింత ఎండ్రిన్ బొయ్యిండ్లి. వారీ ! గట్టిగ నీ బతుకేం బతుకోంటా ? ఊరుతోని గలువవు- ఆళ్ళ సెప్పులు నాక్కుంట తిరుగుతవ్. థత్ తెరె- నాకేందిర ఊరుతోని పని. నా తల్లి లొట్టి సల్లగుంటెసాలు. ఎవడాడు కల్లుముంతో తల్లీ ! నిన్ను మరువ జాలనే. ఎందుకేడు తన్నవే ? నా తీరు బతుకు తె గీ తిప్పలచ్చేనా ? దొరంటే దొర గాదు ధరినికి దొగ ! దొరకెదురు తిరుగుతె ఏమయ్తది. ఊకో బిడ్డా ! ఊకో."
ఇలాగా వదురుతూ నడుస్తున్నాడు.

ఎవరో బక్క పలుచటి మనిషి ఎదురుగా వచ్చినవాడు కాండ్ర కిచ్చి ఉమ్మేసి తప్పుకొని కదిలి పోయిండు. గట్టయ్య సిలదొక్కుకొని ఏదో అనాలనుకున్నాడు.. కాని మాట పెకలకముందే చింతవేరు తట్టుకొని ముక్కు మూసుక పడిపోయిండు. లేవాలని చాలా సేపు ప్రయత్నించి లేవలేక దుమ్ములో కాసేపు పొర్లి అక్కడే నిద్ర పోయాడు.

చీకటి మరింత చిక్కబడ్డది.. ఊరులుకుమగ్గిపోయింది.. గుడిశెల్లో గుసగుసలు మొదలయ్యాయి. ఒక్కొక్కరే తలనిండా ముసుగు పెట్టుకొని చెరువు కట్టవేపు నడు స్తున్నారు. చెరువుకట్ట మధ్యలో ఉన్నగంగరావి చెట్టుకింద కుప్పకూడిండ్లు.

చెట్టుమొదట లచ్చయ్య కూచ్చుండి గడ్డం బరుకూ బరుకున గోక్కుంటున్న వాడు-ఏదో ఆలోచిస్తూ "రావాల్సినోల్లంత అచ్చినట్టేనా ?" అన్నాడు. దూరంగా కూలబడుతూ వెంకటనర్సు "ఆఁ అందరచ్చి నట్టి.." అన్నాడు.
చెరువులోకొత్తనీరు తెల్లగా కన్పించడంలేదు. అలలు కట్టకేసి కొట్టుకొని విరిగి పడు తున్న సప్పుడు మాత్రం విన్పిస్తోంది..

"బొండిగెల దనుక సీల్లచ్చినయ్. ఎనుకదారి బందయి పోయింది. మళ్ళింక ఉన్నదొక్క టేదారి–సావయినా రేవయినా ముంగటికే పోవుడు. మన సంఘ పెద్ద భీమన్నను పోలీసోల్లు పట్టక పోయిండ్లు–ఎనకా ముంగట ఇసారం జేసుకోవాలె మనమే. ఊళ్ళెజొచ్చి పోలీసోల్లు ఉదునుకు దొరికి నోన్నల్ల మోటరెక్కిచ్చుక పోయిండ్లు–జమానతు పడి ఆళ్ళ నిడిపిచ్చుక రావలె–అదట్టుంచుండ్లి గిట్ల జేసుడు దొరకు [1]బనావు గాదని రేపు పిల్లా జెల్లా అందరం ఊరేగింపు తియ్యాలె–ఇవ్వారకే పది దినాలయ్యింది, పనులు బందుపెట్టి–మొగ[2]కయికిలి 5 రూపాలు, ఆడకయికిలి 3 రూ॥ ఇచ్చేదనుక అన్నిపనులు బందే. ఇంకోటి సుత ఉన్నది," లచ్చయ్య కాసే పొగాడు.

"లచ్చన్న మామా సిబాంచెన్.. ఆడ అయినెను ఏంజేత్తండ్లో పోలీసోల్ల సేతికి దొరుకు దంటె ఎముల్లోల్ల సేతికి దొంకినట్టె.." భీమన్న భార్య రాజేశ్వరి కొంచెం ముంగటికి జరిగి చెప్పింది.

"నువ్వేం[3]బుగులు పడకే బిడ్డా! భీమన్న పానానికి మాపానం ఎదురిత్తం." రాములు రాయేశ్వరి తలమీద చేయేసి దువ్విండు..

"గియ్యన్ని ఓఎత్తు.. సెరవు ముంగటి పరంపోగుల నాగండ్లు కట్టటం ఒక ఎత్తు" సాంబయ్య.

"దెవాంగండ్లేం బండుతయి. అట్టి దొక్కలకు [4]కోండ్రిగాడు దెబ్బలు– దిన్నట్టు కులం సెడ్డా సుఖం దక్కాలె–సెర్వెనుక అందరు పొలంలనే నాగండ్లు కట్టాలె–గది సాకలోల్ల [5]మాన్నెంగద దొర సానేండ్లనుంచి దున్నుకుంటుండు." రంగయ్య చిరు బురు లాడిండు.

"ఎక్కన్నుంచచ్చిందిరో తెలివి. మందిని ముంచేతెలివిగాదు గదా!" సాంబయ్య.

రంగయ్య చీకట్లోనే చేతులు తిప్పుతూ. "నిచ్చమే నేను దొర పాలేరోన్నే, గిప్పటినుంచే సంఘంల జేరుదామనచ్చిన"

"బిడ్డా! నువ్వా గరీబోనివే కాపన–కని గీడిమాట పొక్కిందో ఎట్లేగదా! మా కడుపు మండిపోతంది." లచ్చయ్య.

"గసొంటి పనికెత్తుకుంటే నేను మా అయ్యకు బుట్టనట్టే." రంగయ్య

"ఒట్లుగాదుమాగ్గావలసింది. పని." నారాయణ.

"నీకెర్కలేదానె నారన్న నా సంగతి." రంగయ్య.

1. న్యాయం 2. కూలి 3. భయం 4. తోడేలు 5. ఇనాము భూమి.

"సరే : పరంపోగు దున్నాలె." లచ్చయ్య కాసేపాగి "ఊరేగింపు రేప్పొద్దుగాల కాకుంట మాపున తీతాము. పొద్దుగాల నాగండ్లు గడుదాం. నారయ్యా నువ్వు సాంబయ్య [1]మునోస్కోచ్చీరుకు బోండ్లి. అడ మనమనుషులు గలుత్తరు. మేం ఈడి పని జూసుకుంటం." లచ్చయ్య.

కాసేపు తరవ భర్చలు జరిగినయ్.

అంతవరదాకా మౌనంగా ఉన్న ఆకాశం గడగిడలాడింది.

"ఛక్! ఛక్" మని మెరుపులు మెరిశాయి. కాసేపటికి టపటప చినుకులు రాలాయి. మబ్బుల్లాగా దడదడలాడుతున్న గుండెలతో, మెరుపుల్లాంటి ఆశలతో కొందరు— వర్షంలాగా మౌనంగా ఏడుస్తూ మరికొందరు గుడిశెలు చేరుకున్నారు.

ఆ రాత్రంతా వర్షం కురుస్తూనే ఉన్నది. నారాయణ మంచంలో వెల్లకిలా పండుకొని ఆలోచిస్తూనే ఉన్నాడు. పున్నమ్మ ఇద్దరు పిల్లలను గుండెల కదుముకొని చప్పుడు కాకుండా ఏడుస్తూనే వున్నది.

"పున్నీ ! ఇవ్వార్దనుక మాందటికి అచ్చే పని జల్లే! మనోల్లంత జేల్ల కూకున్నరు. రాయేశ్వరక్క గోడ్డాగ్రనట్టు ఒర్రుతంది. నాకేమయ్యిందని సచ్చినోని కేడ్సినట్టేడుత్తన్నవ్. ఆ దినం బిడ్డ పెండ్లికి బంగారుగాజులు యాల్లకు అందియ్యలేదని జెరంతోనున్ననని సూడకుంట పెయ్యంత పెట్టన పేల గొట్టిన్నాడు ఏమన్నవో గుర్తుకు దెచ్చుకో ? మంచినీల్ల బాయి కాడ నువ్వు గీ ఊరచ్చిన కొత్తల దొర కొంగు బట్టిన్నాడు నువ్వు ఏమన్నవో గుర్తుకు దెచ్చుకో ? మన బతుకుల దొరెంత మన్ను వోసిండో నా నోటి మీసికెల్లెందుకు సెప్పుతవు ? అయినా నీ పిచ్చిగాని నేను లేకుంటే సంఘపోల్లు ఊకుంటరా ? ఆరదనీల్లు సాగినయ్. అండ్ల మనం గల్సుడేగిని. మనం లేకుంటే గనీల్లు ఆగుతాయే !" నారాయణ రాత్రంతా ఇలాగా గొణుగుతూనే ఉన్నాడు.

క్రిష్ణ, సత్యం కండ్లు చికిలించి చీకట్లోకి చూస్తూ వర్షపు చప్పుడు, తండ్రి మాటలు విన్నారు. కాని వాళ్ళకేమి అర్థంగాలేదు.

కోర్టు పని మీద పోయిన నారాయణ గుడిశె చేరుకునేసరికి సూర్యుడు పడమటికి బాగా వంగిపోయాడు. తలుపు కతుక్కపోయి పున్నమ్మ ఎదురు చూస్తోంది.

నారాయణ ఇంట్లో అడుగు పెట్టడంతోటే పున్నమ్మ గడగడ చెప్పడం సాగించింది.

"నాగండ్లు గట్టబోయిన సంఘపోల్ల మీనికి దొర పట్నం నుంచి లాగులోల్ల తీసుకచ్చి తొలిచ్చిండు పదిమంది పురెలు బలిగినయ్. గుడిసెల్ల జొచ్చి పిల్లా

1. కోర్టుకు

జెల్లాముసలీ మతకా అని సూడకుంట గుంజి కొట్టిండ్లు. ఊరంత కొట్టుకోల్లు మొత్తుకోళ్ళు ఏడ్పులు పెడబొబ్బలు అని ఉప్పాత మూడ్సుకపోను. లావుసెల్లిచ్చి కుండు సెడిసెల్లిచ్చు కున్నోల్లంత సెర్లకేపోతరు" పున్నమ్మ గుండెలు కోపంతో ఎగిరి పడుతున్నాయి.

నారాయణ కాసేపు భార్య ముఖంలోకి చూశాడు. పున్నమ్మ ఇంకా చెప్తూనే ఉన్నది. నారాయణ వినకుంటూనే కాళ్లు, చేతులు కడుక్కొని కుండలో నీళ్ళు ముంచుక తాగిండు.

భీమయ్య ఎగపోసుకుంటూ ఉరికచ్చిండు.

"నారన్న సత్తెనాశిడమయ్యింది." అన్నాడు భీమయ్య.

"ఆడు సేసేపని ఆడు జేత్తడు. జనం తెగిచ్చిన్నాడు సూడు" నారాయణ.

ఇంతలోకే సుంకరోడు గజ్జెల కట్టె ఊపుకుంటూ పరుగెత్తుకొచ్చి, భీమయ్యను చూసి నీళ్ళు నములుతూ నిలుచున్నాడు.

"ఏం దుర్గన్నా సంగతేంది ?" నారాయణ.

"దొర నిన్ను జరూరుగ తోలుక రమ్మన్నడు."

"అత్తన్నపా." నారాయణ గుడిశెలో నుండి బయటకొచ్చాడు.

"గిప్పుడెందుకు ?" భీమయ్య.

"అన్నా అద్దని సెప్పు" పున్నమ్మ.

"నువ్వు లచ్చన్నను గలువు. నేను ఇక్కడున్నట్టె అత్త." నారాయణ బజారులోకి నడిచాడు.

పున్నమ్మ కెటూ పాలుపోలేదు. చాలాసేపు నారాయణ వెళ్ళినవేపే చూస్తూ నిలుచున్నది... మొదట తనూ వెళ్ళాలనుకొని వాకిలి దాటి, వెనుకకు తిరిగి క్రిష్ణను పిలిచి "నాయిన్నెంటబో - అదేమన్న జర్గేదుంటే జరూరుగ ఉరికిరా !" అని చెప్పింది.

క్రిష్ణ రివ్వున దొరింటివేపు దూసుక పోయాడు...

నారాయణ దొరింట్లో అడుగుపెట్టేసరికి దొర వెంకట్రావు పులితోలు కుర్చీలో పులిలాగే గురగుర లాడ్తూ కూర్చున్నాడు, అతని కళ్ళు ఎరుపెక్కి ఉన్నాయి. అతని కణతల దగ్గర నరాలుబ్బి ఉన్నాయి...

"నారిగా నీకు మదమెక్కిందిబే... నా ఉప్పు పప్పుదిని నామీనికే తయారయి నవా ? బంచత్ నేను తెలుసుకుంటే-ఒరే : లంజకొడుకుల్లాలా మిమ్ముల మీ

సంఘాన్ని సీమల నలిపినట్లు నలిపిపారేత్త ఏమనుకున్నారో ?!" దొర గాండ్రిస్తున్నాడు...

నారాయణ తల వంచు కొన్నాడు తలెత్తి దొరకళ్ళల్లోకి చూశాడు. నిజంగా ఆ చూపులకే శక్తుంటే దొర-దొరకుర్చీ మాడి మసై పోవాల్సిందే, అట్లా మసికాలేదు కనుక తాడు తెగిన బానం బద్దోలె దొరకుర్చీలో నుండి లేచాడు ..కాలు చెప్పుతీసి ఝాడిచ్చి నారాయణ దవడమీద కొట్టాడు...నారాయణ చేతులు బిగుసుకున్నాయి... మరోమారు కొట్టడానికి లేపిన చేతిని దించుకున్నాడు దొర...

క్రిష్ణ పెద్దరువాజ దగ్గరే పిడికిల్లు బిగించి తలుపులను బాదుతున్నాడు... దొరమొరగుతూనే ఉన్నాడు —

నారాయణ నోట్లో ఊరిన నెత్తురు ఊంచిండు...నెత్తురు సూసి దొర కండ్లు ఇంకా ఎరుపెక్కాయి...

"గీ దెబ్బ జవాబు సూసే దినమత్తది దొరా ! నారాయణ గిప్పుడు నీ గులాం గాదు సంఘపు మనిషి ." నారాయణ గిరుక్కున వెను దిరిగి పెద్ద పెద్ద అంగ లేస్తూ బయటకు నడిచాడు...

"గట్టిగా !" దొర గావుకేక పెట్టిండు. గట్టయ్య పరుగెత్తుకొచ్చే సరికే నారాయణ మూల మలుపు తిరిగాడు.

"ఏడికి బోతడు లంజకొడుకు-తొండముదిరి ఊసుకవెల్లయ్యింది. వారీ ! పున్నిని గుంజినపుడు కాల్లు గడ్పులు బట్టుకుంటివి గాదురా ! ఇగో గట్టిగ ఇయ్యేల్ల మాపున్నే ఈని ఎకురపొలంల నాగండ్లు గట్టుమను" తిడుతూనే ఉన్నాడు.

గట్టయ్య ఎటూ అర్థంగాక చేతులు నలుపుకుంటూ నిలుచుండి పోయాడు.

నారాయణ భూలచ్చిమి దగ్గరికి వచ్చేసరికి అతనికి ఎదురుగా ఊరేగింపు వస్తోంది. దెబ్బలు తిన్నవాళ్ళు ముందు నిలుచున్నారు ఎవడో బాగా పొట్టిగున్నవాడు ఊరేగింపు ముందు ఛాతీ చరుచుకుంటూ వంగుతు లేస్తూ అరుస్తున్నాడు. ఇంకెవడో జనం మధ్య చేతి కర్రకు ఎర్ర రుమాలు కట్టి ఎగుర వేశాడు.

ఊరేగింపు ముందు క్రిష్ణ చిన్నారి గొంతు చిరిగిపోయేటట్టు ఆగకుంట అరుస్తున్నాడు.

ఊరేగింపు వెనుక బలహీనంగా జనం గొంతులో గొంతు కలుపుతూ పున్నమ్మ నడుస్తోంది.

ఊరేగింపు నారాయణను చేరింది. పొంగిన నారాయణ దవడ "ఏంజరిగింది" భీమయ్యకు చెప్పింది.

నారాయణ ఊరేగింపులో కలిశాడు. అతని కంఠం విచ్చుకుంది.

"దొరల జులుం నశించాలె."

"దున్నేవానికే " నారాయణ

"భూమి " పుడమి దద్దరిల్లింది. ఆకాశంలో మబ్బులు గడ గడ లాడాయి.

ఇందాకటి కురచ మనిషి ఏదో పాట ఎత్తుకున్నాడు, అందరూ ఆ పాటతో శ్రుతి కలిపారు

ఊరేగింపు వాడవాడలు దిరిగి దొరింటి ముందటి కొచ్చింది దొరగడి తలుపులు మూసున్నాయి.

"తన్నుండ్లి పీకుండ్లి" ఎవరో గుంపులోనుండి అరుసున్నారు.

"నీ సేతులకు జెట్టలు– నరుప్పలు బుట్ట– మా ముసలోన్ని సంపుతివి గదరో దొరోడా! నీ మందికి మార్నగాలం రాను! మా మీన ఇడిసి పెడితివి గదరో దొరోడా!" ముసలి స్త్రీ వణికే గొంతుతో భూమిని చరుస్తూ గోళ్ళతో మట్టిగికి తలుపుల శేసి కొడుతుంది.

"దమ్ముంటే తలుపులు దీసి మాట్లాడు." నారాయణ గావుకేక పెట్టాడు. పున్నమ్మ వణికే కాళ్ళతో ఉరుకొచ్చి నారాయణ ఎత్తిన చేతిని పట్టుకున్నది.

కృష్ణ అప్పుడే తలుపుల ఎగబాకుతున్నాడు.

"ఈడికి పడిపారీలు తన్నులు గుద్దులు తిన్నం. ఇంటికొగన్ని జేల్లకు తోలిండు. ఏం సంగతో అరుసుకుందాం నడువుండ్లి" ఎవరో బొంగురు గొంతు రైతు పండ్లు గొరుకుతూ అన్నాడు.

"నీ కుక్క రంగన్ని సింతకు గట్టేసినం." ఇంకెవడో మొత్తుకున్నాడు

బంగళా పొంచున్న పెద్దపులి తీరుగ సడీసప్పుడు లేకుంటున్నది. పడమటి వేపు సూర్యుడు నెత్తుర కక్కుతున్నాడు. ఎర్ర దుమాలు రెపరెపలాడుతోంది.

క్రిష్ణ తలుపుల మీదెక్కి కూర్చున్నాడు

"నేను గొళ్లెంతీత్త." క్రిష్ణ తలుపుల మీది నుండే అరుస్తున్నాడు. క్రిష్ణ అవలి వేపు జారిండు బంగళా కిటికీ తలుపులు తెరుచుకున్నాయి క్రిష్ణ తలుపు గొళ్ళెం తీయడం, జనం తలుపులు తోసుకుని ప్రవాహంలా లోపలికి నడవడం ఒకేసారిజరిగాయి. కిటికీ తలుపుల్లో నుంచి తుపాకి మొరిగింది. క్రిష్ణ పక్కకు పల్టీ కొట్టాడు. క్రిష్ణ కోసం ఉరికిన నారాయణకు గుండు దెబ్బ తగిలింది.

3)

భల్లున నెత్తురు చిమ్మింది. "దున్నేవానికే భూమి" నారాయణ నెత్తురు మడుగులో గిలగిల కొట్టుకుంటున్నాడు.

ఇటు తిరిగిన క్రిష్ణ కళ్ళు నిలబడిపోయాయి.

తుపాకి మొరుగుతూనే ఉన్నది. జనం కూలుతూనే ఉన్నారు

ఒకరు- ఇద్దరు- ముగ్గురు - నలుగురు-

జనం వెనుదిరగారు. కాల్పులాగిపోయినయ్. ఏడుపు గుండెల్లో ఘనీభవించిపోయింది. మౌనంగా శవాల మోసుకొని వెళ్ళిపోయారు. మబ్బుల ముఖాల మీద నెత్తురు పులిమి సూర్యుడు అస్తమించాడు. మూల మలుపు తిరిగిన తరువాత పున్నమ్మ గొంతు తెగిపోయింది. క్రిష్ణ తండ్రి శవాన్నే చూస్తూ మౌనంగా నడుస్తున్నాడు. అతని కళ్ళల్లో తాను తుడిచిన తుపాకి పొగలు కక్కుతూ కన్పిస్తోంది. తనవెంట నడుస్తున్న జనం కనిపించడం లేదు.

× × ×

ప్రభుత్వం ఆ తాలూకాను కల్లోలిత ప్రాంతంగా ప్రకటించింది. గ్రామం నిండా పోలీసులు దిగిపోయారు. ఒంట్లో సత్తువున్నవాళ్ళు గ్రామం విడిచిపారిపోయారు. పారిపోలేని ముసలివాళ్లు జేలకు పోయారు. ఆ ఊళ్ళో స్త్రీలు పిల్లలు మిగిలిపోయారు.

క్రిష్ణ రోజూ పోలీసుల టెంటు దగ్గరికి పోతున్నాడు. పోలీసులకు పిట్టకథలు చెప్పి నవ్విస్తున్నాడు. బూట్లు పాలిష్‌చేసి యిస్తున్నాడు. తుపాకులు తుడుస్తూ- గుడ్లు తేలేసి ఒక్కొక్క భాగాన్నే పరిశీలిస్తున్నాడు

దొర ట్రాక్టరు మనుషులను పట్నం నుండి తీసుకొచ్చుకొని భూములు దున్నిస్తున్నాడు. కిర్రు చెప్పులేసుకొని ఊళ్ళో తిరుగుతూనే ఉన్నాడు పున్నమ్మ ఒకనాడు దొర గడీకి ఈడ్చుక పోబడింది. కొనఊపిరితో ఉదయాన్నే గుడిసె చేరుకుంది. పిల్లలను దగ్గరికు తీసుకొని పగలంతా ఏడ్చింది. రాత్రి గుడిసెలు రవ్వలుకుంటాయి. రేపటి మంట కోసం చితికిన గుండెలు సమాయత్తమౌతాయి. "రేపు" పోలీసుల కదుకు బూట్ల కింద నిర్దాక్షిణ్యంగా నలిగిపోతుంది. మరో స్త్రీ దొరింటికి బలవంతంగా ఈడ్చుక పోబడుతుంది. పోలీసులు గుడిసెలు గాలిస్తారు. గూళ్ళల్లో నిద్రిస్తున్న కోళ్లను పట్టుకపోతారు. మంచాల మీద నిద్రిస్తున్న స్త్రీలను చెరుస్తారు. రోజూ గుడిసెలు రవులుకుంటూనే ఉంటాయి. తెల్లవారుతూనే ఉంటుంది. ...

× × ×

ఊరు నిశ్శబ్దంగా రాత్రి కడుపులోకి ఒదిగిపోయింది. పున్నమ్మ కుక్కి మంచంలో తెలివొచ్చి ఏడుస్తోంది. అస్పష్టంగా ఏవేవో మాటలు వినిపించి తల తిప్పి చూసింది.

దీపం వెలుగులో క్రిష్ణ సుత్తితో మొద్దు మీద బెట్టి దేన్నో కొడుతున్నాడు. సత్యం పొయ్యిలో ఎగుస్తున్న నిప్పుల్ని చూస్తూ తిత్తి పిసుకుతున్నాడు.

పున్నమ్మ లేచి కొడుకుల దగ్గరికొచ్చింది. క్రిష్ణ పట్టుకారుతో ఇనుపముక్కను సాగగొడుతున్నాడు. అతని పక్క తుపాకి, దానిపక్క నాలుగైదు సైకిల్ గొట్టా లున్నాయి.

"గిదేం పనిరా కిట్టా" పున్నమ్మ.

"తుపాకే అవ్వా! తుపాకి జేత్తన్న." పని ఆపకుండ ఇనుపముక్కను కొడు తూనే ఉన్నాడు కంకబద్దలాంటి అతని చేయి వేగంగా కదులుతోంది. క్షౌరం లేక చెవుల మీది కంటా పెరిగిన వెంట్రుకల నుండి నల్లటి చెంపల మీద చెమట కారు తోంది సత్యం కండ్లు నిద్రమత్తుతో మూతలు పడుతున్నాయి అతని చిరిగిన లాగంతా తడిసిపోయింది.

పున్నమ్మ నోట మాటరాక కూర్చుండిపోయింది.

ఇనుపముక్క మీద నీల్లు పోసి తుపాకికి ఒక పక్క పెట్టి బెజ్జం గొట్టి అ ముక్కను దాని కతికించి మొలకొట్టాడు.

"తుపాకి జేసి ఏం జేత్తవురా ?" పున్నమ్మ.

"దొరను సంపుత." తల్లివేపు చూడకుండానే అన్నాడు క్రిష్ణ.

పున్నమ్మ క్రిష్ణను ఒళ్ళోకి తీసుకొంది. సత్యం తల్లిని కావలించుకొని– కాసేప టికి నిద్రపోయాడు.

ఆ రాత్రంతా క్రిష్ణ తుపాకి తయారు చేయడం గురించి తల్లికి చెప్పుతూనే ఉన్నాడు. పున్నమ్మ "అద్దురా !" అనలేకపోయింది.

సత్యం నిదురలో కలువరిస్తున్నాడు. తొలికోడి కూసింది. క్రిష్ణ అలా చెప్పు తూనే నోరుతెరిచి నిద్రపోయాడు. మలికోడి కూసింది. పున్నమ్మ లేచి కొడుకు చేసిన తుపాకి చేతిలోనికి తీసుకొని చూసింది. సైకిల్ గొట్టాలు, కర్రముక్క అదేదో పిల్లలు ఆడుకునే కర్ర తుపాకి లాగానే తోచింది ఇంకా దానికి చాలా పనిచేయవలసిఉన్నదని పున్నమ్మకు తెలియదు. తీసి చూరులో పెట్టింది ఆమెకు తుపాకి తుడుస్తున్న నారా యణ కళ్ళల్లో మెదిలాడు. గుబగుబ కండ్లనిండా నీరు నిలిచింది.

× × ×

మిట్ట మధ్యాహ్నం– ఉత్తరకార్తె ఎండ చిటపటలాడిస్తోంది. వెంకట్రావు పెరడి దగ్గర ట్రాక్టర్ గుడగుడలాడుతోంది. తాలూకాకుపోయే రోడ్డు నిర్మానుష్యంగా.

ఉంది. దూరంగా పోలీసు టెంట్‌లో నుండి ఏదో బూతు పాట రేడియోలో నుండి సన్నగా వినిపిస్తుంది. పడమటి వేపు మబ్బు కుదురుకుంటోంది. రోడ్డు పక్కనున్న చింతచెట్టు కొసల్లో ఉన్న సత్యం రెండు వేళ్ళు నోట్లో పెట్టి ఈల గొట్టాడు. ఆ చింతకు వంద గజాల దూరంలోనున్న చింత కొమ్మల్లో నుండి జవాబుగా ఈల విన వచ్చింది.

వెంకట్రావుదొర గట్టయ్య గొడుగు పట్టుకోగా ఏదో మాట్లాడుతూ కిర్రుచెప్పుల మోతతో రోడ్డు మీది నుండి వస్తున్నాడు. రోడ్డు దిగి అడ్డదారిలో ఓ రెండు వందల గజాలు నడిస్తే అతని పెరడు వస్తుంది. ఆ పెరడు మార్గంలోనే ఉన్నాయి రెండు చింతలు. వెంకట్రావు మొదటి చింత దాటి యాభయి గజాలు నడిచాడు.. మొదటిచింతమీదినుండి రెండుసార్లు ఈల వినిపించింది.

"ఎవ్వరా ఈలలు గొట్టేది?" వెంకట్రావు మెడ రిక్కించి అటూ యిటూ చూశాడు.

"పోలీసోల్ల టీకాన్ల నుంచి గావచ్చు బాంచెన్– కుషీలుండి ఎవలో ఈల గొట్టి నట్టున్నది బాంచెన్.." గట్టయ్య..

"మండిపొయ్యె మంగళారతి–పీక్క తింటండ్లు లమ్డికొడుకులు–ఇంకో వారం పదిరోజులు సూసి–ఏడిదాక సల్లబడితే లమ్డికొడుకుల ఎల్ల గొట్టాలె. బారా గట్టిగ– ఏన్నన్న సప్పుడిన బడ్తందా? లమ్డికొడుకులు పత్తకు లేకుంట దెంకపోయిండ్లు"

"మళ్ళింక ఏమొఖం బెట్టుకొని ఊళ్ళెక త్తరు బాంచెన్.. ఊళ్ళెక త్తె సున్నం లకు ఎముక లేకుంట సలుసుక తినరు!" గట్టయ్య.

"ఏదో లమ్డికొడుకులు పిచ్చిలేసినట్టుజేసిరి. పనిజేసుక బతుకుతె కాదన్నా నురా!" దొర.

దొర చింతకింది కొచ్చాడు.

"ఢాం" మ్మని తుపాకి పేలింది. దొర కుడిసేతి మనికట్టుల నుండి దెబ్బ దూసుకుపోయింది. గొడుగు పారేసి గట్టయ్య పరుగందుకున్నడు. దొర నెత్తురు కారే చేతితోనే ముందు కురికిండు.

అయిదు నిమిషాలు చప్పుడేమి లేదు. పడమటి మబ్బు ఉరిమింది.

పోలీసుల బూట్లు టకటక లాడినయ్. పోలీసులు ట్రాక్టరు వెనుక దాక్కున్న దొర దగ్గరి కురికారు, దొర బెదిరే గుండెలతో చింతచెట్టును చూయించిండు. పోలీసులు భయం భయంగా అడుగులో అడుగేసుకుంటూ– చింతమీదికి నాలుగురౌండ్లు కాల్పులు

జరిపారు. సడీసప్పుడు లేదు. చింతకింది కొచ్చారు. కొమ్మల్లోకి భయం భయంగా చూశారు. కొమ్మల చాటుకు తుపాకి పట్టుకొని పదేండ్ల క్రిష్ణ అతని చేతిలో తుపాకి...

ఒక పోలీసు గురిచూసి తుపాకి ఎక్కుబెట్టాడు. అంతలోకే ఎస్. ఐ. పడుతూ లేస్తూ ఉరికొచ్చాడు. ఎక్కుపెట్టిన తుపాకిని దించమన్నాడు.

"దిగిరా! దిగిరాకుంటె సస్తవ్." ఎస్. ఐ. అరిచిండు.

"నేను రాను." క్రిష్ణ అరిచిండు.

"తుపాకి కింద పారేయ్"

"నేను పారేయ"

"సస్తవ్"

క్రిష్ణ కాసేపు మాట్లాడలేదు. ఏమనుకున్నాడో ఏమో? మెల్లెగా కిందికి దిగొచ్చాడు. అతని చేతిలోని తుపాకి గుంజుకున్నారు. అదే తుపాకి చేతులుమారి క్రిష్ణను వంగదీస్తే వెన్నుమీద గుద్దింది. క్రిష్ణ ఏడవలేదు. క్రిష్ణను అరెస్టు చేశారు.

వందగజాల దూరంలోనన్న చింతకింది నుండి ఎనిమిదేండ్ల సత్యం పరుగెత్తుతున్నాడు అతని వెంట ఇద్దరు పోలీసులు పడ్డారు. జింకపిల్లలా సత్యం చేల గట్ల మీది గుండా, పొలాల మధ్య నుండి కొండ వేపుకు పరుగెత్తాడు. పోలీసులు తలలు వేళ్లాడేసుకొని తిరిగివచ్చారు.

సత్యం అట్లా పరుగెత్తినవాడు అటు పోలీసులకు, ఇటు తల్లి పున్నమ్మకు దొరకలేదు. గత మూడేండ్ల నుండి సత్యం కోసం కొండలు కోనలు గాలిస్తూనే ఉన్నారు.

మూడు సంవత్సరాలుగా విచారణ లేకుండా క్రిష్ణ జైల్లో సత్యాన్ని తలచుకుంటూనే గడుపుతున్నాడు.

పున్నమ్మ చిరిగిపోయిన గుడ్డలతో, కంపలా పెరిగిన తలతో, గుడ్డలమూట చంకన బెట్టుకొని దేశం మీద పడి తిరుగుతోంది. కనిపించిన వారినల్లా "మా సత్యం కనిపించిండా?" అని అడుగుతుంది. గొడగాసే పిల్లల్లో, బరువులు మోసే పిల్లల్లో బూట్లు పాలిష్‌చేసే పిల్లల్లో, మోటార్లు తుడిసే పిల్లల్లో, జేబులుగొట్టే పిల్లల్లో, మిల్లుల్లో పనిచేసే పిల్లల్లో, అడుక్కుతినే పిల్లల్లో సత్యం కోసం వెతుకుతుంది. కాని అక్కడెక్కడా ఆమెకు సత్యం కనిపించడు.

సత్యం– పదకొండు సంవత్సరాల సత్యం– తన అన్న విముక్తి కోసం ఏ కొండల్లో తుపాకులు తయారు చేస్తున్నాడో???

(ఆధారం : ఆయుధాల చట్టం కింద అరెస్టు చేయబడి కరీంనగర్ సబ్ జైల్లో వున్న ఒక బాల నేరస్తుడు– అతను తయారుచేసిన తుపాకి..)

సాహిత్య విమర్శ - ప్రసంగ వ్యాసం

(విరసం 7 వ మహాసభలు, తిరుపతి)

సాంస్కృతిక రంగంలో ప్రధాన వైరుధ్యం - పరిష్కార మార్గం

రామకృష్ణ

సమాజంలోని ప్రధాన వైరుధ్యం యొక్క పరిష్కారం పైనే విప్లవ విజయం ఆధారపడి వుంటుంది. ఇది సామాజిక విప్లవ విషయంలో ఎంత సత్యమో, సాంస్కృతిక విప్లవ విషయంలోనూ అంతే సత్యం.

సమాజంలోని భిన్న దశలను పరిశీలిస్తే, ఉత్పత్తి సంబంధాల్లో ఒక దశకు మరో దశకు ఎంత అంతరం వుందో, ఉపరితలంలోను అంతే అంతరం కనబడుతుంది. అంతేకాక సమాజ చారిత్రక పరిణామ క్రమంలో ఒక దశ స్థానే మరొక దశ ఆరంభమైనపుడు, పాత సంస్కృతి స్థానే నూతన సంస్కృతి రూపొందుతుంది. ఇదొక విప్లవాత్మక పరిణామం.

విప్లవ మంటే ఒక వర్గాన్ని బలప్రయోగంతో మరొక వర్గం అధికారం నుంచి తొలగించటం, దాన్ని ప్రతిఫలించే "సాంస్కృతిక విప్లవం" దాన్ననుసరించే వస్తుంది. ఈ రెంటికి గతితార్కిక సంబంధం వుంది.

"కార్మికలోకపు కళ్యాణానికి, శ్రామిక వర్గ సౌభాగ్యానికి" జరుగుతున్న వర్గ పోరాటంలో సాంస్కృతిక సైనికులుగా మన కర్తవ్య మేమిటి ? మనల్ని నడిపించే ప్రాపంచిక దృక్పథం ఏమిటి? సాంస్కృతిక రంగంలో ఏ ప్రధాన వైరుధ్యాన్ని మనం పరిష్కరించాలి ? రాజకీయాలకి, సాహిత్యానికి వున్న సంబంధ మెటువంటిది ?

"ఈనాటి ప్రపంచంలో సంస్కృతి, సాహిత్యం, కళలు అన్నీ నిర్దిష్టమైన వర్గాలకు సంబంధించినవే ! నిర్దిష్టమైన రాజకీయ విధానాలను బలపర్చడానికి వినియోగింప బడుతున్నవే. కళ కళకొరకు, వర్గాతీతమైన కళ, రాజకీయాలకు సంబంధంలేని కళ అంటూ వాస్తవానికి లేదు. శ్రామిక వర్గ సాహిత్యం, కళ మొత్తం శ్రామిక వర్గ ఆశయంలో ఒక భాగం మాత్రమే. లెనిన్ చెప్పినట్లుగా అవి యావత్తు విప్లవ ద చక్రానికి సంబంధించిన వేరు వేరు భాగాలు మాత్రమే." — మావో

"సామాజిక వాస్తవికత పరిణిత రూపమే విప్లవ కవిత్వం. దోపిడీ వర్గాన్ని ఎదుర్కొంటున్న వివిధ ప్రజా ఉద్యమాలను శాస్త్రీయంగా సమర్థించటమే విప్లవ కవుల ప్రథమ కర్తవ్యం. సమాజంలో సామ్యవాద వాస్తవికతా స్పృహకలిగించటమే విప్లవ కవుల ధ్యేయం." —టి.ఎమ్.ఎస్

ఈ సామ్యవాద చైతన్యం రచయితలకు గాలినుంచి వూడిపడదు విప్లవరచయిత మేధస్సుపై ప్రతిఫలించే సమాజ జీవితంనుండే విప్లవ సాహిత్యం పుడుతుంది. వర్గసంఘర్షణ, జాతియపోరాటాల నుంచి మన ఆలోచనలు పుడతాయన్నది మార్క్సిస్ట్ సూత్రం.

విప్లవరచయితలు, కళాకారులు సమాజాన్ని, వర్గసంఘర్షణను అధ్యయనం చెయ్యాలి. ఇందుకుగాను మనదృక్పథం కార్మికవర్గానిది కాబట్టి, కార్మికవర్గ రాజకీయ దృక్పథం విధిగా రచయితలకు వుండితీరాలి. అందుకే సమాజాన్ని అధ్యయనం చెయ్యటంలో విప్లవ రచయితకు తప్పనిసరిగా 'మార్క్సిజం - లెనినిజం' పరిజ్ఞానం వుండాలి. అప్పుడు మాత్రమే 'ఆర్థిక రాజకీయ వ్యవస్థల ప్రతిబింబమే సమకాలీన సంస్కృతి స్వరూపాన్ని నిర్ణయిస్తుం' దనే మౌలిక సత్యాన్ని సరిగా అవగాహన చేసుకోగలం. సమాజంలోని వివిధ వర్గాలను, ఆ సంబంధాలను వాటి వెటి భౌతిక మానసిక రూపాలను అధ్యయనం చెయ్యగలం.

మార్క్సిజం-లెనినిజం అంటే మనదృష్టిలో ప్రజాజీవితంలోనూ, ప్రజాపోరాటాలలోను కీలకపాత్ర వహిస్తూ మంటలతో మాట్లాడించి, రక్తంతో రాగాలాపన చేయించే సజీవమార్క్సిజం. ఈ మార్క్సిజాన్ని అంగీకరించకుండానే, ఎవరైనా మెజారిటీ ప్రజల ప్రయోజనం కోసం రచన చేస్తున్నామంటే అడివిదొంగగా. ఆ రచన పైపైచూపులకు, 'నమూనా అభ్యుదయం'గా కనిపించినా, నిజానికి అది బూర్జువారచన మాత్రమే. అంతిమ సారాంశంలో అది దోపిడీ వర్గ సాహిత్యంలో భాగంమాత్రమే అవుతుంది.

"పీడిత జనజీవితానికి శాస్త్రీయమైన ప్రతిబింబమే విప్లవ కవిత్వం. విప్లవ సిద్ధాంత దృక్పథం లేకుండా విప్లవ కవిత్వం వుండదు. సాంస్కృతిక పోరాటంలో కవులకు విప్లవసిద్ధాంతం మార్గదర్శకంగా వుంటుంది."— టి ఎమ్. ఎస్.

మావో ఏనాన్ ఉపన్యాసాల్లో రచయితలూ, కళాకారులు మార్క్సిజాన్ని అధ్యయనం చెయ్యాలని, మార్క్సిజాన్ని ప్రాపంచిక దృక్పథంగా స్వీకరించాలని చెప్పింది భూస్వామ్యవ్యతిరేక, సామ్రాజ్యవాదవ్యతిరేక నూతన ప్రజాస్వామిక సాంస్కృతిక పోరాటదశలోనే'—అరుణతార

ఈ సిద్ధాంత నిబద్ధత కోల్పోయిన ఫలితంగానే 'అరసం' శవప్రాయమై పోయింది. సమాజంయొక్క సమగ్రరూపం అరసం చిత్రించలేక పోవడానికి ప్రధాన కారణం, ఆ సంఘానికి సామాజిక జీవితం పట్ల గతితార్కిక దృక్పథం లోపించటమే. తెలంగాణా సాయుధ పోరాటానంతరం ఎన్నికల వూబిలో కూరుకుపోయిన కమ్యూనిస్టు పార్టీలో వ్యాపించిన రివిజనిస్టు చీడ అరసం నిర్మాణాన్ని తొలిచేసింది. సామ్రాజ్యవాద వ్యతిరేకత పేరుతో నానాగొతికులను కూడగట్టింది. ఫలితంగా ఆ సంస్థలో శ్రామిక వర్గ వ్యతిరేక ఫ్యూడల్ పెట్టుబడిదారీ శవధోరణులు తలఎత్తాయి యీ ప్రతీప ధోరణులని ఎదిరించడానికే కవి చైతన్యం మార్క్సిస్ట్ సిద్ధాంతాలతో రగిలించబడాలి. అందుకే "నిన్న వదిలిన పోరాటం నేడు అందుకొనక తప్పదు." అందుకొన్న విప్లవకవులు "ప్రజను సాయుధంచేస్తున్న రివల్యూషనరీ నేడు కవి "అని గొంతెత్తి నినదించారు ప్రజల విప్లవ పోరాటాలని శాస్త్రీయదృక్పథంతో విశ్లేషించి సాహిత్యపరంగా స్పష్టంచేశారు తమ రచనలద్వారా బూర్జువా సాహిత్యానికి మరణ శాసనం సిద్ధంచేశారు.

ఏ దశలోనైనా పాలకవర్గ భావాలే ప్రబలమైన ధోరణులుగా వుంటాయి. కారణం ఉత్పత్తి సాధనాలపై పాలకవర్గాలకి గల అదుపే. ఉత్పత్తి సాధనాలపై అదుపు కలిగిన వర్గం తన వర్గ ప్రయోజనాలను పరిరక్షించే సంస్కృతినే పెంచి పోషిస్తుంది. పాలకవర్గ సంస్కృతి ఆ దశలో యావత్సమాజ సంస్కృతిగా చెలామణి అవుతుంది. ఆర్థికవ్యవస్థ పునాదిలాంటిది అయితే, రాజకీయాలు, మతం, కళలూ ఆ పునాదిపై లేచే ఉపరితల కట్టడం లాంటివి. దోపిడీ ఆర్థిక సంబంధాలు ఆధార పీఠంగా వున్న బూర్జువా సమాజపు ఉపరితలంలోని సంస్కృతిని మార్చే ప్రయత్నం చేయకపోతే, ఆ మేరకు ప్రజల భావాలని విప్లవీకరించకపోతే, సోషలిస్టు చైతన్యం శక్తి పుంజుకోలేకపోతుంది. ఫలితంగా ఏ ప్రయోజనాల కోసం సాంస్కృతికరంగంలో ఉద్యమించాలనుకుంటున్నామో, ఆ ప్రయత్నాలు విఫలమైపోతాయి. ఉపరితల నిర్మాణ రంగంలో భావ విప్లవాన్ని ముందుకు తీసుకుపోవడం, దేశంలో కొనసాగాల్సిన "జనతా ప్రజాతంత్ర విప్లవం" లో పాల్గొనే ప్రజల భావాలను విప్లవీకరించేందుకే. "రాజకీయాలు, మతం, కళలూ– వీటి నుంచి పుట్టిన అనేక విషయాలు మూల ఆర్థిక శక్తుల్లోని ఘర్షణను అణచివేస్తున్నప్పుడు, ఆటంకపరుస్తున్నప్పుడు, ప్రధాన పోరాటం ఉపరితల నిర్మాణం మీదే చేయాలి. ఉపరితల నిర్మాణాన్ని విప్లవీకరించాలి."

— టి. ఎమ్. ఎస్.

అందుకే మనకు విప్లవ సిద్ధాంత నిబద్ధత వుండాలి.

"రచయితలూ, కళాకారులు రచనా సృష్టిని, కళా సృష్టిని అధ్యయనం చెయ్యాలి. మార్క్సిజం లెనినిజాన్ని అధ్యయనం చెయ్యాలి.... ఆ తర్వాతనే మనకు

పుష్టికరమైనటువంటి, సరియైన దృక్పథం కలిగినటువంటి సాహిత్యం, కళలూ లక్ష్యమవుతాయి." —మావో

ఈనాటి సాంస్కృతిక రంగంలోని ప్రధాన వైరుధ్యం ఏమిటో పరిశీలించి, పరిష్కరించటం ద్వారానే విప్లవ సంస్కృతీ విజయం ఆధారపడి వుంది.

ఈనాడు సాహిత్యంలోని అభివృద్ధి నిరోధక ఫ్యూడల్ పెట్టుబడిదారీ వర్గ సాహిత్యానికి నూతన ప్రజాతంత్ర విప్లవ సాహిత్యానికి మధ్యనున్న వైరుధ్యమే ప్రధాన వైరుధ్యం.

సాంస్కృతిక రంగంలోని యీ విప్లవ ప్రతీఘాతుక ధోరణులను దోపిడీ పాలక వర్గాలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో నడిపే నకిలీ సాహితీ సంస్కృతి సంస్థల ద్వారా, రేడియో, సినిమా, టీవీ, పత్రికల ద్వారా ప్రచారం చేస్తున్నాయి. ఈ సంస్కృతిలో అంతిమంగా కూలిపోనున్న సామ్రాజ్యవాద సంస్కృతితో బాటు క్షీణిస్తున్న ఫ్యూడల్ సంస్కృతి కూడా వుంటుంది. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న దోపిడీ సంస్కృతి విలువలివి. ఈ సంస్కృతి శ్రామిక వర్గ వ్యతిరేకం. దీనికి వ్యతిరేకంగా నూతన ప్రజాతంత్ర సంస్కృతిని ప్రచారం చేయటమే మన కర్తవ్యం. ఇందుకోసం గత చరిత్రను, రైతాంగ పోరాటాలను, పోరాట సాహితీ-సంస్కృతులను అధ్యయనం చెయ్యాలి. గ్రామాలలో భూసంబంధాల గురించి మార్క్సిస్టు వర్గీకరణ ప్రకారం పరిశీలించి అధ్యయనం చెయ్యాలి. సమాజాన్ని గతి తార్కిక చారిత్రక భౌతిక దృష్టితో పరిశీలించి, విశ్లేషించి, విప్లవ పరిణామాలను గ్రహించ గలగాలి. ఇందుకై మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానం మార్గదర్శకంగా వుండాలి. "పాలసీలో పొరబడకుండా వుండాలంటే, ఎవరైనా విప్లవ వాదిగా వుండాలి గానీ, సంస్కరణ వాదిగా కాదు." – స్టాలిన్

1930మార్చిలో షాంఘైలో చైనావామపక్షరచయితల సంఘం ఏర్పడింది దీనిలో లూసన్, మావోటున్‌లతో సహా యాభైకి పైగా విప్లవ రచయితలు సభ్యులుగా వుండేవారు. "శ్రామిక ప్రజల విమోచనానికి" తోడ్పడటం విద్యుక్త ధర్మంగా, "సిద్ధాంత కార్యక్రమం" గా రూపొందించబడి, ఆమోదింపబడింది. చైనా కమ్యూనిస్టు పార్టీ నడిపిన ఉద్యమంలో రచయితల సంఘం పాల్గొనింది. కళలూ, సాహిత్యం గురించి, సాహిత్యంలోని ప్రధాన వైరుధ్య పరిష్కార మార్గం గురించిన సరియైన దృక్పథం కోసం మార్క్సిస్టు సిద్ధాంతాల అధ్యయనం కోసం "స్టడీ సర్కిల్స్" ఏర్పడ్డాయి.

రచయితలకి మార్క్సిస్ట్ పరిజ్ఞానం వుండాల్సిన ఆవశ్యకతని మావోటుస్ వివరించారు.

"శ్రామికవర్గంనుంచే వచ్చే రచయిత అయినా, మార్క్సిజం-లెనినిజం అధ్యయనం చెయ్యక, గతితార్కిక సూత్రాలను సమాజపరిశీలనకు సక్రమంగా అన్వయించక పోయినట్టయితే.అతని రచనలు సిద్ధాంత రీత్యా ఉన్నత ప్రమాణాలని సాధించలేవు. సమస్యల చర్చ సమాజగత వైరుధ్యాల లోతులకిపోదు. అటువంటి రచన అసలైన వైరుధ్యానికి అప్రధాన వైరుధ్యానికి మధ్య విచక్షణ చేయదు. వైరుధ్యాలలోని విభిన్నాంశాల ఐక్యతను, సంఘర్షణను ఆట్టిరచన స్పష్టంచేయదు."

— మావోటుస్

ఇదే సమస్యను పరిశీలిస్తూ కొడవటిగంటి కుటుంబరావు ఒకసారి "పీడిత వర్గ సంస్కృతి ఎంతైనా అవసరం. దానికి విరుద్ధంగా వుండే సంస్కృతిని పూర్తిగా నరికి పారెయ్యాలి అందుకు మార్క్సిజం-లెనినిజం మావో ఆలోచనా విధానం తప్ప మరో సాధనం లేదు. ఇదే ప్రపంచమంతటా ఒక నూతన యుగాన్ని స్థాపించ గలది. భారతీయ సంస్కృతిగా చలామణి అవుతున్న యీ కీకారణ్యంపోయి, ప్రొలిటేరియన్ సంస్కృతి అనే నందనవనం రావాలి" అని ప్రస్తావించారు.

కాబట్టి ప్రస్తుత సమాజ ఉపరితలంలోని అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా మనం సాగించే భావ విప్లవ పోరాట లక్ష్యం నూతన ప్రజా స్వామిక సమాజ అవతరణకు అనుకూలమైన రంగాన్ని సిద్ధం చేయటానికే.

"శ్రామికవర్గ విముక్తి లక్ష్యం మినహాయించిన నాడు విప్లవ రచయితల సంఘం అస్తిత్వానికే అర్థం లేదు." —అల

ఈ లక్ష్యసాధన కోసం సాగే బాటలో ఒక్కోసారి అడ్డంకిగా మారే నిత్య జీవితంలో మనల్ని వెంటాడే మధ్యతరగతి భావాలు, అన్యవర్గధోరణులపై సదా అంతర్గతంగానూ, బహిరంగంగాను జరపాల్సిన పోరాటానికి మనచేతిలోని సైద్ధాంతిక ఆయుధం "మావో ఆలోచనా విధానం."

ప్రజాపోరాటాలు వెల్లువగా పెల్లుబుకుతున్న సమయంలో కార్మికవర్గ సంస్కృతిని వ్యతిరేకించే వర్గాల వ్యతిరేకతను ఉద్యమం ద్వారానే ఎదుర్కోగలం. ఉద్యమ క్రమంలో శ్రామికవర్గ మిత్రపక్షాలను కలుపు కొచ్చేందుకు విప్లవకర సాంస్కృతిక ఐక్య సంఘటన రూపొందుతుంది. సాంస్కృతిక రంగంలోని యీ సంఘటన బయట రాజకీయ రంగంలోని పోరాట అభివృద్ధి ఫలితాలనుబట్టి వుంటుంది. అంతేకాని కొంతమంది స్వీయమానసిక ఆకాంక్షలు యీ పరిణామాన్ని కొనిరాలేవు. ప్రపం

చంలో గడిచిన అన్ని విప్లవాలలో వామపక్ష రచయితలు మార్క్సిజాన్ని తమ దృష్టి కోణంగా స్వీకరించిన కారణ మేమంటే, మానవజాతి చారిత్రక అభివృద్ధిని నిర్ణయించే సామాజిక సూత్రాలను మొట్టమొదటిసారిగా మార్క్సిజమే వెలుగులోకి తెచ్చింది. ఆ మార్గదర్శకత్వంలో సాగారు కాబట్టే గోర్కీ, లూసన్, సుబ్బారావు పాణిగ్రాహిలు ప్రపంచ సాహిత్య ఆకాశంలో అరుణతారకలుగా వెలుగొందుతున్నారు.

"ఈ యుగపు మేధస్సు, గౌరవము, ఆత్మ అయిన కమ్యూనిస్టు (బోల్షివిక్) పార్టీతో సంబంధం పెట్టుకోబట్టే, గోర్కీ సోవియట్ సాహిత్యంలో మొట్టమొదటి రచయితగా నిలబడ్డాడు. పెట్టుబడిదారీ విధానాన్ని నిర్దయగా బహిర్గతం చేసిన ఆయన రచనల అమోఘశక్తి ఆయన సాహిత్యానికి ఉన్నతస్థానాన్ని కల్పించింది"

— వ్లాడిమిర్ స్కెర్బినా

"శ్రామిక వర్గ రాజకీయ మహోద్యమానికి సారథిలాంటి పార్టీ యంత్రాంగంలో సాహిత్యం ఒక సీలగానో, మరగానో వుండి శ్రామికోద్యమ అంతర్భాగమై పోకతప్పదని" లెనిన్ ఏనాడో హెచ్చరించారు. రాజకీయ స్పర్శ లేకుండా కళకు అస్తిత్వమే లేదని ఏనాడో ఋజువయి పోయింది. అందుకే విప్లవ కళలు విప్లవ రాజకీయాల్లో భాగం.

"విప్లవ ధర్మం కోసం పోరాడే శ్రామిక చైతన్య శక్తికి సాహిత్యం బాసట కావాలని విప్లవ రచయితల సంఘం విశ్వసిస్తుంది. పీడిత వర్గ చైతన్యం కొరకు కళలూ, సాహిత్యం సృష్టించాలనే ధ్యేయంతోనే వి.ర.సం. పుట్టింది" — టి.ఎమ్.ఎస్.

అందులో భాగంగానే నేటి యుగ స్వభావాన్ని అర్థం చేసుకోవటానికి, పరిశోధించడానికీ, సాంస్కృతిక రంగానికి సృజనాత్మకంగా అన్వయించి ఉద్యమించటానికి మార్క్సిజం – లెనినిజాన్ని శాస్త్రంగానే కాక శస్త్రంగా కూడా విరసం స్వీకరించింది.

"విశాల ప్రాతిపదిక అనే వంచనాపూర్వకమైన నినాదంతో వర్గదృక్పథాన్ని, మార్క్సిస్ట్ అవగాహననూ జాతీయవాదంతోటి, సాంప్రదాయ పరత్వంతోటి అనుబంధించి వేసింది అరసం" — కె. వి. ఆర్.

మార్క్సిజాన్ని జడాత్మకంగా మార్చిన ద్రోహపూరిత సంఘాలలోగాని, మార్క్సిస్ట్ తాత్విక దృక్పథంలేని ఏసంస్థలో పడితే దానిలోగాని చేరి విప్లవాత్మక రచనలు చేయాలనుకోవటం "కసాయివాడు జీవకారుణ్యం మీద సెమినార్ పెడితే, భూతదయ కలవాళ్ళందరూ ఉరికి" నట్లే అవుతుంది.

"నశించిపోతున్న పెట్టుబడిదారీ విధానాలకు, అభివృద్ధి చెందుతున్న సోషలిస్టు విధానాలకు ఘర్షణజరుగు తున్నసమయాన, రచయితలు 'పెటీబూర్జువా యిండి విడ్యువలిస్ట్‌ధోరణు' ల నుంచి బయటపడి గతితార్కిక భౌతికవాదదృక్పథంతో వర్గ సంఘర్షణను విశ్లేషించాల్సుంటుంది."

—'విరసంలో మార్క్సిస్టు వ్యతిరేక ధోరణులు ప్రతిఘటించండి'

కారల్ మార్క్స్ స్వేచ్ఛా వ్యాపారదశలో వున్న పెట్టుబడిదారీ సమాజాన్ని అత్యంత సూక్ష్మంగా పరిశీలించి, అందులో వున్న అంతర్గత వైరుధ్యాల ఫలితంగా అది నశించి పోతుందని చెప్పాడు. ప్రకృతి, మానవ సమాజం నిర్దిష్టమైన సూత్రాలకు అనుగుణ్యంగా ఒక దశ నుండి మరో దశకు పరిణామం చెందుతాయనేది మార్క్స్ నిరూపించాడు. దాన్నే మనం మార్క్సిజం అంటున్నాం. మరణశయ్యపై వున్న పెట్టుబడిదారీ విధానంగా సామ్రాజ్యవాదాన్ని నిర్వచించి, సామ్రాజ్యవాద కాలాన్ని విప్లవాలు ఆసన్నమైన కాలంగా లెనిన్ పసిగట్టాడు. సామ్రాజ్యవాద యుగానికి చెందిన మార్క్సిజాన్ని మార్క్సిజం - లెనినిజం అంటున్నాం. నేడు సామ్రాజ్యవాదం అంతిమంగా కూలిపోతున్న యుగంగాను, విప్లవాలు అనివార్యంగా విజయవంతమయ్యే యుగంగాను మావో నిర్వచించాడు. ఈ యుగంలో ఉత్పన్నమైన సమస్యలన్నింటినీ పరిశీలించిన మార్క్సిజాన్ని, అంటే సామ్రాజ్యవాదం అంతిమంగా కూలిపోయే యుగానికి సంబంధించిన మార్క్సిజాన్ని మార్క్సిజం లెనినిజం - మావో ఆలోచనావిధానంగా పిలుస్తున్నాం.

"సామ్రాజ్యవాద కాలంలో మార్క్సిజం - లెనినిజాన్ని ఆమోదించనివాడు ఎలా మార్క్సిస్టు కాజాలడో, సామ్రాజ్యవాదం అంతిమంగా కూలిపోయే యీ యుగంలో "మార్క్సిజం - లెనినిజం - మావో ఆలోచనా విధానాన్ని" ఆమోదించని వాడు మార్క్సిస్టు లెనినిస్టు కాజాలడు.

ఈ అవగాహన కొరవడిన రచయిత ఎలా విప్లవ రచయిత కాడో, ఈ జీవధాతువులేని సంఘం విప్లవ రచయితల సంఘం కాలేదు. ఫలితంగా ఉపరితలంలోని ఏ శ్రామిక వర్గేతర భావజాలాన్ని నిర్మూలించాలను కొంటామో, దానికే భావదాసుల కావాల్సి వస్తుంది.

రాజకీయ రంగంలోని సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక, రివిజనిస్టు వ్యతిరేక పోరాటానికి మార్క్సిజం - లెనినిజం - మావో ఆలోచనా విధానం రాజకీయ పునాదిగా వున్నంతకాలం, ఆ పోరాటాలని ప్రతిఫలించే సాంస్కృతిక రంగానికి మావో ఆలోచనా విధానం తాత్విక మార్గ దర్శకత్వంగా అనివార్యంగా వుంటుంది

అరసం గుణపాఠాలు కొన్ని

(పత్రాలు - భాగాలు)

కె. వి. ఆర్.

అభ్యుదయ రచయితల సంఘం దాని పత్రిక అభ్యుదయ నిర్వహణలో 1946 ప్రాంతంలోనే పొడసూప ప్రారంభించిన వర్గసామరస్య ధోరణిని అప్పటి పార్టీలో అరసం, ప్రజానాట్యమండలి వంటి సాహిత్య సాంస్కృతిక సంస్థలకు మార్గదర్శకుడుగా వ్యవహరించిన మద్దుకూరి చంద్రశేఖరరావు (చంద్రం), అప్పటి రాష్ట్రకమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్యలు హెచ్చరిస్తూనే వచ్చారు

"సంయుక్త సంఘటన" పేరుతో అరసం వర్గ దృక్పథంలేని "విశాలవేదికగా" మార్చాలని ప్రయత్నించడం, అప్పటి అరసం కార్యదర్శి చదలవాడ పిచ్చయ్య ప్రయత్నాలను యీ ఇద్దరూ తీవ్రంగా గర్హించారు.

1947లో మద్రాసులో జరిగిన అరసం మహాసభ విశేషాలు పరిశీలిస్తే యీ విషయాలు తెలుస్తాయి. చిత్రకళా ప్రదర్శనకు ప్రారంభకులుగా వి. ఆర్ చిత్రను పిలిచారు ఆయన ప్రకాశం పంతులు అనుయాయులు అట్లా పిలవడం మహాసభకు "అధికారవాసన" వేస్తుందని చంద్రం పిచ్చయ్యను హెచ్చరించారు. (8 -47) సభలో కొత్త రచయితల పాటలకు ఎక్కువ అవకాశం యిచ్చి, ఉపన్యాసాల్లోకూడా "అభ్యుదయ పంథా (ప్రజల విప్లవ పంథా)" ద్యోతక మయ్యేలా చూడండని చెప్పారు మహాసభ కార్యక్రమం చూస్తే "విభిన్న దృక్పథాల పేర్లు" హెచ్చుగా వుండి "మన వాళ్ళ పేర్లే" లేకపోవడం పెద్ద లోపమని చూపారు. (1 -1 47) ఎందరెందరో ఉపన్యాసకుల్ని పెట్టడం వల్ల "సభ కేవలం ప్లాట్‌ఫారముగా తయారు కావచ్చునన్నారు కూడా." సభ జరిగిన తర్వాత కూడా పార్టీ సభ్యులు, సానుభూతి

"గతితార్కిక భౌతిక వాదాన్ని, చారిత్రక భౌతికవాదాన్ని అధ్యయనం చేస్తూ భావవాదాన్ని, అభిభౌతిక వాదాన్ని ఎదిరించాలి రాజకీయ విప్లవాత్మకత గల వస్తువు సరళమూ, కళాత్మకమూ, అయిన రూపం కలిగి, సుసంపన్నమైన వైవిధ్యతగల కళలనూ సాహిత్యాన్ని సృష్టించడానికి కృషిచేయాలి మార్క్సిజం-లెనిని జం-మావో ఆలోచనా విధానం వెలుగులో సాగే సాంస్కృతిక ఉద్యమం,సంస్కృతినిర్మాణంలో ఒక ఉధృతమైన సృజనాత్మక వెల్లువను తీసుకరావాలి."

పరులూ, తదితరులూ తనతో చెప్పినదాన్ని బట్టి చంద్రం ఆ సభ గురించి యిలా రాసారు.

"ఆంధ్ర సారస్వత రంగంలోనూ, కళలలోనూ పరిచయమున్న వారిని సమీకరించడంలో, ముఖ్యంగా మన రాజకీయాలకు ఏమీ సంబంధం లేని మధ్యతరగతి మేధావులను, రచయితలను, నటులను ఒకేచోట చేర్చడంలో మహాసభ పూర్తిగా జయం పొందింది. ప్లాట్‌ఫారంగా, సాధ్యమైనంత విశాలమైనదిగా అభివృద్ధి చెందింది. కాని మహాసభల నుంచి "ప్రత్యేకత" ను ఆశించేవారికి దీనిలో కూడా లోటు కనిపించింది రఘుపతిగారు "అది మనసభలాగా వుండనే లేదండి" అన్నారు. ఇతరులకు కోపం వస్తుందేమోనని మన దృక్పథాన్ని తెలియజేయడానికే జంకడం సరికాదన్నారు."

ఆ సభలో ఆకుకు అందని పోకకు పొందని విశ్లేషణ లేని ఉపన్యాసాలు జరిగాయి. పూర్తిగా "రియాక్షనరీ" అయిన నారాయణాచార్యులు (పుట్టపర్తి?), విశ్వనాథ సత్యనారాయణలు ప్రజల వద్దకు పోవడానికి తమకు మరే ప్లాటుఫారం లేక అరసం వేదికను వాడుకున్నారని నార్ల అన్నాడు. ఆంధ్రప్రభ సంపాదకీయంలోనూ ఆ భావాన్నే వ్యక్తం చేసాడు. మద్రాసు అరసం మహాసభ వేదిక "సవ్య సాహిత్య ప్లాట్‌ఫారం"గా మాత్రమే వుండి "ప్రజా దృక్పథాన్నుంచి తెనుగు సాహిత్యాన్ని" దాని సందేశాన్ని అందించజాలక పోయిందని చంద్రం తేల్చి చెప్పారు.

తెలంగాణాలో అరెస్టయిన వట్టికోట ఆళ్వారుస్వామి రచయితగా అరెస్టయ్యాడా లేక రాజకీయ కార్యకర్తగానా అని మహాసభాధ్యక్షుడు లేవదీసిన టెక్నికల్ అభ్యంతరం వల్ల, అరెస్టు నిరసన తీర్మానం ఉపసంహరించుకోవలసి వచ్చింది. అరెస్టు చేశారనడానికి రుజువేదని అధ్యక్షుడు పి. వి. రాజమన్నారు ప్రశ్నించారు. "దీనివల్ల మనం ఒకటి నేర్చుకోవాలి. కమ్యూనిస్టు వాసన ఉందనే ఎదుటిపక్షం వాదనకు జంకి, బూర్జువా వాసనలకు లొంగిపోరాదు." (చంద్రం)

"దేశభక్తి, అహంకారంలేని జాతీయత దృష్టిలో వుంచుకొని ప్రత్యేక ఉద్యమంగా అభ్యుదయ రచయితల సంఘాన్ని పెంపొందించాలి. దీనికి ప్రజలు పునాదిగా వుండాలి. ప్రజా హృదయంలోని కష్టాలను చైతన్యాన్ని ప్రతిబింబించే రచనలకు రచయితలకు ప్రోత్సాహమివ్వాలి అలాంటి రచనలే ఈ ఉద్యమానికి ఆయుధాలు. రచయితలే సైనికులు, ఈ సంగతి మరచిపోతే పెద్దవాళ్ళను చూసి పీటవేయ పడుతుంది."

× × ×

"అభ్యుదయ సంచికలమీద విమర్శ" అనే శీర్షికతో సుందరయ్య రాసిన ఉత్తరం ముఖ్యమైన వ్యాఖ్యలను మాత్రమే వుదహరిస్తున్నాం.

I. జీవిత చరిత్రలు

ఆంధ్ర సాహిత్యకారులు — మల్లంపల్లి, చెళ్ళపిళ్ళ, గురజాడ, దేవులపల్లి, రాజమన్నార్, జీవిత చరిత్రలు ప్రకటించారు. సరే, ఏ ఒక్కరి జీవిత చరిత్రలోను ఆయన వ్రాసిన పుస్తకాలు, ఏ రీతిగ ప్రజల జీవితాన్ని ప్రతిబింబిస్తున్నాయి? ఏ రీతిగ ప్రజల జీవితంలో మార్పులు అభివృద్ధి దాయకంగా తీసుకు రావాలని ప్రబోధిస్తున్నాయి - దీనిని గూర్చి విమర్శనేలేదు. వీరి రచనలలోని లోట్లు చూపించుటలేదు ఈ రకపు జీవిత చరిత్రలు వ్యక్తినే ప్రధానంగా చూపెట్టేవి. ఎక్కువ ప్రయోజనకరాలు కావు ప్రజలను రచయితలను తమ కర్తవ్యాన్ని నెరవేర్చడానికి. సమాజం మార్పు చేయడానికి, సమిష్టిగా కృషి చేయడానికి ప్రోద్బలమివ్వవు. దారిజూపవు. ఉదాహరణకు. చెళ్ళపిళ్ళ కవి గ్రంథాలు" ప్రజల జీవితాన్ని మార్పు చేయడానికి ఎంతవరకు ప్రోత్సహించాయి? ఎంతవరకు కృతిభర్తల పొగడ్తలకు, వారిని సంతృప్తి పరచడానికి మాత్రం పనికి వచ్చాయి? అనే విషయం మీద జీవిత చరిత్ర నుండి మనం తెలుసుకోలేదు విద్యనుగురించి ఆయన వ్యాసంలోని ఈ కింది భావం కారణం ఏ అభ్యుదయ రచయితా వుదహరించవలసిన భావం కాదు. "వ్యవహారిక భాషకు లోయరు క్లాసులోనైనా పెట్టడానికి అభ్యనుజ్ఞ ఇస్తుందని నేను ఆశిస్తున్నాను. పూర్వంకంటే నాన్ బ్రాహ్మిన్ విద్యార్థులు ఎక్కువగా పాఠశాలలో చదివే యీ కాలానికి ఈ అభ్యనుజ్ఞ చాల ఉపకారకం.

దేవులపల్లి కృష్ణశాస్త్రి గురించి అనవసర పొగడ్తలతో రాసిన జీవిత చరిత్ర విషయం - ఆయన మన సారస్వతానికి నిజంగా చేసిన సేవ యేమిటి? అందులో ఎంతవరకు అభ్యుదయకరమైనది, ఎంతవరకు పాత భావాలను ప్రతిబింబించేది లేదా నిరుపయోగమయినవి తెలియచేయడం లేదు. నేటి పిఠాపురం మహారాజు పట్టం గట్టిన కృష్ణశాస్త్రి తండ్రి గురించి అభ్యుదయ పత్రికలో ఒక పార్టీ సభ్యుడు రాయ గూడని వాక్యాలు వర్ణనలు - ఎన్నో వున్నాయి. ప్రజా పీడకులైన జమీందారు పెత్తనం వారి కుటుంబాస్తి నిలబెట్టడం "ప్రజలు అనవమానపడ "వలసినవే గాని ప్రజలను ఆకర్షించేవికావు.

దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు ఇట్టి జమీందారీ వాతావరణంలో పెరిగినా ప్రజల కోసం రచనలు ప్రజల జీవితంలో తీవ్ర మార్పులు తేవడానికి కృషిచేస్తే దానిని ముందుకు తీసుకురావాలి. "మూడు యుగాలకూ మూడు తరాలకూ ప్రతినిధి" అభ్యుదయ కవి కావాలడు. కొన్ని అసందర్భ విషయాలు కూడ ఉన్నాయి. ఉదాహరణకు "భార్య జబ్బు ఎంతకు తగ్గలేదు, 1922 లో ఆమె కాలధర్మం చెందింది.

దీంతో శాస్త్రిగారి హృదయం చితికిపోయింది. పిఠాపురంలో 1922 జూన్ లోనే ఉపాధ్యాయ పదవి ఇచ్చారు. ఆ రోజుల్లోనే కృష్ణశాస్త్రిగారు ద్వితీయ వివాహం చేసుకున్నారు. ఈ రెండు ఎంత పరస్పర విరుద్ధమో ఆలోచించండి. ఇటువంటి జీవిత విషయాలు కవిని మనముందు గొప్పచేయవు. పైగా ప్రజలకు ఒక ఆదర్శం చూపెట్టవు. అర్థంకాని అసంపర్క అతియోశక్తి వ్రాతల క్రింద తయారవుతాయి.

2. సారస్వత సమీక్ష వ్యాసాలు

శ్రీ పాద గోపాలకృష్ణమూర్తి వ్యాసాలు "తెలుగు ఏకాంకిక", "నాటక ప్రదర్శనం శిల్పం" అనే వ్యాసాలు రసదృష్టితోనే వ్రాయబడ్డాయి గాని ప్రజా జీవితాన్ని మార్పు చేయడంలో ఎంతవరకు తోడ్పడుతాయనే దృష్టితో విమర్శన చేయబడ లేదు.

చంద్రం వ్యాసం "ఆంధ్ర సాహిత్యంలో కొత్త పోకడలు" అచ్చటచ్చట, మార్క్సిస్టు దృక్పథాన్ని Over simplify చేశారు. ప్రపంచ యుద్ధం కారణంగా మన నాయకుల చూపు ప్రాచీన ఔన్నత్యం వైపు మరలిందన్నారు చంద్రం. నిజానికి మనదేశంలో బూర్జువా సమాజ నిర్మాణం, బూర్జువా నాగరికత ఆరంభమైంది ఇంగ్లీషు సామ్రాజ్యవాదుల పెత్తనం కిందే. అంతక్రితం వుండిన స్వయంపోషక గ్రామ ఆర్థిక విధానం విచ్ఛిన్నమైంది. రాజకీయ జీవితంలో కొత్త పోకడలు వచ్చాయి. స్వాతంత్ర్య భావాలు వెల్లిరిసి సామ్రాజ్యవాదులతో ఘర్షణ హెచ్చి, వారికి వ్యతిరేకంగా జాతీయాభిమానాన్ని ప్రేరేపించేందుకు పాత ఔన్నత్యాన్ని గుర్తుతెచ్చే సాహిత్యం వచ్చింది. "అంతేగాని, పెట్టుబడిదారీ నాగరికతపై మోజు తగ్గి పాతకాలపు పద్ధతిలో మార్గమనుకొని కాదు." "జాతీయోద్యమం తాత్కాలికంగా స్తంభించి (Sic) పోవటం వల్ల, మన కవులలో వెనుకచూపు వచ్చిందనీ పాత ఛాందసపు ఆచారాదులను సమర్థించడానికే వెళ్లారనీ, తమ ఆశయాలు నెరవేరకపోవడంతో కృష్ణశాస్త్రి విషాద నాటికలకు, చలం అరాచక తిరుగుబాటులకు దారితీసిందనడం, ఒకరీతిగా వారి వ్రాతలకు చారిత్రక సమర్థన చేయడమే అవుతుంది." నిజానికి, జాతీయోద్యమం ప్రబలేప్పుడే సాహితీ సమితి వచ్చింది. భావకవిత్వం వచ్చింది. విశ్వనాథ, రాయప్రోలు, శివశంకర శాస్త్రి, దీక్షితుల వంటి వారి భావపరమైన వెనకచూపుకి కారణం, జాతీయోద్యమ తాత్కాలిక విఫలత కాదు "ప్రజల పురోభివృద్ధికి తమ రచనలు తోడ్పాడాలనే స్పష్టమయిన ఆశయం లేకపోబట్టే పురోభివృద్ధి అంటే ఏమిటో స్పష్టమయిన ధోరణి లేకపోబట్టే వీరి రచనలు కూడ మధ్యతరగతి ప్రజలకు సామాన్యమైన ఊగిసలాటతో వెనుక ముందులలో సాగాయి." అంటే, రచయితల వర్గ స్వభావాన్ని వర్గ ఆశయాలనూ గీటురాయిగా తీసుకురావాలన్న మాట.

త్రిపురనేని 'ఖూనీ' 'శంబుక వధ'లు ఆరోజులలోనిదురాచారాల్ని ఎత్తిచూపుతూ వ్రాసిన అభ్యుదయ రచనలనీ, అయితే ముద్దుకృష్ణ 'అశోకం' చలం 'సావిత్రి' "స్వేచ్ఛాప్రేమను బోధించేవి" అనీ సుందరయ్య వేరుచేసి చూపెట్టారు. పురాణాల మూఢవిశ్వాసాలను తొలగించే" తిరుగబాటుదారుల కృషి" గా ఈ రెండవ జాతి రచనలను ప్రశంసించడం "పూర్తి పొరపాటు" ఎందుకనంటే "ఈ వ్రాతలు మధ్య తరగతి (పెటీబూర్జువా) అరాచకభావాల ప్రతిబింబమే తప్ప మరేమీ కావు"

భావానికీ భాషకూ మధ్య యాంత్రికంగా విభజన చేసిన చంద్రంను తప్పు బడుతూ, రచనా నైపుణ్యం శిల్పం దృష్ట్యా చలం రచనలు తెలుగు కథలను ఒక కొత్తస్థాయికి తీసుకుపోయిన మాట నిజమే అయినా, భావాన్ని చూడందే దాని అభ్యుదయ శీలాన్ని గమనించందే ప్రశంసించటం తగదన్నారు. "విషయం అభివృద్ధి నిరోధకమయినప్పుడు, దీనిలోని లోపాన్ని భాష కట్టపెట్టలేదు. భాషాశక్తి అలోపాన్ని అభివృద్ధి నిరోధకత్వాన్ని మరింత వ్యాపింప జేస్తుందిగాని మరేమీకాదు"

ఆంధ్రభాషోత్పత్తి, వాఙ్మయ చరిత్ర మీద" అభ్యుదయ"లో వెలువడిన కోరాడ, పంచాగ్నుల, చెరుకూరి, సిడదవోలు వగైరాల వ్యాసాలు "కేవలం భాషా కాల చరిత్ర, శైలి, భాషా స్వరూప చరిత్రలాగ వుందిగానీ ఆయాకాలాలలో ప్రజల జీవితాన్ని ప్రతిబింబించే విషయంలో, వానిస్థానమేమిటో వ్రాయలేదు" శివయ్యగారు భాషాపుట్టు పూర్వోత్తరాలను గురించి వ్రాసిన వ్యాసంసైతం, మానవుడు సంఘజీవనానికి అలవాటు పడిన కొద్దీ, బయలుదేరింది అనే మార్క్సిస్టు వాదాన్ని వివరించటంలో సమస్యను తేలికచేసి over simplify చెయ్యడం జరిగింది.

4. గ్రంథసమీక్షలు :-

'పరివర్తన' నాటికా ప్రదర్శనం" నేటి పరిస్థితులలో ఆంధ్రప్రజానాట్యమండలి ముఖ్యంగా కమ్యునిస్టు నాట్యకారులు వేయాలిసినది మాత్రంకాదు. పెట్టుబడి దారి కుటుంబాలనుంచి ఒకరిద్దరు కష్టజీవుల తరఫున నిలవవచ్చుగాని ఒక రచనలో ఒక వర్గాన్ని చిత్రిస్తూ ఉన్నప్పుడు దానికి సహజమయిన పాత్రలను తీసుకోవలె. అది చేయకపోతే చదువరులు ఆ వ్యక్తి అపురూపమయినవ్యక్తి అనుకోక పెట్టుబడిదారీ కుటుంబాలలో కూడ మంచివారుంటారులే అనే ధోరణి కనిపిస్తుంది ఇది వాస్తవ జీవితానికి దూరం. కష్టజీవుల పోరాటాన్ని నిశితమొనర్చేదికాదు."

'అపనింద' నాటకం గురించి "ఆధునిక వైద్యంకంటె ఆయుర్వేదమే మెరుగనే విసుసు అభ్యుదయ నాటకంలో ఉండగూడదు. దాన్ని మొత్తంగా చులకన చెయ్య

డం తప్పు. ఈ నాటకం మధ్యతరగతి ప్రజలకోసం ఉద్దేశింప బడిందని అన్నారు. "మధ్యతరగతి ప్రజలవారు [వారికి?-సం.] ప్రత్యేకంగా ఒక వాఙ్మయముందనడంలో అర్థములేదు. మధ్యతరగతి ప్రజల జీవిత పరిస్థితులకు, వారు దానిని బాగుచేసుకో డానికి ఏరీతిగా కృషిచేస్తూ ఉంటే, వ్రాసే ఆ రచనలు కార్మిక కర్షకులను కూడ ఆకర్షిస్తాయి. ఎందుకంటే నేడు మధ్యతరగతి ప్రజల జీవితస్థితి బాగుపడాలంటే, కార్మిక కర్షకులతో కలసి తమ్ము పీడించేవారికి వ్యతిరేకంగా పోరాడాలి అంతర్వర్ణ వివాహాలనేది నేటి సమస్యే కాదు. ఈ నాటకంలో మధ్యతరగతి ప్రజల జీవిత ఘర్షణ లేనేలేదు."

5. పద్యరచనలు

'అభ్యుదయ' తొలి 5 సంచికలలో వచ్చిన "పద కవిత్వం, పద్య కవిత్వం, గద్య కవిత్వం చూచినా సంస్కృత భేదాలు, అర్థంగాని పదాలతో నింపడం ఇంకాపోలేదు. మామూలు చదువరులకు అర్థంకావు. గేయకవిత్వానికి ఎందుకో ప్రాముఖ్యత ఇవ్వడం లేదు" అభ్యుదయలో ఈ ఆరు మాసాలలో ఆంధ్ర ప్రజానీకాన్ని కదిల్చి వేసిన తెలం గాణా పోరాటాన్ని చిత్రించే రచనలేమీ, గీతాలేమీ రాలేదు, అలాంటి గేయాలు ప్రజా శక్తిలో వచ్చాయి. దీనికి కారణమేమిటి ? అభ్యుదయలో వర్గరాజకీయాలకు కమ్యూనిస్టు రాజకీయాలకు స్థానముండగూడదనేధోరణి ఏమయినా ఉందా ? పై తరగతి వారికి కష్టం కలిగించని రచనలు ప్రమాదకరంగాని రచనలే రచనలనే ధోరణి లేదుకదా !"

6. కథా రచనలు

గోఖలే, అ. నరసింహశర్మ కథల్లో విషయం బాగున్న, భాష గ్రామ్యం లేక మాండలిక గ్రామ్యం గనుక, చదవటానికే కష్టం. "ఇలాంటి భాషకు కూడ "అభ్యు దయ" లో వ్యవహారిక భాష క్రింద స్థానమివ్వడమేనా ? ఇవ్వకూడదు "

7. నాల్గవ మహాసభ

ఎక్కువమంది వక్తల అభిప్రాయాల - "ప్రజల యెడ వారికొక పైతృక భావం (ఫెటర్నల్ ఫీలింగు) వెల్లడిస్తు న్నా ము కాని అభ్యుదయ రచయిత ఆదర్శంగాని, కార్యక్రమంగాని తెలియజేయడం లేదు. రచయిత తటస్థుడుగా ఉండలేడని, ప్రజల వైపు నిలబడి ప్రజలతో కలిసి ప్రజా శత్రువుతో పోరాడగల్గిన రచయితయే అభ్యుదయ రచయిత అనే విషయాన్ని, సత్యాన్ని ఎవరూ చాటలేదు. పోట్లాడమంటే కలాన్ని వదలి కత్తిపట్టి పోట్లాడమని కాదు. అవసరమయినప్పుడు కత్తి పట్టడానికి తయారే అయినా, కవి, రచయిత తన సర్వకాల ఆయుధాన్ని ప్రజలతో కలిసి ప్రజా శత్రువుల మీద వినియోగించాలని ఉంటుంది. అన్ని రసాలు, అలంకారాలు, శైలి ఆ ఆయుధపు

పదునును ఎక్కువ చేస్తాయి. ఈ సత్యాన్ని బహిరంగంగా చాటకపోవటమే గాక, కప్పి పెట్టడానికి కూడా ప్రయత్నాలు జరిగాయి." కళకూ, ప్రచారానికీ భేదం ఉన్నా, అభ్యుదయ రచయితలు ప్రచారం కోసం రాయరని, రాయగూడదని రాజమన్నారు "మనవి" చేసినప్పుడు ఆ భావాన్ని సభలో ఎవ్వరూ ఖండించలేదు. అరసంలో వున్న కమ్యూనిస్టులు తమ రచనలను ఉద్యమవ్యాప్తికి వినియోగించడమే వాటిని ప్రచార సాధనాలు చేయడమే ప్రధానాశయమై ఉండాలి. "వర్గాతీతమయిన సారస్వతం సృష్టిస్తామనుకోవడం వర్గ సమాజంలో సాధ్యం కాదనే విషయాన్ని మరచి" కొందరు తాము రాజకీయాలకు వర్గ కలహాలకు అతీతుల మనుకుంటున్నారు. అయినా అరసం "కమ్యూనిస్టు రచయితల సంఘం కాక, నిజంగా (కింది గీతనాది-ర) అభ్యుదయాన్ని ఆశించే రచయితలందరి సంఘంగా" రూపొందించడానికి కృషి చేస్తూ కూడా, "తమ ప్రత్యేక దృక్పథాన్ని, వర్గకలహ సత్యాన్ని మరచిపోరు" ప్రజాకోటి కంతటికీ అభ్యుదయ ప్రాప్తి కోసం సరైన కార్యక్రమాన్ని ఎప్పటి కప్పుడు ముందు పెట్టి, ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోతారు.

"విషయశూన్యమై లేక భావ ప్రధానమై కేవలం రసమూలమైన రచనలను ప్రజలు స్వీకరించమంటే స్వీకరించరు"

ప్రజా జీవిత సంగ్రామాన్ని పరిపూర్ణంగా సృజించే పెద్ద కావ్యాలే, ప్రజల శాశ్వత ఆదరణను చూరగొంటాయి గాని ఖండ కావ్యాల ఉపయోగం తాత్కాలికం. భవిష్యత్కార్య సాధనానికి ప్రథమ ప్రయోగాలివి.

వీరేశలింగం ఆధునిక ఆంధ్ర సాహిత్య పితామహుడైనా, యుగ పురుషుడని పించుకున్నా, ఆనాటి వారి రాజకీయాలు అభ్యుదయకరమైన కావు. కొమర్రాజు ఎన్ని అభ్యుదయ మార్గాలను సూచించినా, వారి గ్రాంథిక భాషా వాదం అభ్యుదయం కాదు. నవ్య సాహితీ రచయితలు నూతన ఫక్కీని అనుసరిస్తూ తెలుగు రచనలకు కొత్త శోభ కలిగించి స్వాతంత్ర్యం కల్పించినా, వారు ప్రజా ఉద్యమంతో కలిసి ముందుకు వెళ్ళాలనే ధోరణి లేనందువల్ల, ప్రజల్ని మరిచినందువల్ల, "ఆ రచనలన్నీ నేడు అభ్యుదయ రచనలని అంగీకరించమంటే అసంభవం."

"విశ్వశ్రేయస్సు లాంటి మాటలతో పిలకా గణపతిశాస్త్రి వంటివారు చేస్తున్న వాదంతో కమ్యూనిస్టు రచయితలు ఏకీభవించరు, ఇది వర్గాతీత (non class) ధోరణి. దీని ఫలిత గా "అందరు అభ్యుదయ రచయితల మనుకొని, అందరి రచనలు అభ్యుదయ రచనలే అనే ధోరణి" తలెత్తుతుంది. వర్గ సమాజంలో పీడితులలో భాగమై రచయితలు పోరాడగలిగి నప్పుడే, విశ్వశ్రేయస్సును, ప్రజా అభ్యుదయమూ ప్రాప్తిస్తాయి.

అభ్యుదయ రచయితల సంఘంలో పనిచేసే కమ్యూనిస్టు కామ్రేడ్స్ తమ యీ మూల సిద్ధాంతాలు వదలి వేశారు కాబట్టే. వారు అందరకు ముందుండి మెట్టుమెట్టుకూ ఇంకింత అభ్యుదయకర మార్గాన్ని సూచించటానికి బదులు అందరిని కలుపుకు రావలెననే ఆవేదనలో అందరికన్నా వెనుకబడిన అభ్యుదయ రచయితలను సమర్థించటానికి దిగజారుతున్నారు."

వి వ ర ణ

1. Two Tactics of social democracy లో లెనిన్ హెచ్చరించి ఖండించింది, బూర్జువావర్గం వెనకడుగువేసి (Recoil) శత్రువుతో కలిసిపోతుందేమోనని దాన్ని తృప్తి పరిచే మెత్తబాటు వైఖరినే.

2. "నేనూ – నా దేశం" లో దరిశి చెంచయ్య కూడా, ఈ సభ గురించి విమర్శిస్తూ, పిచ్చయ్య తన యిచ్ఛవచ్చినట్లు ప్రవర్తించారని, ప్రజానాట్యమండలి వారితో పేచీకి దిగారని, మహాసభకు ఆహ్వానితులైన ప్రసిద్ధ రచయితలకు "రాను పోను ప్రయాణపు ఖర్చులను ముందుగానే పంపి రప్పించార"ని, వీరు 'అభ్యుదయం' అనే మాటకు తలా ఒక నిర్వచనం చేస్తూ తమ చాకచక్యాన్ని ప్రదర్శించారని, వేదకాలంలోని సంఘం అభ్యుదయంగా వుండేదని కొందరు యీ కలియుగాన్ని విమర్శించారని రాశారు "వీరికున్న వెనుక చూపును ముందుకు మరలించి వీరేశలింగం, భారతి, ఠాగూరు మున్నగు పురోగాములవలె అభ్యుదయానికి తోడ్పడు లాగున మహాసభను జరుపలేకపోయారు." (పు. 51

3. మావో తన ఏనాన్ సారస్వత గోష్ఠి ప్రసంగంలో ఈ మాటలే అన్నాడు "కళా ప్రమాణాలతోనే గాక ముఖ్యంగా రాజకీయ ప్రమాణాలతో విమర్శ చేసేప్పుడు బూర్జువావర్గ రచనలు కొన్ని కళా సౌష్టవం కలిగి వున్నాయి..." అవి ఎంత ఎక్కువ కళాసౌష్టవంగా వుంటాయో ప్రజాసామాన్యానికి అంతఎక్కువగా హాని చేస్తాయి.

4. మీద పేర్కొన్న లెనిన్ రచనలో ఇలాంటి భావమే కనిపిస్తూంది. ఏ ఐక్య సంఘటనలోనైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం వహించి, ఎప్పటికప్పుడు మరింత విప్లవాత్మకమైన కార్యక్రమాన్ని నిర్దేశిస్తూ అగ్రగామిగా వ్యవహరించాలి తప్ప, ఇతర పార్టీల సంతృప్తికోసం 'తోక వెంబడి నారాయణా' వైఖరి అవలంబించగూడదు. పైగా తమ ఉనికిని నిలబెట్టుకొని, కనీస కార్యక్రమం మీద మిగిలిన పార్టీలతో కలిసి పనిచేయాలి తప్ప వాటిలో విలీనం కాగూడదు. ఐక్యత, విమర్శలలో విమర్శను ఎన్నడూ ఏమారగూడదు.

ఇవాళ్టి రచన
కొన్ని ప్రశ్నలు

మహాశ్వేతా దేవి

(మహాశ్వేతాదేవి బెంగాలీ సమకాలీన రచయిత్రుల్లో ప్రముఖ నవలా రచయిత. మిగిలిన ప్రసిద్ధులైన రచయితల్లాగా మహాశ్వేతాదేవి నిజమైన సమస్యల్ని, ప్రజల్ని పట్టించుకోకుండా వుండదు, అసంబద్ధమైన అంశాలపై రాయదు. ఆమె భావాల అందమూ, బలమూ ఆమె ముందు చూపుకూ, నిజాయితీకీ నిదర్శనం. ఆమె నవలలు 1048 కీ మా, జంగల్ కా దేవేహార్, అగ్నిగర్భ ముఖ్యమైనవి. భోజ్‌పూర్ గిరిజన నాయకుడు 'మాస్టర్' జీవితంపై ఆమె రాసిన నవలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది.

ప్రస్తుత వ్యాసంలో ఆమె ఎక్కువగా బెంగాలీ కళా, సాహిత్య రంగాల గురించి రాసినట్టనిపించినా ఈ విషయాలు ప్రత్యేకంగా బెంగాలీ, సాధారణంగా భారత విప్లవ కళా, సాహిత్యరంగాలకు సంబంధించినవే.

నక్సల్బరీ, విప్లవ రచయితల సంఘం ప్రేరణతో బెంగాల్‌లో రూపు దిద్దుకుంటున్న విప్లవ రచయితల కళాకారుల సన్నాహక సంఘంలో సమర్ సేనతోపాటు మహాశ్వేతాదేవికూడ సభ్యురాలు. —'సాహితీమిత్రులు')

కొంతకాలం నుంచి–నాగత అనారోగ్యం నుంచి–ఒక నిర్వచించలేని బాధ ఏదో నా తలను బద్దలు చేస్తోంది. తీవ్రంగా బాధిస్తూ అది నా మెదడును సూదులతో గుచ్చినట్టనిపిస్తున్నది. అది నన్ను భయపెడుతోంది ఉద్వేగ పరుస్తోంది. కాని దాన్ని నేను వివరించలేను. తప్పించుకునే మార్గం కోసం వెతుకుతూవున్నాను. అదే తీవ్రతతో ఇంకో సమస్య నన్ను కలవర పెడుతోంది. నేను అసహాయ స్థితిలో వున్నాను. మరిచిపోయిన పాట కలిగించే బాధవలె కొన్ని పదాలు నన్ను వెంటాడుతున్నాయి. ఒక యువ మిత్రుడు, రచయిత ఈ మాటలన్నాడు. ఆయనకు చూపులేదు, కళ్ళు లేవు, తలాలేదు–అతని నిజరూపం శిథిలమై అలసిపోయి తనను తాను పోగొట్టుకున్నట్టుగా వున్నది ప్రశాంతంగా అతనిట్లా అన్నాడు "మహాశ్వేతాదేవీ–మనిషిలోనూ చేపలోనూ కుళ్ళిపోవడం బుర్రలోనే ప్రారంభమవుతుంది." తరచుగా ఈ మాటలు నాకు జ్ఞాపకమొస్తున్నాయి. భయంపుడుతోంది.

ఇవాళ సాధారణ మానవుణ్ని అవసరమైన ముఖ్యమైన చేదునిజాల పట్ల ఉదాసీనంగా ఉంచడానికి ఆధునికమైన కుతర్కంతో కూడిన పద్ధతులుపయోగించ బడుతున్నాయి. ఈ చేదు నిజాల దృగ్గోచర రూపం మానసిక దృఢత్వాన్ని కలగజేస్తుంది. ఈ ప్రయోజనాలు సాధించడానికి సినిమా ఉపయోగకరమైన సాధనం కాని విచారకరమైన విషయ మేమంటే మంచి ప్రయోజనాల కోసం తీయబడిన సినిమాలు వ్యతిరేక ఫలితాల నివ్వడం. నాజీ జర్మనీలో జరిగిన పాశవిక చర్యల గురించి, యూదుల సామూహిక బహిష్కరణ గురించి ఫాసిస్టు దేశాలపై మిత్రరాజ్యాల నైతిక ఆధిక్యత గురించి తెలుపుతూ కొన్ని సంవత్సరాల క్రితం చాలా సినిమాలొచ్చాయి. ప్రేక్షకుల ప్రతిక్రియ చాలా బాగుంది. ఆ తర్వాత విసుగూ, ఉదాసీనతా మొదలయినాయి ఇది అంతిమంగా అవతలివాడికి– అభివృద్ధి నిరోధకులకు– ఉపయోగపడింది. ప్రపంచమంతా ఈ సినిమా ప్రేక్షకులు నాజీలను ఖండించడానికి సిద్ధంగా లేనప్పుడు శ్రద్ధగా పరిశీలించబడని ఈ నాజీ యుద్ధ హంతకులంతా నెమ్మదిగా, చాపకింద నీళ్ళలా రాజ్యాంగ యంత్రమంతా అల్లుకుపోయారు. అంతేకాకుండా వాళ్ళు నాజీలు కనుకనే ఈ స్థానాల్లోకి తీసుకోబడ్డారు. కనికరం లేని అగ్రరాజ్యాల జాతీయ స్వభావాన్ని నిర్మించడానికి క్రౌర్యం, నిర్దయ, మూర్ఖత, నాసార్థ్యం కలిసిన ఇలాంటివాళ్ళే అవసరమయ్యారు.

వియత్నాం యుద్ధంలో అమెరికా చూపి క్రౌర్యమూ అనాగరికతల విషయంలోనూ ఇదే జరగలేదా ? ఇతర దేశాల గురించెందుకు, అమెరికాలోనే వియత్నాం యుద్ధ వ్యతిరేక ఉద్యమం సాగింది. ఆ ఉద్యమం యుద్ధాన్నాపలేక పోయింది, ఇతర కారణాలాపాయి. ఆ తర్వాతి దశలో అమెరికన్ల ఆలోచనలో, మనస్సాక్షిలో ఈ నిరసన ఉద్యమం ఎంతవరకు కనిపించింది ? వియత్నాం యుద్ధంలో అమెరికా అధికారులు గెలుచుకున్న పతకాలు ఇంకా గౌరవాన్ని కోల్పోలేదు.

భారతదేశం విషయంలో నా రాష్ట్రంలో ఈ దశాబ్దపు అనుభవాలు ముఖ్యమైనవి నక్సలైట్ ఉద్యమం క్రియాశీలురు గాని మధ్య తరగతి ప్రజలపై కొంత ప్రభావాన్ని వేసింది. మొట్టమొదట పట్టణ మధ్యతరగతి దానిపట్ల కొంత ప్రతిస్పందనను చూపింది. పట్టణ గెరిల్లా చర్యల ఫలితంగానూ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పూర్తి అనుమతితో సాగిన పోలీసుల నిర్దాక్షిణ్య దమనకాండ ఫలితంగానూ ఇది జరిగింది. మధ్య తరగతి యువతరం ఉద్యమంలో కలిసింది. అందువల్ల ఈ కదలిక. ఉద్యమం గ్రామీణ పశ్చిమ బెంగాల్ కే పరిమితమై వుంటే ఈ 'బాబు' లు కదలక పోయే వారే! వ్యవసాయ విప్లవం వాళ్ళపై ఏ ప్రభావాన్నీ వేయలేదు. కక్ ద్వీప్ ఉద్యమం, ఆహార ఉద్యమం, భూ ఆక్రమణ ఉద్యమం – ఈ గ్రామీణ ఉద్యమాలన్నీ

రాజకీయ రంగంలో తప్ప బయటి మధ్య తరగతికి శ్రద్ధ కలిగించలేదు. ఇవాళకూడా అదే పరిస్థితి వుంది. కాని నక్సలైట్ ఉద్యమంలో మన యువకులు పోరాడారు, చని పోయారు. దీన్ని పట్టించుకోకుండా ఉండడం సాధ్యంకాదు. కాని 1979 వరకల్లా ఉద్యమం పట్ల ఉదాసీనత పూర్తి స్థాయికి పెరిగింది. ఈ ఉదాసీనత సృష్టించబడిన ఉదాసీనత. అందుకే నా భయం.

బెంగాలీ మధ్య తరగతికి నక్సలైట్ ఉద్యమమంటే విద్యాధిక యువతరం -అదీ పట్టణ శిష్టవర్గం - పాల్గొన్న ఉద్యమం. కాని నక్సల్బరీ ఉద్యమం ఇతర విష యాలతో సంబంధంలేని ఉద్యమం కాదు. న్యాయ సమ్మతంగా ఇది చరిత్రకు చెందు తుంది. దాని వెనుక సంప్రదాయం వుంది. నక్సలైట్ ఉద్యమ మూలంలో ఎన్నో రైతాంగ ఉద్యమాల, గిరిజనోద్యమాల చరిత్ర ఉంది. స్వతంత్ర భారత దేశంలో చట్టం పవిత్రత పేరుమీద ప్రజాస్వామ్యం పేరుమీద సాగుతున్న అమానుష దోపి డీకీ, అణచివేతకూ అది తార్కిక ఫలితం. భూమిపట్ల, ప్రజలపట్ల శ్రద్ధ వుండివుంటే మన విద్యావంతులైన మధ్యతరగతి ప్రజలు ఈ వాస్తవాలు తెలుసుకునేవారు అప్పుడు వాళ్ళు విశాల దృక్పథంతో ఆలోచించేవారు. కాని వాళ్ళట్లా చేయలేదు. వాళ్ళు చదివే పత్రికలు భూమి గురించీ, ప్రజల గురించీ రాయలేదు ఇక వాళ్ళెట్లా తెలుసు కుంటారు. సానుభూతిపరులైన మేధావుల ప్రతిస్పందన ఇట్లా వుండేది: "ఆహా ఎంత ఆత్మత్యాగం! భయం లేకుండా చావటం ఎలాగో వీళ్లు చూపించారనేది గుర్తించాలి" కొందరు ఈ మాటలనడానికికూడా ఎంతో చలించారు. గద్దెలమీద వున్నవాళ్ళకి కోపం కలిగించే రాతలుగానీ, మాటలుగానీ ఏవీ మధ్యతరగతి మేధావులు వెలిబుచ్చలేకపోయారు. ఉత్సాహులు కొందరు "ఓహో! విప్లవం మన వాకిట్లోకి వచ్చేసింది" అన్నారు. ఐతే వాళ్ళు ఈ మాటలన్నది సురక్షితస్థానాలనుంచి. వాళ్ళ మాధ్యమం ఏదైనా విప్లవం వాళ్ళకు ఒక అమ్మకపు సరుకు వాళ్లు ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ వ్యవస్థ ప్రయోజనాల్ని కాపాడారు. వాళ్ళు వాళ్ళ సినిమాలు, నాట కాలు, కథల్లోకి పట్టణ నక్సలైట్లనే తెచ్చారు. అదికూడా వాళ్ళ ఆశయం తెలియకుండా వాళ్ళను సాహసికులుగా, కాల్పనిక వాదులుగా వర్ణించారు. వీళ్ళ నక్సలైట్లు చనిపోవ డానికి తొందరపడుతుంటారు, నిజానికి వాళ్ళెప్పుడూ చావు గురించే ఆలోచిస్తుంటారు. ఇలాంటి మేధావులు రాసిన పుస్తకాలూ, తీసిన సినిమాలూ మధ్యతరగతి పాఠకుల కోసమూ, ప్రేక్షకులకోసమూ. ఊహించిన ప్రతిస్పందన ఏమంటే "బతకడం ఎలాగో తెలియని వాళ్లు హింసా రాజకీయాల నెట్లా నమ్ముతారు? ఇతరులకు మంచి జీవితం కోసం ఎట్లా పోరాడుతారు?"

ఈ విధంగా మధ్యతరగతి ప్రజల దృష్టిలో నక్సలైట్ ఉద్యమం కలకత్తాకూ, ఇతర పట్టణాలకూ మాత్రమే చెందినది. వాళ్ళు అంకితమై పోరాటం చేస్తారనీ, చంపు

తారనీ, పోలీసుల చేతిలో చచ్చి పోతారనీ మాత్రమే తెలుసు. జైలు మరణాలు కూడా లెక్కలోకి వచ్చాయి ఎందువల్లనంటే జేళ్ళు నగరాల్లో వుంటాయి గనుక. పట్టణ చర్యల అధ్యాయం ముగిసింది గనుక పోరాటం ముగిసిందని వాళ్ళు భావిస్తారు. పల్లెల్లో ఆశ్రయం పొందవచ్చునన్న విషయం వాళ్ళకు తట్టదు. కలకత్తా, ఇతర పెద్ద నగరాలు మాత్రమే వాళ్ళ లెక్కలోకి వస్తాయి. నిజానికి వీరోచితమైన తెభాగా, తెలంగాణా పోరాటాలు చాలా మంది మన రచయితల, సినిమా నిర్మాతల జీవితకాలం లోనే జరిగాయి. వాళ్ళు పట్టించు కోకుండానే వుండిపోయారు.

ఈ రక్తంలో మునిగిన దశాబ్దానికి మూలకారణం చిన్న రైతులను, వ్యవసాయ కూలీలను, కౌలుదార్లను, గిరిజనులను నిర్దాక్షిణ్యంగా చేసిన దోపిడీలో వుంది దురాశా పూరితమైన, నగ్నమైన దోపిడీ ఇంకా గ్రామీణబెంగాల్ చెక్కుచెదరకుండా నడుస్తూనే వుంది. భారతదేశంలోని నయా జమీందార్లు (జోతేదార్లు) రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి పొందుతున్న ఆశీసుల్లో ఈ మూలం ఉంది వాళ్ళకు సైన్యం, పోలీసు రక్షణ నిస్తాయి. వాళ్ళ దగ్గర లైసెన్సున్న, లైసెన్సులేని తుపాకులుంటాయి. బెంగాలీ సినిమాల్లో ఈ మౌలికాంశాలు చూపెట్టబడవు. మొదటి దశలో నక్సలైట్లు చాలా కొద్దిగా కనబడతారు. కాని వాళ్ళు మాత్రం బలిష్ఠమై, విద్యావంతులైన యువకులు. వాళ్ళు ఆదర్శవాదంతో, అసాధ్యమైన కలలుకంటూ వుంటారు. ఈ నక్సలైటు యువకులు ఆశ్రయం కోరుతూ ఎవరి దగ్గరికైనా పోతారు లేదా పోలీసుల చేతిలో చని పోతారు. అడవిలో పోలీసులకూ నక్సలైట్లకూ మధ్య జరిగే ఘర్షణలో ఒక్క గ్రామస్తుడు గానీ, గిరిజనుడు గానీ కనబడడు. కాని అడవుల్లో రహస్య స్థావరాల్లో నక్సలైట్లు ఎల్లప్పుడూ స్థానికుల సహాయం పొందారు రైతులు, గిరిజనులు వాళ్ళతో కలిసి పోరాడారు- కలిసి చనిపోయారు.

అనుభవశూన్యులు తయారు చేసిన కళాఖండాల విషయం నేను మాట్లాడుతున్నాను. పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తాగానీ మరి ఏ ఇతర పట్టణం గానీ ప్రతి రోజూ వధ్యశాలగా మారిన 1970-72 మూడు సంవత్సరాల కాలం రచయితలంతా ఎంత సందేహాస్పదమైన పాత్ర తీసుకొన్నారో చైతన్య వంతుడైన ప్రతి బెంగాలీ సాహిత్య పాఠకునికి తెలుసు. ఇలాటి పాత్ర తీసుకున్నది అందరు రచయితలూ కాదు. దాదాపు అందరూ. ఈ విధంగా తెలిసీ తప్పించుకపోవడం రచయిత చేసే నేరాల్లో ఘోరమైనదని నేనెన్నోసార్లు అన్నాను శాంతిభద్రతల పరిరక్షణ పేరు మీద పశ్చిమ బెంగాల్‌ను ఒక పెద్ద వధ్యశాలగా మార్చడానికి మస్తాన్‌లకు సైన్యం, సి. ఆర్. పి. ప్రభుత్వం ఆశీస్సులిస్తున్నప్పుడు ఈ రచయితలందరూ నిశ్శబ్దంగా వున్నారు. బీహార్, ఆంధ్రప్రదేశ్ అడవుల్లో, పంటపొలాల్లో పోరాటం సాగుతూనే వుండింది గాని అవి వేరే రాష్ట్రాలయిపోయాయి. ఇక సురక్షితమని తెలియగానే

సాహిత్యంలో నక్సలైట్ సమస్య కనబడడం మొదలైంది. చాలామంది రచయితలు తమ ప్రతిస్పందనల్ని వెలిబుచ్చారు. నాయకులూ కార్యకర్తలూ కొందరు చనిపోయారు. కొందరు దిగజారిపోయారు, కొందరు జైళ్ళలోవున్నారు-ఇక రచయితలు స్వేచ్ఛగా రాయగలిగారు, రాశారు. బెంగాలీ సాహిత్యంలో నక్సలైట్లంటే అర్థం తప్పుడు రాజకీయాల్లో పాల్గొంటున్న, ఆశయాలపట్ల మూఢభక్తి గలిగినవాళ్ళు. వాళ్ళు నియమమూ కారణమూ లేకుండా చంపుతారు, చనిపోతారు. కొంతమంది ప్రముఖ రచయితలు తెలిసీ వాళ్ళను తప్పుగా చిత్రీకరించారు. ఈ కాలంలోనే అనామకులైన కొందరు యువరచయితలు సంపూర్ణ విశ్వాసంతో కథలు, నాటకాలు, కవితలు రాశారు ఇవన్నీ గొప్ప రచనలు కావుగాని వాళ్ళు పెద్దల తప్పుకు పరిహారం చూపించారు.

1972 తరువాత ఆకస్మికంగా శత్రుశిబిరాలు పట్టణ నక్సలైట్లను సమర్థిస్తూ అందమైన, మెరిసే పత్రికలు వెలువరించాయి వీళ్ళ ఈ ఆకస్మిక శ్రద్ధ ఉద్యమం పట్ల వుండే సద్భావాన్ని కూడా సందేహంలో పడవేసింది. అప్పుడు కార్యకర్తల గొంతు మూగవోయివుంది. ఈ గందరగోళాన్ని విడగొట్టే వాళ్ళే లేకపోయారు. పొగరాకుండా వున్న ఈ పేలుడుపదార్థపు పరిమళం కొన్నాళ్ళపాటు కలకత్తాను ఆరోగ్యవంతంగా వుంచింది. మళ్ళీ ప్రస్తుతం కలకత్తా కుళ్ళిన విషపూరితమైన వాతావరణానికొచ్చింది ఇక నాటకం మొదలైంది నెత్తుటి దశాబ్దాన్ని పూర్తిగా తుడిచివేస్తారిక. కొన్నిసంవత్సరాల్లోనే విచిత్రమైన, అనుమానాస్పదమైన వ్యక్తులు చిన్న సమస్యలపై అరెస్టయి జైళ్ళకు పోవడం ప్రారంభించారు వాళ్ళ ఈ నాటకం బహుమతి రాకుండా, గుర్తించబడకుండా పోలేదని ఇవాళ రాయొచ్చు. అరెస్టయిన వాళ్ళు ఒకనాటికి విడుదలౌతామని అంచనావేసుకొని, ఉద్యమ స్వభావాన్ని కించపరిచే నాటకం ప్రారంభించారు. వాళ్ళు వీరోచిత స్వాగతాలు పొందరు. గుణరహితమైన ఒక పత్రిక వేసిన ప్రత్యేక సంచిక జ్ఞాపకమొస్తోంది. ప్రతిస్పందన నెమ్మదిగారాలేదు. 1. ఈ వామపక్ష వ్యతిరేక పెద్దమనుష్యులు పత్రికలెందుకు తీస్తారు? జైళ్ళకెందుకు పోతారు? 2. వాళ్ళు ఏ శిబిరపు మనుషులో మనకు తెలుసు. రెండురెళ్ళు నాలుగే అవుతుంది నక్సలైటు ఉద్యమం అణగిపోతుంది. ఒక అగ్రరాజ్యం దానివెనుక వుంది! 3. కార్యకర్తలు మనస్ఫూర్తిగా విప్లవాన్ని ఆకాంక్షిస్తున్న యువకులు ఐనా ఇది సాహసిక-కాల్పనిక ఉద్యమం

కుట్రదారులు విజయవంతం కాలేదని ఎవరైనా అనగలరా? ప్రజలు శ్రద్ధ కోల్పోవడం ప్రారంభించారు. ఉదాసీనత పెరిగింది ఎమర్జెన్సీ వచ్చింది. పత్రికల నోళ్లు కుట్టేయబడ్డాయి, జైళ్ళలో హత్యలు, ఉరిశిక్షలు, హింస కొనసాగాయి. బీహార్,

ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలో సామూహిక అణచివేత సాగింది. పశ్చిమ బెంగాల్‌లో కార్యకర్తలు జైళ్ళనుంచి విడుదలయ్యేసరికి జైళ్ళలో నాయకత్వం డబ్బుకు అమ్ముడుపోయిందని పుకారు వ్యాపించి వుంది; ఇది నమ్మదగిందిగానే కనబడింది. ఎందువల్లనంటే రాజకీయాల్లో ఏ శిబిరంలోని వృత్తిజీవులైనా వివిధ ధరలకు అమ్ముడు బోవడాన్ని అనుమతించారు; వాళ్ల ఇప్పుడు నీతిమంతులైపోయి నక్సలైటు నాయకులను, ప్రజలను అమ్ముడు బోయినందుకు ఖండిస్తున్నారు కాని ఇక్కడ ముఖ్యమైన విషయమేమంటే పట్టణ గెరిల్లాల పేర్లు మాత్రమే పైకెత్తబడ్డాయి బెంగాలీ సాహిత్యంలో నక్సలైట్ల విషయం గురించి ఈ మధ్యనే జరిగిన పరిశోధన ఈకుట్ర ఎంత విషపూరితమో తెలుపుతుంది. ఇది క్రిమి యుద్ధం (germ-war fare) లాంటిది. నక్సలైటు ఉద్యమంలోని లొసుగుల్ని ఎత్తి చూపెట్టే కుట్ర ఇంకాముగియలేదు ఇప్పుడే ముగిసిపోదుకూడా.ఇదిసంక్షోభసమయం. ఇది కఠినమైనసమయం. కాని నాకు ఇప్పుడు భయంకరమైన నిజంతెలిసింది. మొదటిదశకు చెందిన కార్యకర్తలూ – నాయకత్వమూ జైళ్ళలో వుంది. నిజమే, కాని పోరాటం ఆగిపోయిందా? లేదు–అది సాగుతోంది. పొరుగు రాష్ట్రం బీహార్‌లో గని కార్మికుల పోరాటాలు, వ్యవసాయ కూలీల పోరాటాలు సింగ్‌భూమ్, పాలమవులలో సగ్వానా గిరిజన పోరాటాలు–ఇవన్నీ ఉత్తేజాన్నీ–వేగాన్నీ పొందుతున్నాయి. జార్ఖండ్ ఉద్యమం నిన్న మొన్నటి దశలో గ్రామ ప్రాంతాల నుంచి వచ్చిన వత్తిడి వల్ల బీహార్‌లోని విభిన్న రాజకీయ పార్టీలు ఒకే కార్యక్రమం కింద ఐక్యం కావలసి వచ్చింది. ఇది నక్సలైట్ ఉద్యమం యొక్క తార్కిక ఫలితం. ఉద్యమ కారణాలు నగరాలకు చెందినవి కావు, గ్రామ ప్రాంతాలకు చెందినవి. అణచివేత మొదలు కాగానే పట్టణ నాయకత్వం కనబడకుండా పోయింది. ప్రజలు పోరాటాన్ని కొనసాగించడానికి ముందుకు వచ్చారు. వాళ్ళ లోంచే నాయకత్వం ఆవిర్భవించింది. ఈ పోరాటం వాళ్ళ చావు బతుకులకు సంబంధించింది వాళ్ళ ఉనికికి సంబంధించిన సమస్య ఇది. పట్టణ దృక్పథం నుంచి ఉద్యమాన్ని పరిశీలించి తీర్పివ్వడం అసంబద్ధం. అది గతంలోనూ, ప్రస్తుతం కూడా పంట పొలాలు, అడవులు కేంద్రంగా గలిగిన పోరాటమే. బతుకు దెరువు పోయినప్పుడు పరిశ్రమలకూ. గనులకూ తరలి వచ్చిన ప్రజానీకమే పారిశ్రామిక ప్రాంతాల్లోని కార్మిక వర్గంగా వుంది.

ప్రభుత్వంగానీ శత్రుశిబిరాలుగానీ ఈ నిజాలు వెలుగులోకి రావడాన్ని సహించవు, అలాగే ఇవి భూమికలుగా సినిమాలు, నాటకాలు, సాహిత్యం రావడాన్ని కూడా ఇష్టపడవు.

ఇక ఇప్పుడు ఉద్యమం గురించి రాయాలనుకుంటున్న, ఉద్యమంతో కలిసి వున్న రచయితలకు నేను చెప్పాల్సింది కొంత వుంది. వాళ్ళురాసినప్రతీదీచదివాసని

అసాధ్యమైన విషయాన్ని ఒప్పుకోనుగాని చెప్పుకోదగినన్ని కథలనూ, కొన్ని నవలికలనూ నేను చదివాను. ఉద్యమ పునాదిని నిర్మించడంలో ఇతరులకన్నా వాళ్ళకెక్కువ బాధ్యత ఉందని నేను భావిస్తున్నాను. ఇప్పటివరకూ ప్రచురితమైన కథలూ, నవలికలల్లో ఒకే మూస పదే పదే వస్తూ వుంటుంది ఒక్కరో అంతకంటే ఎక్కువో నక్సలైటు యువకులు ఒక గ్రామానికి వెళతారు ప్రజలతో కలిసి జోతేదారుకో, వడ్డీవ్యాపారికో, జోతేదారైన వడ్డీ వ్యాపారికో వ్యతిరేకంగా సాయుధచర్య జరుపుతారు. పోలీసు లొచ్చినప్పుడు ఎదురునిల్చి పోరాడుతారు. అరెస్టవుతారు. లేదా తప్పించుకు పోతారు. పోరాటాన్ని ముందుకు తీసుకపోతారు దాదాపు అందరు విద్యావంతులయిన నక్సలైట్లు చైనా విప్లవ కవితలనూ, పాటలనూ, మావోనూ ఉటంకిస్తారు. ఈ రచయితలు నిజమైన విప్లవాకాంక్ష వున్నవాళ్ళూ, అంకితమైనవాళ్ళూ, వ్యవసాయ విప్లవంలో నమ్మకమున్న వాళ్ళూ

కాని శ్రద్ధాళువైన పాఠకుని మనసులో వీళ్ళు కొన్ని సందేహాలొదులుతారు. ఒప్పించడంలో విఫలులవుతారు పట్టణ యువకులను గ్రామస్తులు అంత గాఢంగా ఎట్లా నమ్మారా అని నేను చాలాసార్లు ఆశ్చర్యపోయాను.కానివాళ్ళురాసింది వాస్తవమే. కాని ఏ పద్ధతుల వల్ల? రైతులుదోపిడి దార్లని చెప్తే సరిపోతుందా? దోపిడీ పద్ధతులేమిటి? గ్రామీణ ఉద్యమ నేపథ్యం బలంగా లేకపోవడంవల్ల ఈ రచనల్లో వాస్తవికత లోపించినట్టు కనబడుతుంది. నక్సలైటు రచయితలు దోపిడీ, అణచివేతల యంత్రాంగాన్నీ, నిజమైన స్వభావాన్నీ చూపకుండా నక్సలైట్ల విప్లవాకాంక్షా తీవ్రతను, అభినివేశాన్నీ మాత్రమే ఎత్తి చూపినట్టయితే ఎదుటిపక్షం చాలా సులభంగా ఈ సాహిత్యాన్నాధారం చేసుకునే, ఉద్యమం సాహసికులైన కాల్పనిక వాదులతో నడపబడిందని అనగలుగుతుంది

విముక్తి దశాబ్దకాలంలో బీహార్ రైతాంగం, గిరిజన ప్రజానీకం సాయుధ పోరాటానికి ప్రాణం పోశారు ఈ రచనల్లో వాళ్ళు స్వీకరించవలసిన ముఖ్యపాత్రలు వాళ్ళకెందుకివ్వబడలేదు ? కవితలూ, పాటలూ చైనా నుంచెందుకు? భారతదేశంలో చారిత్రక ముఖ్య ఘట్టాల నన్నిటినీ గ్రామస్తులు అన్ని వేళలలో జానపద గీతాల్లో ప్రతిష్ఠించారు. ఇంకా ఆ గీతాల్ని సుసంపన్నం చేస్తూనే ఉన్నారు మన జానపద గీతాలూ, గిరిజనుల పాటలూ ఎంతో మంచి పాటలు కూడా.

ఈ సంక్షోభ సమయంలో వాళ్ళేం చేస్తున్నారు ? బీహార్, ఆంధ్రప్రదేశ్‌లలో, ఇతరచోట్ల కొనసాగుతున్న పోరాటాల గురించి వాళ్ళెందుకు చదవరు ? ఎందుకు తెలుసుకోరు ? కోట్లాది ప్రజల బతుకులతో సంబంధమున్న సజీవ సమస్యలకు న్యాయ సమ్మతమైన ఫలితం నక్సలైట్ ఉద్యమం. ఆ సమస్యలు పరిష్కరించబడ్డాయా ?

లేక ఈ రచయితలు మార్గదర్శకమైన ఉగ్రవాద పక్షి అనుచరులయ్యారా ? నా ఆలోచనంతా వాళ్ళ గురించి. ఇతరులతో మాట్లాడడం దండగ.

ఇవాళ్టి సాహిత్యం గట్టి పునాది కలిగివుండాలి. దాని ఆధారం చాలా బలంగా నిర్మించబడాలి. దోపిడీ, అణచివేతల పద్ధతుల్ని వెలుగులోకి తేవాలి. భారతదేశంలో చిక్కు సమస్యలతో కూడిన సంక్లిష్టమైన భూ వ్యవస్థను, సంస్కరణ చట్టాల పేరు మీద వ్యవసాయ కూలీలపై సాగుతున్న దోపిడీని, కుల అణచివేత, కుల-వర్గ అణచివేత, అధికారవర్గపు నిజరూపం, అవకాశవాద వామపక్షీయుల నాయకత్వంలోని రైతాంగ ఉద్యమాల వైఫల్యాలు– ఇవన్నీ ఇవాళ్టి మన సాహిత్య పునాదిని నిర్మించాలి. నిజాన్ని పదే పదే చెప్పాలి. కుట్రదారులను ఈ విధంగానే ఓడించగలం.

పట్టణ యువకులా హింసకు గురి కావడంతో, కాల్చివేయబడడంతో, జైళ్ళపాలు గావడంతో పోరాటం ఆగిపోయిందని ఈ రచయితలు భావిస్తున్నారా ? భయంకరమైన వ్యతిరేకతలో కూడా పోరాటం అసలే ఆగిపోదన్న విశ్వాసం నన్ను నడిపిస్తోంది నేను ఈ వ్యాసం రాస్తున్న ఈ క్షణాన కూడా అవసరమున్నచోట సాయుధ పోరాటం సాగుతూనే వుంది. అణచివేత కూడా సాగుతోనే వుంది.

ఈ యువరచయితలు కొమ్ములు తిరిగిన రచయితలను, వాళ్ల సిగ్గుమాలినతనానికి, పలాయనవాదానికి ఖండిస్తూ వున్నారు. వాళ్లు మంచిపనే చేస్తున్నారు. కాని "స్తబ్ధతలోనూ, నిమగ్నతలోనూ వాళ్ళ నుంచి మనం ఆశించగలిగిందేమీ లేదన్నది అందరూ ఒప్పుకున్న నిజం. కాని మీరు చేయగలిగినంత చేశారా ?" అని నేను వాళ్ల నడగదలుచుకున్నాను. బీహార్‌కు చెందిన జగదీష్‌మహతా, రామేశ్వర్, అహిలానంద్, గంభీర, ఆంధ్రప్రదేశ్‌కు చెం న పంచాది కృష్ణమూర్తి, సుబ్బారావు పాణిగ్రాహి పశ్చిమబెంగాల్ గ్రామీణ గిరిజన యోధుల జీ తాలు కథలకూ నవలలకూ భూమికలుగా ఎందుకు ఉపయోగపడలేదు ? దల్లీ-రాజ్‌హరా ఇనుము గని కార్మికుల పోరాటం, సగ్వానా పోరాటం, వెట్టి కార్మికుల, వ్యవసాయకూలీల, బెత్‌బెగార్‌ల సమస్యలు- ఇవన్నీ సజీవ సమస్యలే నిశ్శబ్దంగా వుండే సమయం కాదిది!

అధ్యయనం చేసే వాళ్ళకు ఈ విషయాలన్నీ తెలిసి వుంటాయని అనుకుంటే అదీ తప్పే చైతన్య వంతులైన పాఠకులకు కూడా భూమి గురించి, భూమి కేంద్రమైన ప్రజలగురించి చాలా తక్కువ తెలుసునని ఈ మధ్యనే నేను చాలావిచారంతో తెలుసుకున్నాను. అగ్నిగర్భలో మొదటిసారిగా నానవలిక 'ఆపరేషన్ బసైటుడు' చదివేవరకూ వ్యవసాయ కార్మికుల గురించి తమకేమీ తెలియదని ఎంతమంది పశ్చాత్తాప పడ్డారు? పాలమవులో ముప్పై ఏళ్ళకింద తాను తీసుకున్న 56 పైసల అప్పుగురించి 1977 వరకూ వెట్టిచాకిరీ చేస్తున్న గిరిజనుని గురించి విని ఒక నక్సలైటు సానుభూతి పరుడు

విపరీతంగా ఆశ్చర్యపోయాడు. అతడు ఒక ఖాళీ కాగితం ముక్కపై తన వేలిముద్ర వేసిచ్చాడు. అతను సాల్ చెట్లను పడగొట్టడం, సుగుణ్, టేకు చెట్లను నాటడం సింగ్ భూమ్ సగ్వానా ఉద్యమా కి నాంది అవుతుందని తెలుసుకోలేక పోయాడు. ఈ దోపిడీ యంత్రాంగాన్ని విప్పిచెప్పమని, సాయుధపోరాటాన్ని కొనసాగించ వలసిన ఆవశ్యకతను తమరచనల్లో ప్రతిష్ఠించమనీ నేను యువరచయితలను కోరుతున్నాను. సినిమానిర్మాతలు కావాలనే నక్సలైట్లను తప్పుగా చిత్రీకరిస్తారు. ఆవిషయం ఒప్పుకోవాలి. కిష్టాగౌడ్ గురించో, భూమయ్యా గురించో, భాయి భుజాసింగ్ గురించో, గంభీరా గురించో వాళ్ళు సినిమాలు తియ్యరు.

బహుశా నేను చెప్పిన విషయాన్నే పదేపదే చెప్తున్నానేమో! కాని రోజులు బాగాలేవు ఇది పాడుకాలం! నక్సలైట్లనుగురించి ఉదాసీనతను సృష్టించడం ఎందుకు అవసరమైంది? ఎందువల్లనంటే వాళ్ళే అన్ని కష్టాల్లో కూడా ఈ సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలను ఒకటి వేళ్ళతోసహా మనకు బలవంతాన చూపిస్తారు. ఢిల్లీ సింహాసనం వారసుని కోసం ఘర్షణ జరుగుతున్నరోజుల్లోనే దోపిడీకి గురైనవాళ్ళు, బహిష్కృతులు పోరాడుతూవున్నారు.

కనుక ఒకవైపు అణచివేత విధానాలను పెద్ద పెద్ద పదాల చాటున దాచండి. ఇంకో వైపు దేశాలో వ్యవసాయ కూలీలు కనీస వేతనాల కోసం సమ్మె చేసే పోలీసుల గొలుసు విప్పండి విప్లవాన్ని ఒక అమ్మకపు సరుకుగా తయారు చేయండి. ఈ రోజుల్లో పశ్చిమ బెంగాల్‌లో విప్లవానికి మంచి ధర పలుకుతుంది. "జాత్రా" ప్రపంచం విప్లవ అంశాలతో నిండిపోతుంది. పేరుమోసిన విప్లవ నాటక రచయితలే సినిమాలకు స్క్రిప్టులు రాస్తారు ప్రతి నిర్మాణం మీదా ఎంతో డబ్బు ఖర్చవుతుంది. అమాయక ప్రేక్షకులు పోరాటం గురించీ, హోచిమిన్ గురించీ, మావో-సే-టుంగ్ గురించీ, లెనిన్ గురించీ జాత్రా తప్పుడు కథనాలను చూస్తారు. నిజానికి పశ్చిమ బెంగాల్ లో విప్లవం వినోద ప్రపంచపు గుత్త సొమ్ము. సినిమాలు తీయబడతాయి. జాత్రాలు నిర్మించ బడతాయి. దీనివల్ల మామూలు మనిషి విప్లవం వినోదాన్ని కలిగించే ఒక పద్ధతని నమ్ముతాడు. ఇక వార్తా పత్రికలు, ఇతర పత్రికలు వెలువరించడానికి కోట్లాది రూపాయలు పెట్టుబడి పెట్టబడుతుంది. కుళ్ళిపోవడం మెదడులోనే ప్రారంభంకావాలి!

కఠినమైన సమయం. దీనికంటే ముందు యిలాంటి సమయం వచ్చిఉండను కోను. ఇది పనిచేయవలసిన సమయం. "మనం చేయగలిగిందేదో చేశాం" ఆత్మ సంతృప్తి నీడలో చలి కాచుకుంటూ కూర్చోవలసిన సమయంకాదిది. ఎందువల్లనంటే కార్యకర్తలు ఇవ్వాళ్టి వృత్తిజీవులైన రచయితల్ని క్షమించరు. ఒకవేళ

నడుస్తున్న చరిత్ర పుటల్లోంచి :

"ఎలగిరీ కొండల్లో
ఎలుగురవ్వలు మెరిసె
జావాది కొండలూ
జవజూపి పోరాడె"

తమిళనాడులోని ఉత్తర ఆర్కాట్, ధర్మపురి జిల్లాలు ఈ మధ్య విశేష ప్రచారంలోకి వచ్చాయి. అక్కడి ప్రజా పోరాటం తీవ్ర నిర్బంధాన్నెదుర్కుంటోంది.

ఈ రెండు జిల్లాల్లోనూ వ్యవసాయం ప్రధానంగా బావుల మీద ఆధారపడిందే. వరి ముఖ్యమైన పంట. ఐతే ఇది ఒక కారు పంట మాత్రమే. ఇంకోసారికి చెరుకో, వేరుశనగో, పత్తో వేస్తారు. ఇలాంటి వ్యవసాయ పద్ధతి భారీఎత్తున నిరుద్యోగానికి దారి తీస్తుంది.

తిరుపత్తూరు తాలూకాలో చేసిన ఒక పరిశోధనను బట్టి లక్షా 64 వేల ఎకరాల సాగుభూమిలో 13,344 ఎకరాలు మాత్రమే మాగాణి, మిగిలింది మెట్ట. ఒక్క తిరుపత్తూరు తాలూకాలోనే 10,667 మంది భూమి లేని వ్యవసాయ కార్మికులున్నారు. సహకారోద్యమం కూడా బలంగా వ్యాపించలేదు.

కనీస వేతనాల చట్టం ప్రకారం పురుషునికి రు 7 స్త్రీకి రు. 5 ఇవ్వాల్సి వుండగా వాస్తవంగా ఇస్తున్నది పురుషునికి రు 3 స్త్రీకి రు. 2 మాత్రమే. కౌలుదార్ల పరిరక్షణ చట్టం, రుణవిముక్తి చట్టం కాగితాల మీదనే వున్నాయి. వడ్డీరేట్లు 200 శాతం నుంచి 300 శాతం వరకూ వున్నాయి. సరియైన కూలీ ఇవ్వాలని అడిగినవాళ్ళకు పని ఇవ్వకపోవడమూ, స్త్రీలను అవమానించడమూ ఈ భూస్వాముల రాజ్యంలో

యునరచయితలు తమ బాధ్యతల నుంచి తప్పించుకుంటే ఇవాళ పోరాడుతున్న వాళ్ళు వాళ్ళను కూడా క్షమించరు. చైతన్యవంతుడైన, నిబద్ధుడైన ప్రతి ఒక్క రచయిత బాధ్యతా ఏమిటంటే గతాన్నీ, సాగుతున్న వర్తమాన పోరాటాన్నీ తార్కికంగా గణాంక వివరాలతో చారిత్రిక క్రమంలో ప్రదర్శించాలి. ఉదాసీన రచయితల్ని ఖండించడం మన సమయాన్ని వృథా చేసుకోవడమే. అవతలి వాళ్ళలోనే మొత్తం తప్పుల్ని వెతకడం మధ్యతరగతి మనస్తత్వం. అది మనను మన బాధ్యతలనుంచి తప్పించదు. (అనువాదం : వేణు)

సర్వసాధారణం. ఇంకా ఎన్నో గ్రామాల్లో అస్పృశ్యత కొనసాగుతోంది. ఊరి బావుల్లో హరిజనులు నీళ్ళు తీసుకోవడానికివీల్లేదు. భయంకరమైన పేదరికం నిరుద్యోగం సాంఘిక అణచివేత వ్యవసాయ కార్మికుల్లో నిరసనకూ- ప్రతిఘటనకూ దారి తీసినయి.

ఇలాంటి పరిస్థితుల్లో 70 ల ప్రారంభాల్లో కర్ణాటకలోని హొగెనకళ్‌కు చారు మజుందార్ వచ్చాడు. దారిలోవున్న ఈ రెండు జిల్లాల్లోని ముగ్గురు యువకులు కన్నమణి, తమిళవాసన్, తమిళరసన్‌లపై ఆయన ప్రభావం పడింది. అప్పటినుంచి రగులు కుంటున్న ఈ 'బ్లాస్ట్ ఫర్నేస్' శబ్దాలు ఇప్పుడు మద్రాసు సినిమా హీరో సింహాసనాన్నీ, ఢిల్లీ 'సుస్థిర' సామ్రాజ్యాన్నీ ఒక ఊపు ఊపుతున్నాయి,

× × ×

అగస్టు ఆరు. జొలార్‌పేట సబిన్‌స్పెక్టర్ కొంతమంది పోలీసులతో కలసి ఎలగిరి కొండల్లోకి వెళ్ళాడు. అక్కడ ఐదుగురు నక్సలైట్లు దొరికారు వాళ్ళను తీసుకొస్తుంటే దారిలో బాంబులు పేలి జీపు ధ్వంసమైంది ఎస్.ఐ. ఇద్దరు పోలీసులు ముగ్గురు నక్సలైట్లు చనిపోయారు. : ఈ పత్రికల వార్తే ఎన్నో సందేహాలకుతావిస్తోంది చీకటితోనే బయలుదేరిన పోలీసు బృందం ఉదయం ఐదుగంటలకే నక్సలైట్లను పట్టుకొని తిరిగి బయల్దేరింది. 5.30 కి తిరుపత్తూరు దగ్గర ఈ ప్రమాదం జరిగింది. ఎలగిరి కొండల్లోని రహస్య స్థావరాల్లోంచి ఉదయం ఐదు గంటలకుఎవరినైనా పట్టుకోవడం సాధ్యమేనా? కార్లో బాంబు లెట్లా వున్నాయి? అసలు ఆ నక్సలైట్లు ఎలగిరి కొండల్లోనే అరెస్టు చేయబడ్డారా ? బాంబులు నక్సలైట్ల దగ్గర దొరికాయని చెప్పడానికి పోలీసులే తీసుకుపోయి వుంటారా?

అగస్టు ఏడు. తమిళనాడు అసెంబ్లీ - కాంగ్రెస్-ఐ, డిఎంకె, సిపిఐ, సిపిఐ (ఎం) సభ్యులు 'తీవ్రవాదుల కార్యకలాపాలను అణచివేయడానికి కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి' చెప్పారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తిరుపత్తూరులో ఒక అదనపు ఎస్‌పి నాయకత్వం కింద 300 మంది పోలీసులతో ఒక ప్రత్యేక బృందాన్ని నియమించింది.

అగస్టు 16 న తిరుపత్తూరులో న్యాయవాదిగా పనిచేస్తున్న ఒసిడిఆర్ (పౌర, ప్రజాస్వామిక హక్కుల సంఘం) నాయకుడు పి వి భక్తవత్సలంను, ఆయన సోదరుడు, రేడియో మెకానిక్ అయిన పి ఎ రామానుజంను అరెస్టు చేశారు. వీళ్ళ అక్రమ నిర్బంధాన్ని సవాల్ చేస్తూ పెట్టుకున్న హెబియస్ కార్పస్ రిట్ పిటిషన్ను మద్రాసు హైకోర్టు కొట్టేసింది. ఈ కేసులో బెయిల్‌పై విడుదలయిన భక్తవత్సలాన్ని రాజద్రోహనేరం కింద ఇంకో కేసుపెట్టి అరెస్టు చేశారు.

చరిత్ర పునరావృతమౌతుంది ?

'సంఘర్షణల' అధ్యాయం మళ్ళీ ప్రారంభమయింది.

సెప్టెంబర్ ఏడున యు. ఎన్. ఐ. ప్రశాంతంగా ఒక వార్తను పంపించింది.

"ధర్మపురి జిల్లాలోని మరండహళ్ళి అనే గ్రామంలో జరిగిన 'సంఘర్షణ'లో బాలన్ అనే నక్సలైటు నాయకుడు, 15 మంద ఇతరులు అరెస్టయ్యారు. వీన్ని అరెస్టు చేయడానికి, 'కొద్ది పాటి బలప్రయోగం' అవసరయింది ఈ సంఘర్షణలో గాయాలు తగిలినందువల్ల బాలన్ ఆస్పత్రిలో చేర్చబడ్డాడు.'

సెప్టెంబర్ 1న షణ్ముగన్ సుబ్రమణ్యం అనే ఇద్దరు నక్సలైట్లు 'సంఘర్షణలో మరణించారు.

సెప్టెంబర్ 12న బాలన్ ఆస్పత్రిలో మరణించాడు.

సెప్టెంబర్ 18న జొలార్‌పేట దగ్గర కల్యాతియూరు అనే చోట జరిగిన 'సంఘర్షణ' లో కురువికారన్ కనకరాజ్ అనే నక్సలైటు చనిపోయాడు.

సెప్టెంబర్ 20 నాటికి జరిగిన ఘటనలన్నిటినీ పరిశీలించి ఎక్స్‌ప్రెస్ న్యూస్ సర్వీస్ ఇట్లా రాసింది "నిజాల్ని కనుక్కోవడం అసాధ్యమవుతున్నది. రెండువైపుల నుంచీ ఎలాంటి సమాధానాలూ రావడంలేదు. ఇంతవరకు వెలుగులోకొచ్చిన వివరాలను బట్టి జరిగినదిదెవ్వుండవచ్చు: తిరుపత్తూరు సంఘటనకు సంబంధించిన వాస్తవాలను వివరించడానికై అగష్టు 16న ఒక పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో వుండగా న్యాయవాది పి. వి. భక్తవత్సలంను, ఆయన సోదరుడు పి. వి. రామానుజంను సెక్షన్ 122 (నేరస్తునికి ఆశ్రయమివ్వడం) కింద నిర్బంధించి ఆ తర్వాత బెయిల్‌పై విడుదల చేశారు. ఆ తరువాత సెక్షన్ 124 ఎ (రాజద్రోహనేరం) కింద మళ్ళీ భక్తవత్సలాన్ని అరెస్టు చేశారు. ఈ అరెస్టుకు ఆధారం ఆయన అగష్టు 7౮లో చేసిన ఒక ప్రసంగం! ఇక రాజద్రోహనేరాల వరుస మొదలయింది. అగష్టు 29న "మక్కల్ సీతి" పత్రిక ప్రచురణ కర్త సి చొక్కలింగంను అరెస్టుచేశారు. భక్తవత్సలం అరెస్టుకు నిరసనగా బార్ కౌన్సిల్‌లో మద్రాస్‌బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. వి. శంకరన్ ప్రసంగించాగ. ఈ ప్రసంగం రాజద్రోహకరమని మొదట ఆయన్ని అరెస్ట్‌చేసి, ఆతరువాత 'షార్టుహేండ్ రాసుకోవడంలో జరిగిన పొరపాటు' వల్ల ఇది జరిగిందని కేసు ఉపసంహరించుకున్నారు.

ఈ సంఘటనల అన్వేషణలో ఉండగానే ఇంకో ప్రశ్న మొదలైంది. ధర్మపురి జిల్లాలో బాలన్‌ది పోలీసులు చెపుతున్నట్లు సహజ మరణమేనా అనే ప్రశ్న మసలి మసలి మరుగుతూ పొగలుగక్కుతున్నది.

ఎక్స్‌ప్రెస్ న్యూస్ సర్వీస్ విలేఖరులతో ఒక న్యాయవాది బాలన్ చనిపోయిన వార్త వినగానే ఇట్లా అన్నాడు. "ఈ యువకుడు ఉత్సాహవంతుడయిన కార్యకర్త. భూమిలేని నిరుపేదలు ధైర్యంగా నిలబడడానికి పోలీసులూ భూస్వాములూ సాగించే అణచివేతను ఎదిరించడానికి బాలన్ ఎంతో కృషి చేశాడు"

'కులి వివసాయిగళ్ సంఘం' (వ్యవసాయ కార్మికుల సంఘం), వలిబార్ సంఘం (యువజనసంఘం) లాంటి నూతన శక్తులు ఈ ప్రాంతంలో ఆవిర్భవించడానికి చోదకశక్తి బాలన్. ఇక అప్పట్నుంచి సిపిఐ (ఎం ఎల్) ప్రజా సంఘాలైన ఈ రెండు సంఘాలు గ్రామీణ జీవితంలో ముఖ్య భాగాలయినాయి.

ఒక గ్రామంలో భూస్వామి తనకు అప్పుపడిన ఒక వ్యక్తి భార్య అయిన గర్భిణి స్త్రీనిచెరచడానికి ప్రయత్నించాడు. ఈ సంఘాలు ఆ భూస్వామిని చెట్టుకు కట్టేసి కొట్టాయి. ఆ భూస్వామిని విడిపించడానికి స్థానిక పోలీసు కాళ్ళావేళ్ళాపడవలసి వచ్చింది. ఈ సంఘటన ప్రస్తుతం జానపదుల గీతాల్లో భాగంగా వుంది.

ఎక్స్‌ప్రెస్ న్యూస్ సర్వీస్ సేకరించిన సమాచారం ప్రకారం సెప్టెంబర్ ఐదున బాలన్ ఒక బహిరంగసభలో ప్రసంగించాడు. ఆ రోజే సాయంత్రం ఏడు గంటలకు బాలన్‌నూ, ఇతరులనూ పోలీసులు చుట్టుముట్టారు. అప్పటికి బాలన్‌పై ఏ కేసూలేదు. బాలన్‌ను ఏ వారంటూ లేకుండానే అరెస్టు చేశారు అరెస్టయ్యే సమయానికి ఆయన ఆరోగ్యంగానే వున్నాడు కాని పోలీసులు ఆయనను ధర్మపురి ఆస్పత్రిలో చేర్చారు. ఆస్పత్రి రిజిస్టర్‌లో కూడా ఏ కేసులో నిందితుడో రాయలేదు. ఆయనను అరెస్టు చేసింది 7 గంటలకు, ఆస్పత్రిలో చేర్చింది 8 గంటలకు. ఈ గంటసేపు ఆయననేం చేశారు ? ధర్మపురి ఆస్పత్రి సిబ్బంది చెప్పిన ప్రకారం బాలన్‌ను ఆస్పత్రిలో చేర్చేసరికి కాళ్ళు చితగ్గొట్టబడి వున్నాయి. ఎడమభుజం నుండి విపరీతంగా రక్తం కారుతోంది.

"ఇలాంటి అనుమానాస్పద భయంకర వాతావరణంలో నిజం సాధారణంగా దురదృష్టకరమైనదవుతుంది. ఒకవైపు పోలీసుల కథనం, ఇంకోవైపు ఈ ప్రాంత న్యాయవాదులు, ఉపాధ్యాయులు, రైతులు బాలన్ చిత్రహింసలకు గురయ్యాడనీ, ఆయనది సహజ మరణం కాదనీ భిన్నమైన విషయాన్ని చెప్తూ చేస్తున్న తీవ్రమైన, కనివినీ ఎరగనన్ని ప్రకటనలు."

ఈశాన్య రాష్ట్రాలు, కనపిస్తే కాల్చివేసే కర్ఫ్యూ ప్రాంతాలు అలావుంచి ఎన్‌కౌంటర్‌ల పేరుతో నక్సలైట్లను, సానుభూతిపరులను, నక్సలైట్లనబడేవారిని పోలీసులు పోలీసు స్టేషన్‌లలో చిత్రహింసలు పెట్టో. పట్టుకొని కాల్చివేసో చంపెయ్యడం ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రారంభమైంది నల్లగొండ జిల్లాలో ఇద్దరిని అలా కొట్టి చంపారని, వరంగల్ పట్టణంలో ఇద్దరిని పట్టుకొని గొర్రెకుంట గ్రామంలో కాల్చి చంపారని ఆయా జిల్లాల పౌరహక్కుల సంఘాలు ఆరోపిస్తూ న్యాయవిచారణ కోసం డిమాండ్ చేసాయి.

పుస్తక సమీక్ష

'సమాజానంద స్వామి'

దేవీ ప్రియ

కార్టూన్ కవితలు

హెచ్చార్కె

ఈ మధ్య వస్తున్న సాహిత్యంలో వ్యంగ్యం, సెటైర్ బాగా తక్కువయ్యాయి. ఇవి అవసరంగా రావలసివున్న ఉద్యమ సాహిత్యం కూడా యీకోణాన్ని దాదాపు నిర్లక్ష్యం చేసిందనే చెప్పాలి. ప్రదర్శనా రూపాలైన రాజకీయవీధిభాగోతాలూ (కానూరి గారి 'ప్రగతి' 'కుట్ర'లాంటివి.) పాటలూ (గద్దర్ 'సాయిబాబా' పాట లాంటివి) అటుంచితే, శత్రువు నొకకేతిగాన్ని జేసి నలుగురి ముందు నవ్వులపాలుచేసే వ్యంగ్యసాహిత్యం విషయంలో వచన కవిత దాదాపు మూగవోయింది. వరవరరావుగారి "జాతీయకోడి" (స్వేచ్ఛ), నలంద్ర "నాశనం" (వేడిగాలి) లాంటి కవితలు చెదురుమదురుగానే కనిపిస్తాయి.

నిర్లక్ష్యం చేయబడిన యీ ప్రక్రియలో ముందుకొస్తున్నాడు-ఈతరం కవుల్లో ఒక బలమైన వచన కవి దేవీప్రియ.

"ఉల్లిబ్రా చిహ్నాల లాంకోటూ, పాంకోళ్ళూ" కాదుగానీ; మోడరన్ సూటు, భుజానికీ ట్రాన్సిస్టరూ, భూస్వామ్య సమాజ మేధావి చిహ్నాలైన చుషల తలకట్టు,

---

రమీజాబీ సంఘటన సందర్భంగా హైదరాబాదు నగరంలో సయీద్ పహిల్వాన్‌ను పోలీసులు కాల్చి చంపారు. గూండాతో గానీ, నేరస్తుడితో గానీ, హంతకుడితో గానీ వాళ్ళు అనుసరిస్తారని భావించే గూండా, నేర, హంతక పద్ధతితోనే ప్రభుత్వం వ్యవహరించవచ్చునా అన్నది మళ్ళీ ఒకమారు ప్రజాస్వామ్యవాదులందరూ అటు ప్రభుత్వాన్నే కాదు ఇటు తమకుతాము కూడా ఆత్మశోధనతో ఆలోచించవలసిన సమయం వచ్చింది. సాయుధ పోరాట రాజకీయాల్ని విశ్వసించే రాజకీయ ప్రత్యర్థుల్ని అణచటానికి ప్రభుత్వం ఏ పద్ధతిననుసరించినా అడగని చట్టబద్ధులందరూ చట్టాన్ని అతిక్రమించి ప్రభుత్వం విసిరే పాశవిక హస్తానికి ఎప్పుడూ అందుబాటులో వుంటారన్నది అనుభవంలో వున్నదే. 1. 10. 80

బొమగడ్డం, భిక్షపాత్ర (దానిలోని వ్యాట్ సిక్టీస్ నైన్ యిప్పటిదే ననుకోండి) కమండలాన్ని గుర్తుకుదెచ్చే పైపూ పట్టుకుని సమాజానందస్వామి (ముఖచిత్రం) సమాజా ఆనందింప జేస్తానంటూ-దానిమీద వ్యాఖ్యానం కూడా చేస్తున్నాడు. ఆనందింప జేయవలసిన స్వామి కర్తవ్యం ఒక్కొక్కచోట కవితా వస్తువుకు భారంగా తయారయిన మాట కూడ నిజమే.

కార్టూన్ కవిత స్వభావం రీత్యానే వ్యతిరేకాత్మకమైన (నెగిటివ్) కవితా ప్రక్రియ. విషయాన్ని తేలికచేసే ప్రక్రియ. ఈ రూపంలో మిత్రుల గురించి బరువైన విషయాల్ని ప్రస్తావించడం ప్రమాదకరమే. ఉదాహరణకు మావో మరణించిన తరువాత అని ఫుట్‌నోట్ పెట్టిన కవిత (50 వ పేజీ) బరువైన అంశాన్ని కృతకంగా తేలిక చేసి, గందరగోళంచేసింది.

"మానవశక్తికి ప్రతీక-మననేస్తం చైనా-నవగీతం వినిపించే-నేటి ఎర్రమైనా" అని హృద్యంగా ముగిసిన యీ కవిత, అక్కడ విప్లవం, ప్రతిఘాత విప్లవాల మధ్య సాగుతున్న పోరాటాన్ని "పాతరకంకొట్లాటలు-చూస్తున్నది నవచైనా-పవర్ "పోలిటిక్స్" కీడు చేస్తాయని రుజువైనా-"అని, పెట్టుబడిదారీ సమాజంలోని "పవర్ పోలిటిక్స్" గా చిత్రిస్తూ ప్రారంభమవుతుంది ఇది విషయాన్ని తేలికగా చేయడమే కాదు, దానికి అన్యాయంచేయడంకూడా.

ఇది కార్టూన్ కవితకు వస్తువు కాదు. కార్టూన్ అనగానే ఒక విసురు. హేళన, అతి బాధాకరమైన అంశాన్నే బాధాకారకుని మీద విసురు రూపంలో వ్యక్తీకరించడం ఈ పని చేసినచోట సమాజానందస్వామి మాటలు మెలికల శాస్త్రిల్లా పని చేశాయి.

"కర్ణాటకలో కాంగ్రేసై" గెలిచినప్పుడు రాసిన "చెయ్యి" (పేజీ.10) కవితలో, "స్వామీ మాకళ్ళ పొరలు తొలిగే దింకెప్పుడు ? చెంపమీద అమ్మచెయ్యి ఛళ్ళున పడినప్పుడు" నియంత ఇందిరపై ప్రజలకు యింకా మిగిలిపోయిన భ్రమల మీద యీ నాలుగు పాదాల సెటైర్ ఒక చెంపపెట్టు, మళ్ళీ— అది కాదుగురూ అని భుజంమీద చెయ్యేసిన ప్రాణమిత్రుని మందలింపు రూపంలోనే.

సమాజంలో విలువలు అంతకంతకు దిగజారి పోతున్నాయి. ఈ బాధాకరమైన విషయాన్ని వ్యంగ్యంగా, బలంగా వ్యక్తీకరించడం కావ్యంలో మొత్తంగా సాగిపోయే అంతర్వాహిని.

చెప్పేదానికీ చేసేదానికీ మధ్య వైరుధ్యం వంచనకు నగ్నమైన రూపం. సామాజిక శక్తులు చైతన్యం పుంజుకునే కొద్దీ దోపిడీ శక్తులు నాలికలను తాటిమట్టల

కన్న హీనంగా ఆడిస్తూ "సోషలిజం, ప్రజలూ" నని విపరీతంగా వాగుతాయి. కాని మరుక్షణమే ఆచరణ వారి పలుకుల బండారాన్ని బయట పడేస్తూనే వుంటుంది. పలుకులకూ, పనులకూ మధ్య యీ వైరుధ్యాన్ని చక్కగా, తేలిగ్గా ఎత్తిచూపి కుహనా రాజకీయ నాయకుల మొగంమీద నవ్వేసే కవిత లిందులో చాలా వున్నయ్.

"పీక పిసికిన ఖూనికోరే - శవంపైబడి ఏడ్వడం - అధిక ధరలని అదే పనిగా గుట్టు వీధికి ఈడవడం .. నవ కుబేరుడు దానమిచ్చిన నిధులనేమో గతకడం పేద పౌరుల పేరు జెప్పుక-దొంగబతుకులు బతకడం."

"అమ్మనూ, నాన్ననూ చంపేసి, అనాథను బాబోయ్ అని ఏడ్చినట్లుంది" అనే సామెత మన పాలకవర్గాల మొసలి కన్నీళ్ళకు సరిగ్గా సరిపోతుంది. నామెత విన్నప్పటి పూర్తి అనుభూతిని యీ కవిత యిస్తున్నది.

హరిజనులకూ, బడుగు వర్గాలకూ ఏదో ఒరగ బెడతామని వాగ్దానాల వర్షం కురిపించి పబ్బం గడుపు కుంటున్నాయి పాలకవర్గాలు. ఇవాళ వాళ్ళ ఊసెత్తని పాలకవర్గ రాజకీయపార్టీ లేదు. హరిజన కాలనీలు వూరి బయటకు విసిరేయబడడం గ్లోరింగుగా కొనసాగుతున్నా-దాన్నే 'అభ్యుదయ' మని రాస్తున్న "కుక్క బిస్కెట్" కవిగాళ్ళ గురించి -

"అంటరానితనము గూర్చి- జంటకవుల ఆశుకవిత- హరిజనాభ్యుదయంబు వలయు,- కానీ...- పురమధ్యమునందు గాదు." భావాల్లో భాషలో భూస్వామ్య సమాజాని కంటిపెట్టుకొన్న యీ గబ్బిలాయి కవివరేణ్యుల గురించి చెప్పడానికి 'హరి జనా.' అంటూ వారి భాషనే, యాసనె వాడుకోవడం బాగా నప్పింది.

ఇలాంటి ఉదాహరణలు పుస్తకంలో కోకొల్లలు— "దొందూ దొందే" "గాలి వాలు", 13, 14, 32, 42 పేజీల్లో కవితలు యిలాంటివి (వాటికి శీర్షికల్లేకపోయె, నేనేం చేయనూ- సమీక్షకుడు)

కాని, సమాజానందస్వామి పప్పులో కాలేసిన సందర్భాలు కూడా కొల్లలే. కవితార్థం ప్రయోగం మాటున మరుగుపడిన కవితలు వదిలేస్తే, లక్ష్యాలు తాకుమారె బాణాలు వృధా గావడమే గాకుండా, మిత్రులను తాకుతున్నవి కూడా పుస్తకంలో చోటు చేసుకున్నాయి.

కర్ణాటకలో కాంగ్రెస్సెను గెలిపించినందుకు మందలింపు బాగానేవుంది, కానీ "సిప్పంటుకు కొంపంతా- తగలడినాహ్వవ్వ...? ఒక్కొకడూ ఒక నీరో- చాలు యింత బువ్వ" అని బువ్వ దొరుకుతుందని భ్రమపడినందుకు సామాన్య ప్రజానీకాన్ని "నీరో" లని తిడుతున్నాడు. ప్రజలు భ్రమలకు గురయ్యారు. వంచించబడ్డారు.

విప్లవోద్యమం బలపడే కొద్దీ, వంచనను సమరశీలంగా బట్టబయలు చేసే కొద్దీ యీ భ్రమలు పోతాయి. తిడితే పోవు ఒక్క మాటలో వాళ్ళ మన దాడుల్లో ఏ రూపానికి లక్ష్యం కారాదు. హేళనాత్మకమైన దాడికి మరీనూ. చాతనయితే, గియితే మన కవిత వాళ్ళను ఎడ్యుకేట్ చెయ్యాలి.

కాని, సమాజానందస్వామి కాంగ్రెస్సెకీ, మరో పాలకవర్గ పార్టీకీ ప్రత్యామ్నాయంగా చూపుతున్న రాజకీయం ఏమిటి? "సంహాలకు- జూలుండును- సిన్మాలకు క్నాలు డును. మనిషికి ఒక- రూలుండును- పోలిట్రిక్సు కేముండును ...జావలకూ రీతుండును - "పొలిటికలకు" ఏముండును ?!" రాజకీయాల్నంతా ఒక ముద్దగా చేసి తూలనాడే సమాజానందస్వామి పాలకవర్గ రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా వుండా, ల్సిన ప్రజా రాజకీయం గురించి ఏమీ మాట్లాడడు.

మున్సిపాలిటీని "టాక్సుపూల అలివేణి- చి॥ సౌ॥ దోమలరాణి-"యనీ "పురపాలక దోమగారు- ప్రతియింట వుండగా- రేడియోలు, గ్రామఫోన్లు- ఇంకెందుకు దండగ" యనీ హేళన చేయడం బాగానేవుంది. కాని దానికి పరిష్కారంగా "ఉద్యోగుల హృదయాలను- ఊడ్చండోయ్ శుభ్రంగా- ఊరంతా తనకు తానె మారుతుంది హృద్యంగా"నని వుద్యోగుల మీద అదీ అందరుద్యోగులనూ ఒకటిచేసి విరుచుకుపడడం లక్ష్యాన్ని (శత్రువును) మరుగుపర్చడం కాకుంటే మరేమిటి?

సమాజంలో ప్రతి వుద్యోగికీ అపుడున్న వేతనం కన్న ఎక్కువ కావాలని కోరుకునే హక్కుంది బ్యాంక్ ఉద్యోగుల గురించి "ఆకాశంమీద వారి-వేతనాల ఆట- మట్టిగపడతరేతర-ఉద్యోగుల నోట"అంటూ దాడిచేస్తున్నాడుస్వామి. ఒకరంగం లోని వుద్యోగుల జీతాలు పెరగడమే యితర వుద్యోగుల నోట మట్టి పడడానికి. కారణ మనడం అన్యాయం. ఒక సెక్షన్ ప్రజలను మరొక సెక్షన్ ప్రజలకు వ్యతిరేకం చేసి పబ్బం గడుపుకోవాలనుకొనే పాలకవర్గాలు వాడుకొనే మాట యిది. ప్రతి వ్యక్తి తానున్న స్థితినుంచి మెరుగైన జీవితం కావాలని కోరుకొంటాడు దాని కోసం యితర ప్రజలమీద దోపిడీకి పూనుకుంటే చెంపపెట్టు పెట్టాల్సిందే. కానికవిత నెత్తిమీద గీసిన బొమ్మ సజెస్టు చేస్తున్నట్టు వారు సమ్మెకు పూనుకుంటే, వారి సమ్మె మీద విరుచుకు పడడం "ఇతరేతర వుద్యోగుల నోట మట్టి" పడడానికి కారణమైన అసలు శత్రువును మరుగుపర్చడమే అవుతుంది.

సమాజంలో విలువలు కుళ్ళిపోయాయి, పోతున్నాయి. "కలల నవలలు", "బురదేశ్వరి రచనలు", "ఢిషూం ఢిషూం సిన్మాలు" మెండయ్యాయి మరి దానికి కారణమేమిటి? ఈ సమస్యకు పరిష్కారంగా ఎవరిమీద దాడి చెయ్యాలనేది కీలకమైన ప్రశ్న.

23వ పేజీలోని కవితలో "పరిశ్రమని స్థాపిస్తావా? సరాసరి నా చెంతకు రా!-సచివేశ్వర సిఫార్సు లెటరూ-నిఖార్సైన సీసా ఒకటి-నిషాగాలి వీచే చోటా-ముడి సరుకులు పరిశ్రమలకు- ... మూడు పూలు ఆరు బీరులై-పరిశ్రమలు పరిఢవిల్లితే- సలు గురితో నాకూ మోదం-లేదా మన జాతికె ఖేదం-(ఆరుబీరు యనుకంమీద తమకం బాగుండలేదు ఇంతకూ విషయం అది కాదు.) పరిశ్రమలు పరిఢవిల్లక పోవడానికి కారణం ఏమిటనేది. "సిఫార్సు లెటరూ, నిఖార్సైన సీసా"పరిశ్రమకు ముడిసరుకులు ఎందుకయ్యాయి.

ఖాళీ వుందని తెలుసుకోవడం, దాన్ని నిజాయితీగా చిత్రించడం ఒకపని, ఆఖాళీ ఎందుకేర్పడింటో, ఖాళీప్రదేశంలో సిఫార్సులూ, సీసాల కుళ్ళు ఎందుకుచేరు తున్నాయో తెలుసుకోవడం మరోపని. ఈ రెండో పనిగురించి పట్టించుకోకుంటా, యధాతథ స్థితిలో పరిశ్రమలూ పరిఢవిల్లవు, వ్యవసాయమూ వికసించదు.

సామాజికవుత్పత్తి సంబంధాలు సామాజిక వుత్పత్తి శక్తుల పురోగమనానికి అడ్డంకిగా తయారైన దశ మన సమాజానిది ఈ వుత్పత్తిసంబంధాలను బద్దలుకొట్టి వుత్పత్తి శక్తులను విముక్తి చేయకుండా సమాజం పురోగమించదు. పురోగమించక పోవడం అసహజం. ఆ దశలోనే వస్తువు "కుళ్ళు"తుంది.

ఈ ప్రతిష్టంభనను బద్దలు కొట్టే పని జరుగుతోంది. వేళ్ళు నల్చుకుపోయినా రక్తాలుకారినా, కండలు పిండైనా సరే సామాజిక పురోగామి శక్తులు ఈ పోరాటంలో నిమగ్నమైవున్నాయి మంట చిన్నదే యింకా. కాని ఇది దావానలమయ్యే సూచనలు వ్యక్తమౌతూనేవున్నాయి.

"హేతువాదశక్తులకు-పరమ మూఢభక్తులకు-గోదా సంసిద్ధం- సాగుతోంది యుద్ధం" అనీ "అయితే, ఈ సంఘానికి-ముక్తి యెపుడుదేవా ?-దేవుడనే జైలు నుంచి బయటపడిన తక్షణం" అనీ — మొత్తం భూస్వామ్య ఆర్థిక, సామాజిక అంశాలనుండి భూస్వామ్య భావజాలంలో భాగమైన "దేవుణ్ని" వేరుచూపి ఆ విషయంలో విజయమే "సమాజానికి విముక్తి తక్షణం" కలిగిస్తుందనే దాకా వెళ్ళాడు. చంపబడినా, జైల్లో మగ్గుతున్నా ఆగకుండా (పునాదిలో మార్పు లక్ష్యంగా) సాగుతున్న నిజమైన భూస్వామ్యవ్యతిరేకపోరాటాల్ని-ఈ కావ్యంమేరకు-చూడలేకపోయాడు. పోగా సమస్యకు పక్కదార్ని పరిష్కారంగా సూచించాడు. మొత్తంనుండి భాగాన్ని విడదీయడమే గాక, భాగాన్నే మొత్తంగా సూచించాడు.

"ఆబోతుల యుద్ధంలో-ఆవుదూడ నలిగినట్టు, అంగోలా ఘర్షణలో- అర్థమైతే ఆదేగుట్టు-గుట్టు నెరిగి బలిపశువా-ఎదురు తిరిగి రంకె పెట్టు-పట్టుకున్న సైతానులు పారిపోకపోతే ఒట్టు" అని అస్పష్టంగానైనా ఒకనాటి పోర్చుగీస్ ఆఫ్రికా వలస అంగో

నవల - సీరియల్

చౌ లి-పో

రెండవ భాగం



ఉప్పెన

(గత సంచిక తరువాయి)

12

పేద రైతులు, కంబార్లు, మధ్య తరగతి రైతులు ఏకంగా వుండేందుకు ఓ మీటింగయింది. లీగ్ ఎత్తేసి మధ్య తరగతి రైతులు కూడా రైతు సంఘంలో చేరేరు. కువోని సంఘం చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఏడుగురు కమిటీ మెంబర్లలోను ఇద్దరు మధ్య తరగతి రైతులు. ప్రస్తుతానికి బుగతల సొమ్ము కోసం వెదకడం మాని

లాలో-అమెరికన్‌సామ్రాజ్యవాదుల, రష్యాసోషల్ సామ్రాజ్యవాదుల పోటీలో అంగోలా ప్రజలు తుపాకి మందు కావడాన్ని చూడగలిగిన దేవీ ప్రియ కార్టూన్ కవితలు మన సమాజాన్ని దాని అసలు రూపంలో—వర్గ సమాజంగా చిత్రించడంలో, పురోగామిపోరాట వర్గం పక్షంలో నిలబడడంలో విఫలమయినాయి.

"కొత్తమేడ బాల్కనీలో-కూచుంటే, వర్షం హరివిల్లుతో, చిరుజల్లులతో-అందమైన దృశ్యం -.. పూరిగుడిసె కారినపుడు-మట్టిమిద్దె కూలినపుడు-ఎదిగొచ్చిన పంటచేను-కంకి రాలిపోయినపుడు-ఓ అందమైన వర్షం ఎవరికుంది హర్షం" అని ఒక కవితలో వర్గ వైరుధ్యాన్ని చక్కగా ధ్వనించిన సమాజానంద స్వామి రాజకీయంలో ప్రజారాజకీయాల్ని వేరుచేసుకోలేక పోయాడు. ఒక్కమాటలో సమాజానంద స్వామి ఈ కావ్యంలో విలువిద్యను ప్రాక్టీస్ చేసుకున్నాడు. నిర్ణయాత్మకంగా విల్లుసారించడం యిక ముందు చేస్తాడని ఆశించడానికి పెక్కు తలు దాఖలాలు.

సంవత్సరాది పండుగ గురించి ఆలోచించాలని సంఘం నిశ్చయించింది. ఒక్కొక్క రికి నాలుగున్నర వీశెల మాంసం, రెండున్నర కిలోల గోధుమ చొప్పున పేద రైతు లకు కంబార్లకు పంచేరు. మధ్యతరగతి రైతుల కొక్కొక్కరికి ఒకటిన్నర వీసెల పందిమాంసం, ఒగకిలో గోధుమ పంచేరు ఈ పంపకానికి మధ్య తరగతి రైతులు కూడా అంగీకరించేరు. ఎందుకంటే వాళ్ళందరికి పందులు, గోధుమపంట వున్నాయి. అదీగాక వాళ్ళవి పెద్ద కుటుంబాలు. కుటుంబానికి వచ్చేదంతా లెక్కచూస్తే దాదాపు పేద రైతులకు పంచినంత వస్తుంది పేదరైతులకేమో వచ్చే ఏడాదికి పంటగింజలైనా లేవు

అంతా పంచడం అయేక పాయి భార్య, లీకీలాన్ కలిసి యింటికి వెళ్తూ ఈ ఏడాది ఆర్మీ డిపెండెంట్లకి,* ఏ ఏ బహుమతులివ్వాలో చర్చించు కుంటున్నారు.

"ఈ ఏడాది కొత్త పద్ధతిలో యివ్వాల. అందరికీ ఒకే మాదిరి మాంసం. గోధుమ పంచటం కాదు. కొందరికి గుడ్డలు కావాల్నేమో. ముందు ఎవరికేటి అవస రమో తెలుసుకుని అదే యివ్వాలి. చావో కుటమానం నూడరాదా ? చావో కొడుకు సో-చు కాళ్ళకి జోల్లు లేవు. ఆడికి జోల్లిస్తే ఆలకి సంబరం." అంది లీకీ-లాన్.

"ఇది బాగున్నాది. రేపు మీటింగులో సెపదాం. అవుసూ. రేపు పన్నెండో నెల, ఇరవై నాలుగో తేది. చావో భార్య లోపల్నే వుండి మొగుణ్ని తల్సుకుని ఏడుత్తా వుంటుంది నీతో పైకి తీసుకుపో. నాసింటికిపోయి కాంగ్ కింద సిప్పు రాజేత్తా" నంది పాయి భార్య.

లీకీ లాన్ చావో యింట్లోకి వెళ్ళేసరికి చావో భార్య కళ్ళు తుడుచుకుంటూ మసకవెలుతురులో కనిపించింది. సో-చు కాంగ్ మీద నుంచి కిందకి దూకి లీకీ-లాన్‌ని కాంగ్ మీద కూర్చోబెట్టేడు. ఆమె సో చుని ఒళ్ళో కూర్చోబెట్టుకుని బోలెడు కథలు చెప్పింది. ఓ పందిపిల్లని తోడేలు ఎత్తుకుపోవడం, ఓ కోడి అరవకుండానే గుడ్లు పెట్టడం, పులి- ఎలుగుబంటి కథ- ఇలా ఎన్నో చెప్పింది. సో-చు విరగబడి నవ్వేడు. సో-చు సంబరం చూసి తల్లి కూడా ప్రసన్నమయింది. గదంతా నవ్వులతో నిండి పోయింది. సో-చు క తెర, రంగు కాగితాలు తెచ్చి బొమ్మలుచేసి పెట్టమన్నాడు. నీలం బాతొకటి, ఆకుపచ్చ పందిని ఎర్రపువ్వు క త్తిరించి, కిటికీ ఆద్దానికి అంటిం చింది లీకీ-లాన్. మధ్యలో ఎర్రపువ్వు, ఆ పెపుబాతు, యీ వేపు పంది.

ఇంతలో పందులకా పరి "వు" గదిలోకొచ్చి బట్టలమీది మంచు దులుపుకుని బొమ్మలు చూసేడు.

* వీరుల కుటుంబాలు.

"బాతు, పంది పువ్వు చూసి పొంగిపోతున్నానన్నమాట" అని నవ్వేడు. మళ్ళీ ఇల్లు నవ్వులతో ప్రతిధ్వనించింది. లీకీ-లాన్ వెళ్ళిపోతుంటే సో-చు ఆపి "పందిని తోడేలు తినేస్తాది కదా- మరి ఓ పందుల కాపరిని కూడా కత్తిరించవా!" అన్నాడు.

"అడుగో, నీ పందులకాపరి" అని "వు" ని చూపించింది.

"ఒద్దు. ఈఁడు మరీ పెద్దోడు" అని ఆమెని గట్టిగా చుట్టేసుకున్నాడు సో-చు వాడి పట్టు విడిపించుకుని లీకీ-లాన్ బయటకు పరుగెత్తి "ఏడవకురా అబ్బీ, మళ్లొచ్చి మంచి బొమ్మలు కత్తిరిత్తా" నని కేకేసింది.

13

మంచులో తడుస్తూ పాయి భార్య ఇంటికెళ్ళి తలుపు తీసింది. లాంతరు వెలిగించే లోపే కాంగ్ మీద నుంచి పెద్ద చప్పుడుచేస్తూ ఏదో దూకింది. భయపడి పారిపోబోయింది. ఇంతలో-

"నానేనే షూ-యింగ్!" అని వినబడింది,

ఆ గొంతు గుర్తు పట్టి ఆమె ఆగింది కాని మాట్లాడలేకపోయింది. గుండె దడ తగ్గలేదు. పాయి ఆమెని గట్టిగా కావలించుకున్నాడు

"ఏటది, ఎవులో పోకిరోడని బయపడిపోనానుకదా!" అని మెత్తగా చివాట్లేసింది.

అతని బలమైన చేతిని గుండెల కానించుకుంది. గుండె లెగిరెగిరిపడుతున్నాయి బైట మంచు మెత్తగా నేలమీద పడుతోంది. ఇరుగుపొరుగు ఆడవాళ్ళు పాడుకుంటున్నారు. వాళ్ళిద్దరు ఒకరిచేతుల్లో మరొకరు వుండిపోయేరు పాయి భార్య నెమ్మదిగా పట్టు విడిపించుకుంటూ,

"ఎప్పుడొచ్చేవసలు?" అని అడిగింది.

"గంటలు గంటలై పోనాది. నీ కోసం కాసుకొనున్నా. ఎవులింటికేనా ఎల్లినావేటి?"

"ఎవులింటికేనా ఎల్లేందుకు నాకు టైమున్నాదేటి?"

లాంతరు వెలిగించింది.

నాలుగైదు రోజులకిందట, సంవత్సరాదికి ఇంటి కొస్తున్నట్టు ఉత్తరం రాసేడు పాయి. ముందే రావడంవలన యీ ఆశ్చర్యం. రాకరాకవచ్చిన మగడితో ఏ ఆడదానికైనా గొప్ప ఆనందంగా వుంటుంది. కాని యీ సరదా ఎంతోసేపు నిలువలేదు. పాయి భార్య జనపపుల్లతో లాంతరు వెలిగించి నవ్వుతున్న మగడిని దీపం వెలుగులో పరిశీలనగా చూసింది. అందమైన కనుబొమలు చిట్లించి, పళ్ళుపిగించి "పన్నాగ్గీసేక ఒక్క వుత్తరం రాసేవు. నాను యాదస్తుంటేగా ?" అని గొణిగింది.

"పనొగ్గిసి వుత్తరాలు రాయాలా ? ఇంకా ఎనకబడే వున్నావన్న మాట"

ఆఖరిమాటకి ఆమెకిచివుక్కుమంది. కోపంగా సమాధానమివ్వ బోయిందిగాని. అతనొచ్చి గడియ కాకుండానే తగువెందుకని తటపటాయించింది. మరో జనపపుల్లతో పెటగదిలోని కాంగ్ కింద నిప్పురాజేసింది ఆమెవంతు పంది మాంసం ఇంకాకాంగ్ మీదేవుంది. దాన్ని వండేందుకే ఆమెకి టైంలేదు . ఈ మధ్యమరీ తీరిక వుండడంలేదు. తనని "ఎనక బడే వున్నా" వంటాడా , అన్యాయంగా ? తన మగడు ప్రభుత్వ సర్వీసులో చేరగానే ఆ వర్కర్లంటే ఆమెకు గౌరవభావం పెరిగింది. రైతుసంఘం తనకప్పగించిన పనులను తనసొంత పనులకన్నా జాగ్రత్తగా చేసింది. కాస చాంగ్ ఫు-యింగ్ లీకీ-యంగ్ సంఘాన్ని మంటగలిపేరు తాగి తందనాలాడేవారు. తనో సారి తెగువగల ఆడవాళ్ళనుకొందరిని కూడగట్టి ఆఫీసు మీదకెళ్ళి

"నువ్వా ఓ ఆఫీసరువేనా ? ఆఫీసులో ముండలతో మజాసేస్తావ్, రోజంతా తాగి, జూదాలాడతావ్ మా కల్లలో కారంకొడతావా!"

అని చాంగ్ఫూ-యింగ్ని నిలేసింది. తనకిపిచ్చి పట్టిందని చెప్పి లీకీ యంగ్ సైనికులతో వెళ్ళగొట్టించేడు. అప్పటినుండి తను రైతుసంఘంతో తెగతెంపులు చేసుకుంది. లీకీ — లాన్సి ఆమె మాట అవమానించబోతే పాయిభార్యే ఆమెని ఆదుకుంది భూసంస్కరణ కార్యకర్తలు తిరిగొచ్చేక ఆమే, లీకీ-లాన్ ఎంతో వుత్సాహంగా పనిచేసేరు. పగలు, రాత్రి కామందుల సొమ్ము వెదకడంలో తామూ సాయపడ్డారు. యువాన్ మావో మహిళలందరిలోకి ఆమే ఎక్కువ పనిచేసింది. అలాంటిదాన్ని, యిన్నాళ్ళకు మగడొచ్చి "ఎనకబడే వున్నా" వంటాడా ?తనని ఎంతతక్కువ అంచనా వేసేడు! కాని తనకుగాతనేఏ చెప్పగూడదు, అతనినే తెలుసుకోనీ, అనుకుంది.

పాయి లాంతరు బల్లమీద పెట్టి ఫౌంటెన్ పెన్తో పుస్తకంలో రాసుకోసాగేడు. అతను రాయడం కొత్తగా నేర్చుకున్నాడు కొంత డబ్బు కూడబెట్టి పెన్ను కొనుక్కున్నాడు. అవకాశం వచ్చినప్పుడల్లా దానిని వాడుతుంటాడు. పాయి భార్య

కుంపటి లోపలకు తెస్తూ బల్లమీదకు వంగి రాసుకుంటున్న భర్తని చూసింది. నీలం రంగు యూనిఫారంలో బలమైన చేతిని బరువుగా, నెమ్మదిగా కదుపుతూ అతిప్రయాస మీద రాస్తున్న భర్తనిచూస్తే సిసలైన గివర్నమెంట్ వర్కర్ లాగున్నాడు. ఆమె కోపం గాలికెగిరిపోయింది. కాంగ్ చివర కూర్చుంటూ, ప్రేమగా.

"ఇంకా కడుపు కాలట్లేదా? తినేందుకేటయినా తెద్దునా?" అని అడిగింది.

పాయి రాసుకుంటూనే తల అడ్డంగా వూపేడు:

"ఏటొద్దు. నువ్వుగాని మయిలాసంగింలో సేరినావేటి?"

"నాను సేరదఁవా? ఏల సేరాల?" అంది అతన్ని ఆటపట్టించడానికి.

ఇది వినేసరికి అతని మొహం వాడిపోయింది. రాయడం ఆపేసి,

"ఎందుకు సేరాలంటావా? నీకది కూడా తెల్దా"? అన్నాడు కళ్ళు చిట్లిస్తూ విసుగ్గా,

"నాకేటీ తెల్దు, నువ్వెల్లి పోనావాయె నాకిక్కడ ఎవులు సెప్తారు?" అంది కొంటెగా.

"నువ్వే అడిగి తెల్సుకోవాల"

"అలా అడిగితే అందరితో సోది వాగేనంతావ్?"

"నిన్ను సూత్తాంటే పిచ్చెత్తి పోతన్నాది. షువాంగ్‌చెంగ్‌లో ఆడోల్లు గవర్మెంటు వర్కర్లుగా పనిసేత్తన్నారు. ఆల్లెంతో దయిర్నంగా జవాబులు సెప్తారు. నువ్వేటినాగ, అన్నీ పాత కవుర్లే సీ. నువ్వు నాతోగాని షువాంగ్ చెంగ్ వత్తే నేను సిగ్గుతో సివికి పోవాల. ఇంత పాతకాలపు దానివేటే!"

షువాంగ్ చెంగ్ ఆడవాళ్ళని మెచ్చుకునేసరికి అతని భార్యకి వుడుకుమోతు తనమొచ్చి,

"అవును, నాను పాతకాలపుదాన్నే, అయితే ఏటంతావ్? నీకు సముజ్జీని కట్టుకో" అంది పెంకెగా.

"పిచ్చిదానా, మయిలా సంగంలో సేరకుంతే బూస్వోవుల్ని, బుగతోల్ని ఎలా పట్టుపెడతాఁవేఁ? మనం "ఎక్తిగతవాదం" ఒగ్గిసి ఒక్కటైపోవాల. ఒక్కలమే ఎన్నాలు పోరాడీగలం? నీకు సువ్వాలోసించుకు ముందడుగెయ్యి." అన్నాడు పాయి జాలిగా చూస్తూ.

"వ్యక్తిగతవాదం" అన్నమాట పాయి భార్య యింతకుముందు వినలేదు. షువాంగ్ చెంగ్ "సంగం"× తన పెనిమిటిలో చాలా మార్పు తెచ్చింది ఇప్పుడు

× Public security bureau

వింతగా మాట్లాడుతున్నాడు. అతను సియాపో అంత ఎదిగాడో లేదో పరీక్ష చేయా లనిపించింది.

"అందరూ ఏకమవాలంటావా ? అయితే ఏటి నాబం ? పేదోలు పేదోల్లే, వున్నోలు వున్నోల్లే. అంతా మన కరమ. ఉన్నోడు పూసిక పుల్లేనా ముట్టకున్నా కుద బలిసిపోతాడు. సుక్క కుంకకుండానే లేసె మల్ల సుక్క పొడిసిందాకా పన్జేసినా పేదోడు పేదోడుగానే వుండిపోతాడు. మన తాతలు ఆల్ల తాతలు కూడా అలా బతికి నోలే. ఇది కరమ కాదామరి ?" అంది అమాయకత నటిస్తూ

"ఓరి, నువ్ ఏదాంతివైపోనావేటి ?" అని ఫెరగబడి నవ్వేడు. ఆపెద ప్రశ్నకి తిన్నగా జవాబు చెప్పకుండా ఆమెనే ఎదురు ప్రశ్నించేడు: "దోపిడీ అంటేనీకెరికేనా!" అని.

"ఆఁఆఁ, ఎరికనేదే!" అంటూ నవ్వింది పాయి భార్య.

కాని ఆమెకి 'దోపిడీ'కి అర్థం బాగా తెలుసు. 'తు' సొమ్మంతా పేదవాళ్ళని దోపిడీ చేసి సంపాయించిందే. రైతు సంఘం ఆ 'దోపిడీ ధనాన్నే, గుంజుకుంది దానికే లెక్కలడిగింది. వైద్యుడు 'తు' ముఖం మీదకు లెక్కల బల్ల పెట్టడం ఆమెకు బాగా గుర్తు. పెనిమిటి సత్తా తేల్చుకోవడానికే ఇప్పుడు ఏమి తెలీనట్టు నటిస్తోంది. భర్త తన ఆట కనిపెట్టనందుకు ఆమెకి నవ్వొస్తోంది కాని నవ్వాపుకుని, అమాయ కత నటిస్తూ, అతను పార్టీ ట్రైనింగ్‌స్కూల్లో నేర్చింది వివరిస్తూంటే వింటోంది.

"కష్టేఫలే" అంటారు గాని మన కష్ట ఫలితం బూసోమి కొల్లగొట్టేత్తాడు. మన కష్టవంతా ఆడిపాలై పోతాది. మనపైమీది తొక్క కూడా ఒలిచేసుకుంతాడు. అదే దోపిడి."

పాయి భార్య తొట్రుటు పడింది "తొక్క ఒలిచీడం" అంటే ఆమెకి తెలుసు. మంచుకో ప్రభుత్వం పిల్లితోళ్ళు కావాలని హుకుం జారీచేస్తే తనుకూడా ఓ పిల్లితోలు ఒలిచింది. అప్పుడామెకి కళ్ళు తిరిగాయి కూడాను. కాని "కష్ట ఫలితాన్ని భూసోమి దోపిడి చెయ్యడ"మన్నది ఆమె అర్థం చేసుకోలేకపోయింది. ఆమె కర్థం గాలేదని తెలిసి పాయి ఓ వుదాహరణ చెప్పేడు.

"ఇదిగో, నీకో పుట్టి మొక్కజొన్న వున్నాదనుకో. బూసోమి వొచ్చి అందులో సగం ఒట్టుకు పోతాడు. అది ఆడు పండించనేదు. అయినా కౌలు అని చెప్పి ఒట్టుకు పోతాడు. ఆ మొక్కజొన్న మరి నీ కష్టఫలితం కాదా? నువ్వు పొద్దు పొడకముందే నెగిసి, సుక్కపొడిసేకనే తొంగుని సెవటోడ్చి, కట్టాలుపడి సంపాయించింది. ఆడు కొల్లగొట్టుకు పోతన్నాడు"

"కాని ఆ భూఁవి బూసోఁవిదేగా?"

"దున్నేవాడిదే బూఁవన్నమాట కూడా నువ్వుఇనలేదా ?"

"నేదు, ఇనలేదు. నీ మాదిరి నేను పార్టీ స్కూలుకు ఎల్లనేదు గదా !" అని నవ్వింది పాయి భార్య.

"పెతి మడిసెక్క ఎవులో పేదోడు దున్ని సాగుసేసిందే. ఆ నేల ఆడి సెమఁటతో తడిసిందే. కాని ఈ దున్నల్లాటి బూసోఁవులు "ఆ బూఁవి మాది మాది" అని అంతన్నారు. అందుకే బూఁవిని అల్లకానించి నాక్కని పెటోల్లకి పంచీతాం. బూఁవి సాగుసేయకుంటే అదేటవుతాది ? బీడేసిపోతాది దున్ని, గింజలేసి, కలుపుతీసి పన్నెయ్యకపోతే నీకాడ ఇరవై ఎకరాలుండి మాత్రం ఏటి నాబం ? ఒక్క గింజైనా రాలదు."

పాయి భార్య 'అవు'నన్నట్టు తలూపింది.

"తిండి, గుడ్డ, యిల్లు అన్నీ పేదోడి కష్టం మీద తయారయేవే 'కర్మంటావేటి, పేదోల్లని నంజుకు తినేందుకు బూసోఁవులు కనిపెట్టిన మాటే 'కర్మ'.

పాయి భార్య అతను చెప్తున్న ప్రతిమాటనీ జాగ్రత్తగా ఆకళించుకుంటుంది. తనకొచ్చిన అనుమానాన్ని వెలిబుచ్చితూ.

"కరమనేదంతావా ? దేవుడు నేడంతావా ? అదెలాగ ? గాలిదేఁవుడు, వాన దేఁవుడు నేకంతే, మబ్బేసేందుకు దేవతలు నేకంతే, గాలి, వోన ఎలాగొత్తాయి, దేఁవుడు నేకంతే వురుములు, మెరుపులు ఎలాగొత్తాయి !" అని అడిగింది.

పాయి పకపక నవ్వేడు: "మనసెరువుల్లోంచి, సంద్రంలోంచి నీరు ఆవిరై పోయి పైకి నెగిసిపోతాది. ఆ ఆగిరి మబ్బులై సల్లబడ్డప్పుడు వానపడతాది? మరింక వురుములా, మెరుపులంతావా అవి వుత్త కరెంటు. మన సియావో ఫెంగ్‌మన్ కరెంటు న్నాది కదా, నీటి నుంటి తయారౌతాది, అలాంటిదే ఈ కరెంటూను, సియావో ఫెంగ్‌మన్ కరెంటు కూడా పేదోడి కస్టంతోనే తయారవుతాది"

× × ×

(ఇంకా వుంది)

సా హి త్య లే ఖ లు :

నటరాజ్ సాహిత్య లేఖకి సమాధానం

'శ్రీ శ్రీ - ఆధునిక విమర్శకుడు' అనే వ్యాసం మీద నటరాజ్ సృజన 104-105 లో రాసిన లేఖకి సమాధానం : శ్రీశ్రీ అభిమానిస్తున్నందు వల్లనే దేన్నీ నేను వ్యతిరేకించటం లేదు స్థూలంగా శ్రీశ్రీ అభిమానించే కవులమీద నాకూ అభిమానం వుంది అభిమానించే పరిధి విషయంలోనూ, అభిమానించటానికి చెప్పే కారణాల్లోనూ తేడా వుండొచ్చును. తిక్కననీ, వేమననీ, గురజాడనీ నేను వేరుచేయ లేదు. వాళ్ళే వేరుగా వున్నారు. తిక్కన పదమూడవ శతాబ్దంలో, వేమన పదిహేడవ శతాబ్దంలో గురజాడ పందొమ్మిదవ శతాబ్దంలో వున్నారు. వాళ్ళని కలిపితే కలిపింది శ్రీశ్రీ. అలా కలపట , కలిపి ఆ ముగ్గురినీ ప్రజా కవులనడం తప్పు అని నేను చెప్పాను. అలా చెప్పటానికి కారణాలు కూడా చెప్పాను. వాటినే ఇంకా వివరిస్తాను.

ఫ్యూడల్, బూర్జువా, వర్తకులు వంటి పరిభాషని దేశ కాలాల్ని బట్టి అర్థం చేసుకోవాలి. చరిత్రలో ఈ వర్గాలకి ద్వంద్వ పాత్ర వుంటుంది. అధికారంలో లేనప్పుడూ, అధికారంకోసం పోరాటం చేసేటప్పుడూ, అధికార వర్గాలుగా మారిన తర్వాతా ఈ వర్గాల స్వభావం కూడా మారుతుంది. అధికారంలోకి రాకపూర్వం ఈ వర్గాలకి ప్రగతిశీల స్వభావం వుంటుంది. అధికార వర్గాలుగా స్థిరం అయినప్పుడు వాటి దోపిడీ స్వభావం కనబడుతుంది, వాటి దోపిడీ చరిత్రలో కూడా మార్పు ఉంటుంది. మౌలికంగా ఇవి దోపిడీ వర్గాలే, వర్గ సమాజంలో ఒక దోపిడీ వర్గం స్థానంలో మరొక దోపిడీవర్గం అధికారంలోకి వస్తుంది. ఒక్క శ్రామిక వర్గమే దోపిడీ వర్గంకాదు. దానికి సంప్రదాయిక ప్రతిష్ఠ కాక మానవతా ప్రతిష్ఠ వుంటుంది. శ్రామిక వర్గ పోరాటం శ్రామిక వర్గ అధికారంకోసం కాదు. అంతిమంగా వర్గ రహిత సమాజంకోసం. శ్రామిక వర్గ విప్లవాల యుగం వరకూ శ్రామిక వర్గాలకి స్వవర్గ చైతన్యం వుండదు. బూర్జువా వర్గ నాయకత్వాన జరిగే బూర్జువా విప్లవంలో ప్రజలు భాగంగానే వుంటారు. ఈ విధంగా చలన, మార్పు సూత్రాలను అనుసరించి చరిత్రలో వర్గాల, వర్గ పోరాటాల స్వభావాన్ని పరిశీలించాలి

వర్గ సమాజంలో సాహిత్యాన్ని వర్గ సమాజం లోని సూక్ష్మ ఆర్థిక, రాజకీయ, సామాజిక పరిస్థితుల కోణంనుంచి పరిశోధించాలి. తిక్కన కాలం నుంచీ గురజాడ కాలం వరకూ సమాజం స్థూలంగా ఫ్యూడల్ సమాజమే ఫ్యూడల్ సమాజంలోకూడా అనేక మార్పులు వస్తాయి, వచ్చాయి. అంతర్ వైరుధ్యాలవల్లా,

యుద్ధాలవంటి బాహ్య ఘటనల వల్లా సంభవించిన మార్పుల్ని అధ్యయనం చెయ్యాలి. మనుమసిద్ధిని దాయాదులు తన్ని తరిమితే మంత్రిగా వుండిన తిక్కన కాకతీయ గణపతి దేవరాజుని ఆశ్రయించి తిరిగి రాజ్యం వచ్చేటట్టు చేశాడు. అంటే ఫ్యూడల్ వ్యవస్థని రాజకీయంగా అయిక్యం చేశాడు. భూస్వామ్య వ్యవస్థ సాధారణ భావజాలం మతం. శైవ, వైష్ణవ మతాల అయిక్యతని తిక్కన కోరాడు. అంటే మతపరంగా భూస్వామ్యవర్గ అయిక్యతని కోరాడు. దీన్నే తత్వశాస్త్ర స్థాయిలో హరిహర అద్వైతంగా ప్రతిపాదించాడు. అద్వైత వేదాంతం భూస్వామ్య వ్యవస్థకి బలమైన తత్వశాస్త్రం. "ధర్మాద్వైత స్థితి" అంటే భూస్వామ్య వర్గం ఒక్కటే అధికారంలో వుండే సమాజ అస్తిత్వాన్ని తాత్వికంగా సంకల్పించడమే. ఈ దృక్పథాన్నే సాహిత్యంలో కూడా తిక్కన ప్రతిపాదించాడు. "మహాకవిత్వ దీక్షా విధి" సాత్యవతీయ సంస్కృతి శ్రీవిళవాస్పదమైన చిత్తము" అని తిక్కన సాహిత్యఆశయంకూడాభూస్వామ్యవర్గఅధికారానికి దోహదం చేసిందే. ఈకారణాలవల్లనే తిక్కన ప్రజాకవి కాడనీ పాలకవర్గ కవీ అనీ నేను చెప్పాను. వైదిక, నియోగిశాఖల బ్రాహ్మణపండితుల సొంత గోల తప్ప నన్నయకీ, తిక్కనకీ సారాంశంలో భేదంలేదు.

మనఫ్యూడల్ సమాజ చరిత్ర చాల సుదీర్ఘమైంది. దానికి వెయ్యి ముఖాలు వున్నాయి. వర్గ సమాజంలో ఏ సామాజిక-ఆర్థికరూపం ఏకవర్గరూపంగా వుండదు. ఈ వ్యవస్థల్ని మనం సూక్ష్మంగా (Micro) స్థూలంగా (Macro) విశ్లేషించాలి. కుటుంబం, కులం, జాతివంటి సూక్ష్మవ్యవస్థల్నీ, రాజ్యాంగం, దేశం, దేశ ఆర్థిక విధానం వంటి స్థూల వ్యవస్థల్నీ గతితార్కిక సూత్రాల నుంచి పరిశీలించాలి. యురోపియన్ ఫ్యూడలిజానికీ మనదేశంలోని ఫ్యూడలిజానికీ ముఖ్యంగా సూక్ష్మాంశాల్లో (Micro elements) తేడా వుంది. ఇతర వర్గాల సంగతి అలావుంచి ఫ్యూడల్‌వ్యవస్థలోనే పెట్టుబడిదారీ వర్గం క్రమంగా అభివృద్ధి పొందింది. 17 వ శతాబ్దం వరకూ ఈ పెట్టుబడిదారీవర్గం వర్తక పెట్టుబడిదారీ వర్గమే. (Commercial bourgeoise) 17 వ శతాబ్దంలో ఎన్నో వర్గాలూ. వాటి మధ్య ఘర్షణ వుంది. 14-17 శతాబ్దాల మధ్య చరిత్రలో వర్గ సంబంధాల్లో చాలా మార్పులు వచ్చాయి. స్వయం సంపూర్ణ గ్రామీణ వ్యవస్థ విచ్ఛిన్నం కావటం ప్రారంభం అయింది అమ్మకపు సరుకుల వుత్పత్తి పెరిగింది. కార్ఖానా పరిశ్రమ, చేతి వృత్తుల పరిశ్రమ అభివృద్ధి పొందాయి. వీటి ఫలితమే వర్తక వర్గ అభివృద్ధి ఈ దశలో వేమన కవిత్వం చెప్పాడు. వేమన గ్రామీణ వ్యవసాయిక వ్యవస్థ నుంచి ప్రేరణ పొందాడా? వర్తక పెట్టుబడిదారుల వర్గం నుంచి ప్రేరణ పొందాడా? వర్ణవ్యవస్థని వ్యతిరేకించటం, పురోహిత సంస్కృతిని పరిహసించటం ఏ వర్గ ప్రయోజనాలకి దగ్గరగా వుంది? వేమన కవిత్వానికి ప్రధాన ప్రేరణ వర్తక వర్గమే. ఈ వర్తక వర్గం అప్పుడు ప్రగతిశీల వర్గమే. కానీ వాళ్ళు

ప్రజలుకారు. వ్యవసాయంలో, కార్ఖానా పరిశ్రమల్లో, చేతివృత్తుల పరిశ్రమల్లో గ్రామీణ ప్రాంతాల్లోని కుటీర పరిశ్రమల యజమానుల (Fe udal type house - holding-proprietors) దగ్గరా పనిచేసే శ్రమజీవులే ప్రజలు. ఈ కారణాల వల్ల వేమనను వ్యాపారస్తుల కవి అన్నాను. వేమన కవిత్వంలో వర్తక వర్గపు ప్రయోజనాలు ప్రధానంగా వున్నాయి. కాని అవే మొత్తంగా లేవు, వేమనకు భావజాల గందరగోళం వుంది. వుండటం ఆనాడు సహజం. వేమన కవిత్వంలో వర్ణ సమాజం వర్గ సమాజంగా స్పష్ట రూపాన్ని పొందే చప్పుడులు వినిపించాయి. వేమనకి సామాజిక స్పృహ వుంది కానీ సామాజిక చైతన్యం లేదు.

19 వ శతాబ్దం భారతదేశ చరిత్రలోచాలా ముఖ్యమైనదశ. ఆంగ్ల విద్యావిధానం జాతీయభావం ప్రసారంఅయ్యాయి. మొత్తం దేశంఅంతటా జాతీయవాదులైన మధ్యతరగతి మేధావుల బృందం ఏర్పడింది. ఆనాటి జాతీయవాదులు ఆర్థిక జాతీయవాదులు దేశంలో పరిశ్రమల్ని అభివృద్ధి చేయమని ఆనాటి జాతీయవాదులు బ్రిటిషు వాళ్ళని బలంగానే కోరారు ఈ శతాబ్దంలో అభివృద్ధి పొందిన వర్గమే జాతీయ పెట్టుబడిదారివర్గం. ఈ వర్గం ప్రగతిశీల వర్గమే ఈ ప్రగతి శీలవర్గ భావజాలం సంస్కరణవాదం. ఈ జాతీయ ఆర్థిక వాదం. సంస్కరణవాదం గురజాడకవిత్వానికి పునాది వర్ణవ్యవస్థ, మతం, స్త్రీల విషయంలో వేమనవైఖరికీ గురజాడ వైఖరికీ తేడాని గమనిస్తే ఈ ఇద్దరి వర్గపునాదినీ అవగాహనచేసుకో వచ్చును. గురజాడకి సామాజిక చైతన్యం వుంది గానీ వర్గ చైతన్యం లేదు. వేమనకి అంతకంటే ఎక్కువగా గురజాడకి శ్రమవిలువ తెలుసు. కానీ శ్రామికవర్గ చైతన్యంలేదు అది వాళ్ళతప్పుకాదు, వాళ్ళ చారిత్రిక పరిమితులు వేమనకాలంలో వర్తక పెట్టుబడిదారీవర్గం, గురజాడ కాలంనాటి జాతీయపారిశ్రామిక పెట్టుబడిదారీవర్గం ప్రగతిశీల వర్గాలే. కానీ అవి శ్రామికవర్గాలు కావు. అందుకే వేమన, గురజాడ ప్రజాకవులు కారు. చరిత్రలో ప్రగతిశీల స్వభావం గల కవులు వుండే అవకాశంవుంది. కానీ ప్రజాకవులు వుండే అవకాశంలేదు. ఒక్క జానపద సాహిత్యంలోనే అధికారవర్గ ప్రభావజాలపు భావంవున్నప్పటికీ ప్రజాజీవితం కనిపిస్తుంది. ఈ విషయాన్ని కూడా శ్రీశ్రీ చాలాసార్లు చెప్పాడు.

వేమన, గురజాడలు దోపిడీని సమర్థించారని నేను అనలేదు. ప్రజా కవులు కాని వాళ్ళంతా చరిత్రలో దోపిడీని సమర్థించిన కవులే అనడం అర్థరహితం, తర్వాత దోపిడీ వర్గాలుగా మారిన వర్గాల ప్రగతిశీల దశని ప్రతిబింబించిన కవులు వుంటారు ఈనాటి ప్రజా సాహిత్య పంథాని అనుసరించనందుకు వేమననూ, గురజాడనూ నిరసించటం నేను ఎలా చేయగిలను ? శ్రీశ్రీ గురజాడ సాహిత్యాన్ని అతి ప్రశంస చేశాడుకానీ సర్వప్రశంస చేయలేదు అని చెప్పటానికే తప్పుకూడా చూపాడని చెప్పాను. ఇందులో గతితర్క విరుద్ధం ఏమీలేదు వర్తకులు, పెట్టుబడిదారులూ ఆది

నుంచీ దోపిడీ దారులుగా వుంటారనే భ్రమవల్ల నటరాజ్ నా ప్రతిపాదనని అపార్థం చేసుకున్నాడు. వర్గాలూ వర్గ సంబంధాలూ నిరంతర చలనంలో వుంటాయి.

చాలా తక్కువ మంది పట్టించుకునే సాహిత్య విమర్శని పట్టించుకొని లేఖరాసి నందుకు నటరాజ్‌కి నా అభినందనలు.

త్రిపురనేని మధుసూదనరావు, తిరుపతి
8-9-80

"ప్రజాపంథా" పేరుతో విప్లవ శిబిరంపై దాడి?

విప్లవ సాహిత్యంలో ఉపయోగించబడిన కొన్నిపదాలు స్త్రీలను అవమానపరిచే విధంగావున్నాయి అనే అంశాన్ని తెలియజెప్పి తద్వారా ఆ అంశానికి సంబంధించిన శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందింపజేయటమా లేక దాని చాటున విప్లవశిబిరంపై దుమ్మెత్తిపోయటమా రంగనాయకమ్మగారి వ్యాసం ఉద్దేశ్యం ?

రెండోదానికే విపరీతమైన ప్రాముఖ్యత ఇవ్వబండినని వేరే చెప్పనవసరంలేదు. విప్లవ శిబిరాన్ని వారు ఏవిధంగా శాపనార్థాలు పెట్టారో చూడండి.

"...మార్క్సిస్టులు కూడా ఫ్యూడల్ మూర్ఖులుగా వున్న ఈ సమాజంలో..." (పే. 30, మూడోపేరా)

"... భారతదేశ పజల దౌర్భాగ్యం కొద్దీ మార్క్సిస్టుఅనేవాడికివాక్తిగత నియమాలు అక్కర్లేదనే నవీన మార్క్సిస్టులు గొప్ప విప్లవకారులుగా చలామణి అవుతున్నారు..." (పే. 34, చివరి పేరా)

"...ప్రధాన సమస్యలు కాని వాటిని అసలు ముట్టుకో అక్కర్లేదన్నంత అజ్ఞానం ప్రదర్శిస్తున్నారు విప్లవ కారులు .." (పే. 38, రెండోపేరా)

వ్యాసంలో చర్చనీయాంశాలైన 'రంకు' మిండెడు, 'కొజ్జాలు' మొగుడ్ని కొట్టి మొగసాల కెక్కాలి.' లేచిపోవడం అనే కొన్ని పరిమితమైన కమ్యూనిస్టు పత్రికలలోగాని, సాహిత్యంలోగాని ద్యోతకమైన భావాలు, పదాలకు సంబంధించి నిర్దుష్టంగా పరిశీలించటానికి పూనుకొని. అందులోని అశాస్త్రీయతను విమర్శించటానికి బదులు వీటిని అడ్డ పెట్టుకొని విప్లవకారులు మొత్తంగానే బూతుమాటలు యదేచ్ఛగా ఉపయోగించడాన్ని సమర్థిస్తారనే ఖచ్చితమైన నిర్ణయాన్ని తమ వ్యాసంలో వెలికితీయటానికి తమ నైపుణ్యాన్ని రంగనాయకమ్మగారు వినియోగించారనడంలో సందేహం లేదు.

"...వీరి ఉద్దేశ్యంలో మార్క్సిజం అంటే రాజకీయమాన్యుల్ని మాత్రమే కలిగిస్తుంది .." (పే. 25.)

ఇక్కడ వీరు అంటే విప్లవ శిబిరమనే.

"...ఈ అరకొర మార్క్సిస్టులు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే సిద్ధాంతం నేర్చు కోవటం ఆరునెలలపని" (పే. 26)

ఇక్కడ 'ఈ' వాడకం విప్లవకారులనబడే వాళ్ళలో ఏ కొద్దిమంది కొరకో ఉద్దేశింపబడింది కాదు; 'ఈ' వాడకం విప్లవశిబిరానికి ఉద్దేశింపబడిందే.

పదాలను, భావాలను ప్రత్యేకంగా చర్చించే సందర్భంలో కూడా అవి ఉపయో గించబడిన సందర్భాన్ని, వాటిని ఉపయోగించడం ద్వారా రచయిత ప్రముఖంగా ప్రజల దృష్టిలోకి తీసుకొని వచ్చే భావాన్ని గూర్చి అసలు పట్టించుకోనకుండా తమకు తోచిన రీతిలో రంధ్రాన్వేషణ సాగించి తాను వచ్చిన నిర్ణయమే అసలు ప్రాముఖ్యత గలదిగా నిరూపించటానికి వ్యర్థ ప్రయత్నం చేసి విప్లవ శిబిరంపై తన అక్కసునంతా వెళ్ళగక్కారు వాటిని చర్చించేటప్పుడు వాటిలోని అనుకూలతను (Postive aspect), అననుకూలతను (Negative aspect) చర్చించి. వానిలో ఏది ప్రముఖంగా ఉందో వివరించి, అననుకూలమైనది ఎంతగావున్నప్పటికి దానిని కూడ విప్లవ శిబిరం అధిగమించాలి న అవసరాన్ని చెప్పి వుంటే అది ఎంత ప్రయోజన కరంగా వుంటుందో వేరే చెప్పాల్సిన పనిలేదు. అసలు వారు అటువంటి ప్రయత్నానికి పూనుకోకపోవడానికి కారణం విప్లవశిబిరాన్ని తనివితీరా తిట్టిపోసే అవకాశం చేజారి పోతుందనేనా?

విశాఖ పాఠకుని ఉత్తరాన్ని ఏ విధంగా వక్రీకరించారో చూడండి.

"విశాఖ పాఠకుడు తన వాదం చివర 'గాంధీగారిలాగా వ్యక్తిగత ఆదర్శవాదం వల్ల మనం గొప్పవాళ్ళమనిపించుకోవచ్చు. కాని అందువల్ల జనానికి ఒరిగిందేమిటి? మనది మాస్‌లైన్ మరిచిపోవద్దు' అన్నారు."

దీనిని పట్టుకొని రంగనాయకమ్మగారు తాను ఏ రీతిలో అర్థం చేసుకున్నారో అదే వారి భావన అని నిర్ధారణగా దానికి సంబంధించిన సిద్ధాంత బోధనకు పూను కొని ఆ తరువాత తరువాత విప్లవశిబిరాన్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టారు. అయితే దానికి వేరే అర్థం వుండే అవకాశాన్ని కూడా వారు గుర్తించారు కాని అదేమై వుంటుందా అనేదాన్ని గూర్చి ఒక్క క్షణమైనా ఆలోచించి వుంటే ఇంత ప్రమాదం జరిగివుండేది కాదు.

విశాఖ పాఠకుడు వరవరరావుగారి ఆత్మ విమర్శను ఆదర్శ వాదం అన్నారు. ఆదర్శవాదం విప్లవ క్షేత్రంలో వివిధ రంగాలలో ప్రజా పంథాను ఆచరించే వారికి

పనికి రాదనేది వారి అభిప్రాయమని వారి ఉత్తరం చదివిన వారికెవరికైనా సులువుగా స్ఫురించే విషయం. అయితే వరవరరావుగారి ఆత్మ విమర్శ ఆదర్శవాదం అనే వారి అభిప్రాయం తప్పై వుండవచ్చు. దాన్ని సవరించటాన్ని ఎవరూ కాదనరు. అట్లా కాకుండా దాంట్లోలేని అభిప్రాయాన్ని వెలికితీసి ప్రజా పంథా గురించి వారుగానీ విప్లవ శిబిరంగానీ తానూహించిన అభిప్రాయంతో వున్నారనటం ఎంత అసందర్భమో వేరే చెప్పాల్సిన పని లేదు.

సెక్సుకి సంబంధించిన పదాలు, భావాలు వాడకం గురించి చర్చలో ఈ కింది అభిప్రాయాలను కూడ పరిగణనలోకి తీసుకోవటం అవసరమను కుంటాను.

ఈ పదాలు, భావాలు విరివిగా వుండటానికి గల కారణాలలో సాంఘిక నియమాలను ఉల్లంఘించకుండా వుంచటం ఒకటనే అనిపిస్తుంది. సాంఘిక కట్టుబాటులని ఉల్లంఘిస్తే ఈ పదాలతో భావాలతో అపహాస్యం చేయటం మనం చూస్తున్నాం.

మార్క్సిజం ప్రజలలో అందునా ముఖ్యంగా స్త్రీలలో ఒక ప్రభావంగా పరిణమించలేదు. అందుకని ఈ పదాలు, భావాలు వాడడాన్ని విమర్శించే ముందు, దానికి కారణాలను వివరించే ముందు పై విషయాన్ని గమనంలో వుంచుకోవడం అవసరం.

రంగనాయకమ్మగారు తమ వ్యాసంలో "రంకు", "లేచిపోవడం" ప్రస్తావనలో పైవిషయానికి ప్రాముఖ్యత ఇచ్చినట్లు లేదు.

"... .. సెక్సు సంబంధాన్ని నీచంగా చిత్రించే "రంకు" అనే మాటనీ... భరించలేం — క్షమించలేం" అన్నాడు సమీక్షకుడు.

ఇక్కడ సమీక్షకుని అభిప్రాయంతో రంగనాయకమ్మగారు విభేదిస్తున్నట్లు ఎక్కడా వ్యక్త పరచలేదు. పైగా దానితో పూర్తి ఏకీభావంతో వున్నారనేది స్పష్టమవుతుంది.

సమాజ చరిత్రలో సెక్సు సంబంధాలు మారుతున్న సామాజిక నియమానుసారంగా జరుగుతున్నవి అనే దాన్ని కాదనరను కుంటాను.

ఒక స్త్రీ గాని ఒక పురుషుడుగాని సామాజిక కట్టుబాట్ల కతీతంగా సెక్సు సంబంధాలను కొనసాగిస్తే వారిని అసహ్యించుకోవటానికి "రంకు" అనే శబ్దాన్ని ఉపయోగిస్తారు. పురుషులకు కూడ ఇది వర్తిస్తుంది. "రంకునేర్చినవాడు బొంకనేర్వడా ?" అనేది పురుషుల నుద్దేశించే కదా ; అందుకని రంకు శబ్దాన్ని అసహ్యించుకోవటానికి కారణాలు చెప్పేటప్పుడు పై భావానికి చోటివ్వటమంటే మార్క్సిస్టులమీద లేనిపోని అపోహలకు తావివ్వటమే అవుతుంది.

'లేచిపోవటం' ప్రస్తావన దగ్గర కూడ ఇదే రకమైన భావాన్ని రంగనాయకమ్మగారు వ్యక్తం చేశారు. ఒక స్త్రీ తనకు ఇష్టమైన వానితో కలిసి వుండాలనుకుంటే దాన్ని పోరాడి సాధించుకోవాలి. ఆమెలో తన హక్కు కొరకు పోరాట చైతన్యాన్ని పెంచటానికి మార్క్సిస్టులు కృషి చేయాలి అంతేగాని దొంగచాటుగా, పిరికితనంతో వ్యవహరిస్తే, దాన్ని మార్క్సిస్టులు సమర్థిస్తే, మార్క్సిస్టులని ప్రజలు తమ దగ్గరికి రానిస్తారా?

ఈ విధంగా రంగనాయకమ్మగారు తాను చర్చలోకి తీసుకొని వచ్చిన విషయాన్ని అన్ని కోణాల్లోంచి పరిశీలించి సరైన అభిప్రాయాలను వెలిబుచ్చితే ఎంతో సంతోషించేవాళ్ళం. అట్లా కాకుండా వారు బాధ్యతా రహితంగా తమకు తోచిన రీతుల్లో విప్లవశిబిరంపై విరుచుకుపడటం విచారకరం. విప్లవశిబిరంలో తరతమస్థాయిల్లో అనేక రంగాలలో పనిచేస్తున్న వారందరు మార్క్సిజం- లెనినిజం- మావోఆలోచనా విధానాన్ని తమ ప్రాపంచిక దృక్పథంగా అంగీకరించినవారే. అయినప్పటికీ తాము నిర్మించే ఉద్యమాల విషయంలోగాని, దైనందిన సమస్యలను పరిష్కరించే సమయంలో గాని తప్పులు చేసే అవకాశం వుంది. ఆ తప్పులను సామరస్యపూర్వకంగా విమర్శ- ఆత్మవిమర్శల ద్వారా సరిచేసుకోటం సర్వదా హర్షదాయకం- తిట్లు, పేర్లు పెట్టడం ద్వారా మాత్రం కాదు.

— ఒక విప్లవాభిమాని.

అందరినీ ఒకేగాట కట్టడం మాత్రం 'ప్రజాపంథా' అవుతుందా?

జూన్-జులై సంచికలో రంగనాయకమ్మగారి వ్యాసం పరిమితుల్లో బూతు మాటలగురించి వివరంగానే రాసారు. తెలిసితెలిసీ బూతుమాటలు వాడటం తప్పే. విప్లవ పోరాటక్రమంలో సాంస్కృతిక రంగంలోకూడా మార్పు అనివార్యం. తన విమర్శ ద్వారా ఏ విషయాలనైతే సరి చేయాలనుకున్నారో, అలాంటి తప్పులేకొన్ని రంగనాయకమ్మగారికలంద్వారా రావడాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఒకతప్పును సరిదిద్దే క్రమంలో మరోతప్పుచేయడమే! రంగనాయకమ్మగారిలో సోషలిస్టు చైతన్యం కంటే స్త్రీ యావ ఎక్కువగాకనిపిస్తుంది. స్త్రీ విషయంపట్లనే ఎక్కువ రియాక్టు అవుతుంది. ఈ సమాజంలో స్త్రీ అన్నిరకాల దోపిడీలతో పాటు మగవాడి దౌర్జన్యాలకు అదనంగా బలిఅవుతుంది. అణచివేతకు పరిష్కారమే సోషలిజం. నేడు చాలా తక్కువలో అయినా అభ్యుదయం, విప్లవం పేరుతో వున్న స్త్రీలలో కొందరు ఆచరణలో మగవాడి ఆధిపత్యానికి బదులు స్త్రీ ఆధిపత్యాన్ని ప్రతిష్ఠించడానికి కృషి చేస్తున్నారు. దీన్ని వ్యతిరేకించాలి. ఏ ఆధిపత్యం లేకుండా స్త్రీపురుషులు ఉన్నతంగా కల్సివుండే సమాజంకోసం కృషిచేయడం, అందుకు భౌతికపరిస్థితుల్ని కల్పించుకోవడం ఒకటేమార్గం

స్త్రీలని కించపరిచే మాటలతో రాయడం ఎంత తప్పో 'వాడు' 'వీడు' అని దురుసుగా రాయడం కూడ అంతే తప్పు. విమర్శ పదునుగా హుందాగా వుండాలి. రంగనాయకమ్మగారు యిలాంటి విమర్శనా పద్ధతి గురించి ఆలోచిస్తారనుకుంటాను.

నేడు మార్క్సిజం, శాస్త్రీయ దృక్పథం పేరుతో రాసేవారిలో ప్రధానంగా రెండురకాల రచయితలున్నారు. మార్క్సిజం పేరుతో ప్రజల్ని తప్పుదారిపట్టించే వాళ్ళు, మార్క్సిజాన్ని నిజాయితీతో నమ్మి అవగాహనా లోపంవల్ల పొరపాట్లు చేసే వాళ్ళు. విమర్శపద్ధతి-మొదటిరకం వాళ్ళ ధూర్తత్వాన్ని, అవకాశవాదాన్ని బట్టబయలు చేసేదిగావుంటే, రెండవరకం వాళ్ళ తప్పుల్ని ఎత్తిచూపి, సరిచేసుకోవడానికిచేయూత నిచ్చేలా, ఎడ్యుకేటివ్‌గా వుండాలి. అందరినీ ఒకే కోవలోకి చేర్చి 'చెత్తవాగుడు' క్రిందకు కొట్టివేయడం మార్క్సిస్టు విమర్శకు భిన్నమైన పద్ధతి.

రంగనాయకమ్మగారు ఈ సందర్భంలో (సృజన 34 పేజీ చివరి పేరాలో) ఈ దేశంలోని 'నవీన మార్క్సిస్టులు, గొప్ప విప్లవకారులుగా చలామణి అయ్యేవారి' ని విమర్శించింది. అలాంటి బలహీనతలతో కొనసాగే వాళ్ళు విప్లవకారులు ఎలా అవుతారు? రంగనాయకమ్మగారికి కనిపించిన విప్లవకారులు వాళ్ళే అయితే దేశంలో నిజంగానే విప్లవం విజయవంతం కాదు. సంస్థా నిర్మాణంలోకి వచ్చిన వాళ్ళలో కొన్ని బలహీనతలు ఉండవచ్చు. వాటిని పోగొట్టడానికి కృషి చేయాలి అలా పోగొట్టుకోలేకపోతే వాళ్ళే ఉద్యమానికి దూరం అవుతారు యిలాంటి వారితోనే సంస్థా నిర్మాణం వుంటే అంతకంటే ఘోరం మరొకటి వుండదు.

(పేజీ 36 రెండవ పేరాలో) 'ఈనాడు విప్లవ మార్క్సిస్టులమని విర్రవీగుతున్న ప్రతి ఒక్క గ్రూపులోనూ సాంస్కృతిక విషయాలలో బ్రహ్మాండమైన సిద్ధాంత లోపం వుంది- ఈ విషయంలో రంగనాయకమ్మగారు పాక్షిక దృష్టితోనే వున్నారు. ఉద్యమంలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నప్పుడు క్రమశిక్షణ ఎంతో అవసరం ప్రతి విషయంలోనూ ప్రజల తోక పట్టుకొని పోవడం ఎంత తప్పో, ప్రజలు ఏ మాత్రం స్వీకరించని, ప్రజల నుంచి ఏకాకి అయ్యే ఆచరణ అంతే తప్పు. సాంస్కృతికరంగంలో కూడా పై సూత్రమే వర్తిస్తుంది.

సోషలిస్టు సమాజంలోనే ఎన్నో వందల సాంస్కృతిక విప్లవాలు చేసినప్పుడే మానవ సమాజం వున్నత దశకు చేరుతుంది. రంగనాయకమ్మగారు ప్రజాతంత్ర విప్లవదశను, సోషలిస్టు చైతన్యాన్ని గుర్తించాలి. మార్క్సిజం- లెనినిజం- మావో ఆలోచనా విధానం మార్గదర్శకంగా స్వీకరించి సాంస్కృతిక రంగంలో శాస్త్రీయ

చారిత్రక పత్రం:

రచయితలకు సవాల్

తెలుగు కవిత్వాన్ని ప్రబంధాల బంధాల్లోంచి బయటకులాగి, ఊర్వశుల ఊహల్లోంచి తప్పించి, శనిదేవత రథచక్రపుటిరుసులలో పడినలిగిన దీనులకోసం, దగాపడిన తమ్ముళ్ళకోసం, ఆయుధంగా చేసి అందించిన మహాకవికి, ఆయన ముప్పై ఏళ్ళ క్రితం ప్రారంభించిన 'మరో ప్రపంచపు' యుగానికి ఈవేళ సన్మానం చెయ్యడానికి వచ్చిన అందరు ఆంధ్ర కవులకూ రచయితలకూ స్వాగతం ముప్పైఏళ్ళుగా సాహిత్యం ఏంచేస్తోంది ? ఎటు వెళ్తోంది ? మీరంతా ఎందుకోసం రాస్తున్నారు ? ఎవరికోసం రాస్తున్నారు ? అని చూసుకోడానికి మీరంతా సమావేశం అవుతున్నందుకు మరీ సంతోషం.

సాహిత్యం ఆనందంకోసమనీ. ప్రభువులకీ మంత్రులకీ తారలకి అంకితాలివ్వడం కోసమని, అందలాలెక్కడం కోసమనీ సన్మానాలు, బిరుదులూ పొందడం కోసమనీ ఒకప్పుడు కొందరు అనుకునే వారనీ, వారందనీ శ్రీశ్రీ వచ్చి నడ్డి విరక్కొట్టాడని సంతోషించాం. అభ్యుదయ కవిత్వం అనగానే కవులూ రచయితలూ ప్రజల సంగతి పట్టించుకుని వాళ్ళ కన్నీళ్ళ కారణాం తెలుసుకుని, ఆ కారణం వాళ్ళకు చెప్పి, అసలు దొంగల్ని బయట పెడతారని అందరమూ అనుకున్నాం. మత్తుమందు సాహిత్యాన్ని మసిచేసి, కన్నీటి సాహిత్యాన్ని వదిలేసి, కళ్ళని తెరిపించే కొత్తనెత్తురిచ్చే సాహిత్యాన్ని సృష్టిస్తారని ఎదురు చూశాం

దృక్పథం కోసం కృషి చేస్తున్న విప్లవ మేధావులున్నారు ఈ సాంస్కృతిక సంస్థల్లో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించడం అందరి కర్తవ్యం. వ్యక్తులుగా మిగిలిపోవడం నూతన సమాజం కోసం జరుగుతున్న పోరాటంలో తమ వంతు బాధ్యతను విస్మరించడమే ! రంగనాయకమ్మ గారు 'చలం' లా రిబెల్‌గా మిగిలిపోతుందా !?మార్క్సిస్టుగా తనవంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తుందా !?

– సి సి.

లేఖలు రాసే మిత్రులకు– 'సాహితీ మిత్రుల' ప్రత్యేక విజ్ఞప్తి :

'సృజన'కున్న స్థల పరిమితిని దృష్టిలో వుంచుకొని మీ అభిప్రాయాల్ని సూటిగా, వీలయినంత ఎకానమీ ఆఫ్ వర్డ్స్ పాటిస్తూ రాయమని కోరుతున్నాం.

అనివార్య కారణాల వల్ల "మార్క్సిజం – సాహిత్యం" చర్చ ఈ సంచికలో వేయలేకపోతున్నాం. తరువాత సంచికలలో కొనసాగించగలం.

కానీ, అభ్యుదయం పేరుతో గొంతుచించుకుని అరిచిన వాళ్ళంతా ఆ పేరుతో కవిత్వాన్ని cash చేసుకుంటున్నారు. సాహిత్యాన్ని సొంత ప్రయోజనాలకోసం వాడుకుంటుకున్నారు ప్రజా కవిత్వం సినిమాలకు pass port మాత్రమే అయింది. అభ్యుదయ ఆకాశవాణికి అడ్డదారి మాత్రమే అయింది. భావ కవిత్వపు భోగం కవుల్లా ప్రజా కవులమని చెప్పుకునే వాళ్ళు కూడా ఒకరికన్నా మరొకరు పేరు తెచ్చుకోడానికి నానాగడ్డి కరవడం, ఒకర్ని చూసి ఒకరు ఈర్ష్య పడ్డం, అధికారంలో ఉన్న ప్రతీ అడ్డమైనవాడి కాళ్ళు పట్టుకోవడం అకాడమీలో ఆధిపత్యం కోసం నానా అగచాట్లుపడ్డం - ఇదికాక ఇంకేమన్నా చేస్తున్నారా?

పంటింటి పత్రికల్లో బహుమానాలకోసం ఆడంగి నవలల్ని సృష్టించేవాళ్ళూ, అకాడమీ బహుమానాల కోసం ఓపిగ్గా క్యూలో నుంచున్నవాళ్ళూ, ఏ ప్రొడ్యూసర్ కటాక్ష వీక్షణమో తమ మీద ప్రసరించక పోతుందా అని సాయంత్రం గుమ్మం దగ్గర పడుపుకత్తెల్లా ఎదురుచూస్తున్నవాళ్ళూ, ఈ వేళ సాహిత్యరంగం నిండా కనిపించడం ఎందుచేత?

అభ్యుదయ సాహిత్యం కన్నా "మదనలూ- మన్మథలూ" నిత్య పారాయణ గ్రంథాలు కావడం, నాగేశ్వరావులూ, రామారావులూ ఆదర్శదైవాలు కావడం ఎందుచేత జరుగుతోంది? "శ్రీశ్రీ అంటే ఎవరూ? ఆ డబ్బింగ్ సినిమాలకి రాస్తాడూ ఆయనేనా?" అని అడిగే దుస్థితికి ప్రజలు దిగజారిపోవడం ఎందుకు జరుగుతోంది?

ఈ వేళ శ్రీశ్రీ మొదలు పెట్టిన ప్రచండోద్యమానికి సన్మానం జరపడం అంటే వీటన్నిటికీ సమాధానాలు వెతకడం, మిమ్మల్ని మీరు తిరిగి చూసుకోండి. "దొంగలంజ కొడుకులసలే మెసలే ఈ లోకంలో" మీరు కూడా భాగస్వాములయి పోతున్నారు జాగత్త!

జీవిత వాస్తవాల్లోంచి పుట్టి తిరిగి జీవితాన్ని చైతన్యవంతం చెయ్యగల్గేదే సాహిత్యం. కదిలేదీ, కదిలించేదీ, మారేదీ, మార్పించేది, పెనునిద్దుర వదిలించి ముందుకు నడిపించేదే సాహిత్యం, సామాజిక జీవితంలోని కాలుష్యాన్నీ, అవ్యవస్థనీ ఎత్తి చూపి విప్లవకర మార్పుల్ని ఆహ్వానించేదే సాహిత్యం. యిలాంటి సాహిత్యాన్ని సృష్టించి-పదివేల సంవత్సరాల క్రితం విశృంఖలంగా వున్న వర్ణ వ్యవస్థలో నిజమైన సాహిత్యం ఉందనే హాహాహూహూల్నీ, ప్రేయసి కన్నుల నీలినీడల్లో నిజమైన సాహిత్య విలువలున్నాయనే పడుపు కవుల్నీ, దేశభక్తి గీతాలతో ప్రజల్ని మభ్యపెట్టి ప్రక్కదోవలు పట్టించే కవితా వంచకుల్నీ చీల్చి చెండాడవల్సిన తరుణంలో మీలో ఎందుకింత స్తబ్ధత?

"భావ విప్లవం గాకుండా సాంఘిక విప్లవం రాదు అన్నారు కుటుంబరావు. శ్రీశ్రీ తన ప్రచండ కవితాశక్తితో ఆంధ్ర సాహిత్యంలో భావ విప్లవానికి ముప్ఫైఏండ్ల

క్రితమే నాంది పలికాడు. అదృష్టవశాత్తూ దేశంలో ఇప్పటికి నిజమైన సాంఘిక వి
పరిస్థితులు ఏర్పడ్డాయి. తుపాకీ దెబ్బకి వెరవకుండా విప్లవ పంథాలో జనం వెల్లువ
విరుచుకు పడుతున్నారు ధైర్యంగా చెరసాలకీ ఉరికొయ్యకి ఆహుతి అవుతున్నా
"గోడల్ని పగలగొడుతున్నారు" ఇంతటి ఉత్సాహపూరితమైన సమయంలో శ్రీ
కలలు కన్న మరో ప్రపంచాన్ని వాస్తవం చేసే ఈ ప్రయత్నంలో అభ్యుద
పేరుతో commit అయిన మీ సాహిత్యం కంఠం ఎందుకు నిశ్శబ్దంగా వుండి పోయిం

స్పానిష్ విప్లవంలో ప్రాణాలు పోగొట్టుకున్న సాహిత్య కారుడు క్రిష్ట
కాడ్వెల్ లాగా, తను రాసిన ప్రతి పద్యం గిరిజనుల నోటి ఊతపదంగా చేసి శ్రీ
కుళ విప్లవ పోరాటంలో వీరమరణం చెందిన సుబ్బారావు పాణిగ్రాహిలా సా
త్యాన్ని జీవితాన్ని మార్చే శక్తిగా మీరెందుకు చెయ్యలేరు?.

నమ్మిన ఆదర్శాలకోసం పట్టుదలగా నిలబడిన ఓ కుటుంబరావులా, ఓ
శాస్త్రిలా, ఓ కాళీపట్నంలా, ఓ బీనాదేవిలా విప్లవాన్ని రెండు చేతులా ఆహ్వాని
జనాన్ని మేల్కొల్పగలిగేది మీలో ఎంతమంది?

"సాయుధ విప్లవమే మాలక్ష్యం" "హింస విప్లవానికి నాంది" అని ధైర్యం
ప్రకటించి, విప్లవకవులుగా శ్రీశ్రీ వారసత్వాన్ని తీసుకుని, సాహిత్య సందేశాన్ని
దుకు తీసుకుపోయే దిగంబర కవుల సాహసం మీలోకన్పించదేం?

ఈ దినం శ్రీశ్రీ ప్రశంసోత్సవ దినం అందుచేత ఈ వేదికను నిజమైన వి
వేదికగా మేం భావిస్తున్నాం, ఈ వేదిక మీదినుంచే యువకులు మీనుండి తప
స్పష్టమైన సమాధానాన్ని అడుగుతున్నారు. మీరు ఎటున్నారు? ముందుకునడిచే
లోనా? వెనక్కి పోయేవాళ్ళలోనా? "అభిప్రాయాలకోసం బాధలు లక్ష్య
వాళ్ళలోనా?" "అభిప్రాయాలు మార్చుకుని సుఖాలు కామించే వాళ్ళలోనా?"

ఈ వేళ పీటికి గుండెమీద చెయ్యేసుకుని సమాధానం చెప్పుకోండి చేతన
రండి. నిజాన్ని నిర్భయంగా రాయండి. మేం వున్నాం, మీవల్ల ఉత్తేజితులమై,
చూపించే దారిపట్టి మీరూహించే మరో ప్రపంచాన్ని వాస్తవం చేస్తాం.


లేదా- వెళ్ళండి- వారపత్రికల మోచేతుల కింద గంజి తాగండి. పెద్దింటి
ఉంపుడు కవులుగా ఆకాశవాణిల ఓణీలు మోస్తూ సినిమా హీరోల బూట్లుతుడ
కూర్చోండి మిమ్మల్ని మేమూ, చరిత్ర కూడా క్షమించం. -విశాఖ విద్యా

(1970 ఫిబ్రవరి 2 న శ్రీశ్రీ షష్టిపూర్తిలో చదివిన ఈ కరపత్రం "విర
ఆవిర్భావానికి మూలం.)

సమాజానందస్వామి - దవిప్రియ కార్టూన్ కవితలు - ఝరీ పొయెట్రీసర
ప్రచురణ. 60+viii పేజీలు- రు. 5.00. ప్రతులకు: దేశీబుక్ హౌస్, నారా
గూడా, హైదరాబాద్, 500
(సమీక్ష పే. 58 లో)

SRJANA, Telugu Monthly Oct. 80 H/WL-10

Regd. No. with Registrar of Newspapers 10953/67



SRJANA **Rs. 2/-**

Hanumakonda-506 001.